CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

...ಗೊಂಡು ...

ಆದರ ಭವಿಷ್ಯ ವರ್ತಿಸಲು ನನಗೆ ...ಾರೆ. ಕಾಶ್ಮೀರ ಹೋರಾಟವು ...ಭವಾದ ದಿನದಿಂದ ಹಿಂದುಸ್ಥಾನವು ...ಯ ಹಾಗು ಅಂತರರಾಷ್ಟ್ರೀಯ ತೊಡಕುಗಳನ್ನು ಎದುರಿಸಬೇಕಾಗಿ ...ತ್ರ ಸಂಗವು ಸರ್ವರಿಗೂ ವಿದಿತವಿರುವದು ...ನು ಹಿಂದುಸ್ಥಾನದ ... ಶಸ್ತ್ರ ...ಲ್ಲ ಇರುವದೇ ಇದಕ್ಕೆ ಕಾರಣವಾ... ಅಮೇರಿಕೆ ಹಾಗು ಇಂಗ್ಲಂಡಗಳು ...ವನ್ನು ಅದು ನಿರ್ದೇಶಿಸುವದು ... ರಾಜ್ಯ ತಂತ್ರ ... ಪ್ರವೀಣ ...ಗಳವು ... ಹಿಂದುಸ್ಥಾನದ ಅಧಿ...ಾಗಿದ್ದರಿಂದ ಕಾಶ್ಮೀರ ವಿಷಯದಲ್ಲಿ ...ದುಸ್ಥಾನಕ್ಕೆ ... ಪ್ರಸ್ತ... ...ಲ್ಲದೆ ... ಫಲ... ...ಕಿಸ್ಥಾನಕ್ಕೆ ಅನುಕೂಲವಾಗಿ ...ಸುವದು ಇದಲ್ಲದೆ ಹಿಂದುಸ್ಥಾನವು ...ಲೋಕಕ್ಕೆ ಗಟ್ಟಿಯಾಗಿ ಅಂಟಿಕೊಂಡು ... ಉದ್ದೇಶಗಳ ಮೇರೆಗೆ ಶಾಂತವಾಗೂ ...

...ರಿ ಸದ್ಯದ ಗ್ರಹವರ್ತನೆಗಳಿಂದ. ಸೋವಿ... ...ಳಿದ ಜಾಗತಿಕ ಯುದ್ಧದಲ್ಲಿ ಜರ್ಮನಿ ...ನ ಸಂಬಂಧದಲ್ಲಿ ಇಂಗ್ಲಂಡ ...ರಶಿಯಾ ವಿರುದ್ಧ ಕ್ರಮ ಕೈಕೊಂಡಾಗ ...ನಿಸಿದ ಪರಿಸ್ಥಿತಿಯು ಕಾಶ್ಮೀರ ಸಂಬಂ...ಯೂ ಉದ್ಭವಿಸುವ ಯೋಗವಿದ್ದು ...ಂತಗಳಲ್ಲಿ ಯುದ್ಧದ ಘಟನೆಗಳು ... ಶಾಂತವಾಗಿ ... ನಂತರ ...ವ ... ಇದ್ದ ...ಮುವಾಗಿ ಪಾಕಿಸ್ತಾನ ಹಾಗು ಹಿಂದು... ನಡುವಿನ ರಾಜಕೀಯ ಸೌಹಾರ್ದವು ಬಿಕ್ಕಟ್ಟು ಉಂಟಾಗುವದು ಶಸಿದ್ಧ ...ದ ವರ್ಷವು ... ನಂತರ ಕೊನೆ ಹಾಗ... ...ರ ಪ್ರಾರಂಭದಲ್ಲಿ ಇಲ್ಲದಂತಾಗುವದ...

ನಂತರ ಶ್ರೀ ಬಾಬು ಬೆಂಡಿಗೇರಿಯವ... ಆಭಾರ ಮನ್ನಣೆಯಾಗಿ ವಂದೇ ... ಗೀತೆಯೊಡನೆ ಇಂದಿನ ಕಾರ್ಯಕ್ರಮ... ಕೊನೆಗೊಂಡಿತು.

... ಅಧ್ಯಕ್ಷ ಪ್ರೊ. ಸ... ... ಮಾಡುವರು.

ಪುಣೆಯಲ್ಲಿಯ ಸಭೆ... ಮುಂದರಿಸಲಾಯಿತು

ಹುಬ್ಬಳ್ಳಿ ೨೫- ಕರ್ನಾಟಕ ಪ್ರಾಂತಿಕ... ಗ್ರೆಸ ಸಮಿತಿಯ ಕಾರ್ಯದರ್ಶಿಗಳು ಈ... ಪ್ರಕಟನೆ ಹೊರಡಿಸಿದ್ದಾರೆ.

ಕರ್ನಾಟಕ ಪ್ರಾಂತಿಕ ಕಾಂಗ್ರೆಸ ಕಾ... ಸಮಿತಿಯ ಸಭೆ, ಕರ್ನಾಟಕ ಪ್ರಾಂತಿಕ... ಗ್ರೆಸ ಸಮಿತಿ ಮತ್ತು ಕರ್ನಾಟಕ ಶಾಸನ... ಸದರ (ಕಾಂಗ್ರೆಸ) ಹಾಗೂ ಘಟನಾ ... ಯ ಕರ್ನಾಟಕ ಸದಸ್ಯರ [ಕಾಂಗ್ರೆಸ]... ಪಕ್ಷ ಸಭೆ ಹೀಗೆ ಎರಡು ಸಭೆಗಳು... ಯಲ್ಲಿ ಇದೇ ೨೫ ಮತ್ತು ೨೬ ದಿನಾಂಕ... ಸೇರಬೇಕಾಗಿದ್ದವನ್ನು ಪ್ರಾಂತಾಧ್ಯಕ್ಷ ... ಗಪ್ಪನವರಿಗೆ ಸಭೆಗಳಿಗೆ ಬರುವದು ಅ... ವಾಗಿರುವದರಿಂದ ಮುಂದರಿಸಲಾಗಿದೆ ... ಪಟೇಲರು ಈ ಸಭೆಗಳು ಸೇರುವ ವೇ... ಶ್ರೀ ನಿಜಲಿಂಗಪ್ಪನವರಿಗೆ ತಮ್ಮನ್ನು ಕಾ... ತಿಳಿಸಿದ್ದರಿಂದ ಅವರಿಗೆ ಬರುವದು ಅ...ವಾಗಿದೆ.

ನ್ಯೂಯಾರ್ಕ ಅರಳೆ ಪೇಟೆ

	ಅಕ್ಟೋಬರ ತಾ.
ನಿನ್ನೆಯ ಕ್ಲೋಜಿಂಗ	೨೯...
ಇವತ್ತಿನ ಓಪನಿಂಗ	[illegible]

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

Printed by
V. RAMASWAMY SASTRULU & SONS
at the 'VAVILLA' PRESS
Madras.—1933

SU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringe

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్రీ గుణరత్నకోశ!

ఓమ్

శ్రియై నమః.

శ్రీపరాశరభట్టానుగృహీత

శ్రీగుణరత్నకోశము

సాంధ్రటీకాతాత్పర్యవిశేషవివరణము.

శ్లో. శ్రియై సమస్తచిదచి,
ద్విధానవ్యసనం హరేః,
అంగీకారిభి రాలోకై
స్సార్థయంత్యై కృతోఽంజలిః. 1

టీ. హరేః=శ్రీమన్నారాయణునియొక్క, సమస్త...వ్యసనం-సమస్త=సకలములైన, చిత్=జీవాత్మలయొక్కయు,అచిత్=ప్రకృతియొక్కయు, విధాన=రచనయందలి, వ్యసనం=ఆసక్తిని, అంగీకారిభిః=అంగీకారముకలిగిన, ఆలోకైః=చూపులచేత, సార్థయంత్యై=సఫలముగఁజేయుచున్న, శ్రియై=శ్రీలక్ష్మీదేవికొఱకు, అంజలిః=కేలుమోడ్పు, కృతః=చేయఁబడినది.

విశేషవివరణము. "హరేః" హరతి పరిహరతి స్వాశ్రితా కరోతి పాప్మన ఇతి హరిః, అని దీనికి వ్యుత్పత్తి; పాపంబులను తన్నుఁ జేరనీయం డగుట హరి యనంబడు; హేయగుణరహితుం డనుట. లేక హరత్యాశ్రితపాపానీతి హరిః, ఆశ్

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

యించువారలపాపంబులఁ బోఁగొట్టువాఁ డగుట హరి యనం బడును. "హరిర్హరతిపాపాని" యనికదా! స్మృతివచనము. లోకంబులు అనాదికాలంబునుండియు సంచితంబైయుండు పాపంబున మగ్నంబులై యేదియో యొకసుకృతవిశేషంబున స్వదుస్థితి నెఱింగి తదుద్ధరణంబునకు వేఱుశరణముంగానక సర్వ రక్షకుండగు పరమేశ్వరు నాశ్రయించినప్పు డానమయంబున తద్రక్షణంబునకు అనేకకాలంబునుండియు వానిచే నాచరింపఁ బడిన దుష్కృతములను గణనచేయకుండుటకు క్షమయు, దయయు, అన్యమగుగతి నెఱుంగక విషణ్ణుఁడై తన్నాశ్ర యించినవాని విషాదమును ఆర్తిని నిశ్చలమగుభక్తిని యెఱుంగు టకు జ్ఞానమును, తద్రక్షణమునకు శక్తియు, నీమొదలగు ననేక శుభగుణంబు లావశ్యకంబులగుట నీవ్యుత్పత్తిచేఁ గల్యాణగుణా కరుం డగుట యేర్పడుచున్నది. లేక హరతి స్వవశంకరోతి సర్వ మితి హరిః, చిద చిదాత్మకంబు లగుసర్వలోకంబులును తనకు ధార్యంబులును తాను వానికి ధారకుండును నగుటచే వానినన్నిటి నాహరించి స్వవశంబున నుంచుకొనును గాన హరియనంబడు. ఇట్లు సర్వధారకుం డగుటచే ఏకపాత్త్రిపాద్రూపంబు లగులీలా విభూతి నిత్యవిభూతులకు నాయకుండగుట చెప్పంబడియె. హరతి దేవానితి హరిః, సృష్టిస్థితిసంహారంబులకు కారకులుగ నేర్పడియుండు బ్రహ్మేంద్రరుద్రయమాదిదేవతలను ప్రలయ కాలంబున సంహరించి స్వాధీనులంజేసికొనువాఁడు గాన హరి యనంబడును. "హరిం హరంత మనుయంతి దేవాః" అనియు "బ్రహ్మాణ మీశం రుద్రంచ యమం వరుణ మేవచ, ప్రసహ్య

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

హారతే యస్మాత్తస్మా ద్ధరి రిహోచ్యతే'' యనియుఁ నీవిషయం బును శ్రుతిస్మృతులు బోధించు. ఇట్లనుటచే పరాత్పరుఁ డగుటయుఁ సర్వనియంతయగుటయుఁ జూపఁబడినది. ఇట్లు సర్వేశ్వరుఁడగు శ్రీమన్నారాయణునియొక్క- "సమస్తచిదచిద్విధాన వ్యసనం" "అచిదవిశేషితాన్ ప్రళయసీమని సంసరతః కరణ కళేబరై ర్ఘటయితుం దయమానమనాః, వరదనిజేచ్ఛయైవ పరవానకరోః ప్రకృతిం మహదభిమానభూతకరణావళికోరకిణీం'' అనునట్లు సృష్టి జరుగుటకు పూర్వంబగు కాలంబున స్వభావముచే జ్ఞానానందస్వరూపమైనను సాధనశూన్యమగుటచేతఁ బ్రకాశనములేక అచిత్సమానమైయుండు చేతనజాలమును గని దయగలిగి స్వస్వరూపంబునకుం దగుఫలంబు ననుభవించుట కుపయుక్తంబగునటుల ప్రకృతియోగంబున నింద్రియశరీరంబులను సర్వేశ్వరుండు దయచేసినప్పటిస్థితి యిచ్చట "చిదచిద్విధాన'' శబ్దముచే చూపఁబడినది. అనఁగాఁ జిదచిదాత్మక తత్వద్వయసంయోగ మని తెలియునది. అందును బ్రహ్మ మొదలు పిపీలికముదనుక నుండు జీవసమూహాములను చతుర్వింశతి తత్వభిన్నంబగు ప్రకృతియుఁ దానికి సంబంధించిన కార్యంబులును నివియన్నియుఁ "సమస్తచిదచిత్తులు'' వాని "విధానము'' జీవులకుఁ గరణకళేబరయోజనమును, దానికొఱకు మహత్తు, అహంకారము, పంచభూతములు, ఇంద్రియములును నను వీనిరచనయుఁ ననుసృష్టి. లేదా-బద్ధముక్త నిత్యభేదముచే ముత్తెఱంగులనుండు చేతనులు "సమస్తచిత్తులు''. శుద్ధసత్వ మిశ్రసత్వ సత్వశూన్య భేదంబుచే ముత్తెఱంగులనుండు అచేతన

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ములు "సమస్తాచిత్తులు", వాని "విధానము" చేత. అందు "ఇచ్ఛాత ఏవ తవ విశ్వపదార్థ సత్తా నిత్యం ప్రియా స్తవ తు కేచన తే హి నిత్యాః" అనునట్లు నిత్యులు నిత్యమైన అసంకుచిత జ్ఞానముకలవారగునట్లు నిత్యేచ్ఛచే సంకల్పించుటయు, ముక్తులు అపహతపాప్మత్వాదిగుణాష్టక మావిర్భవించి తదుచితమగునట్లు స్వసారూప్యము ననుభవించునట్లు సంకల్పించుటయు, బద్ధులు స్వకర్మానుగుణంబుగ ఇంద్రియజ్ఞానాదులయం దెచ్చుతగ్గులం గలిగియుండు కరణకళేబరంబులు గలుగువారుగ సృజించుటయు "చిద్విధాన" మగును. మఱియు శుద్ధసత్త్వ ప్రకృతిని నిత్యవిభూతియందు నిత్యముక్తానుభవ యోగ్యంబుగ విమానములు మంటపములు మందిరములు ప్రాసాదములు నను నీ మొదలగురూపంబుల సృజించుటయు, మిశ్రసత్త్వప్రకృతిని సంసారిచేతను లనుభవించుట కనుకూలముగ నండంబులుగను తదావరణంబులుగను చతుర్దశభువనంబులుగను దేహేంద్రియాదులుగను ఇట్లనేకవిధంబుల భోగ్యములుగను భోగస్థానములుగను భోగసాధకములుగను సృజించుటయు, సత్త్వశూన్యంబగు కాలంబును కల, కాష్ఠము, ముహూర్తము, మాసము, అయనము, పక్షము నను నీవిధంబుల సృజించుటయు "నచేతన విధాన" మగును. ఇట్టి చిదచిత్తుల సృష్టి వానిస్థితికిని సంహారమునకును సూచకము. వానియందలి "వ్యసనము" ఆసక్తి. "లోకవత్తు లీలాకైవల్య" మనునట్లు కేవల లీలాప్రయోజనక మగు నీసృష్టియందు బాలుని కాటలయందుఁబలె ఆసక్తి మెండుగదా ? లేక "వ్యసన" మనఁగ నాయాసము. సర్వే

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్వరుఁడగువానికి లోకంబుల నన్నిటిని దివ్యజ్ఞానముచేఁ బరికించి తత్తదుచితరీతిని బరిణతినంద సంకల్పించుటయుం నింక యాయాసముకాదా! దానిని "అంగీకారిభిః" అంగీకారః ఏషా మస్తీతి అంగీకారిణః. అంగీకారము కలిగియుండునవి. అంగీకారయుక్తములనుట తనకు శేషభూతుఁడగువానికి లీలం గలిగించుకృత్యములు తనకును లీలాజనకము లగుటచే "నంగీకారము". అచిత్తువలె భగవద్రసానుభవము లేక పడియుండుజీవులకు నిరతిశయానందానుభవసాధనము నొసంగుట శ్రీయగుతనకును అభిమత మగుటచే 'నంగీకారము'. ఈశితవ్యులకు స్వరూపానుగుణ మగుపదము లొడఁగూర్చు సాధనముల దయచేయుట ఈశానయగు తనస్వరూపమున కనుగుణమగుటచే 'నంగీకారము'. ఇట్టి 'యంగీకారముతో' కూడియుండునవి. లేక 'అంగీకారః ఏషు అస్తీతి అంగీకారిణః' అంగీకారము వీనియందు కలదు గాన 'నంగీకారిణః' యనఁబడును. అంగీకార సూచకము లనుట. అతిదీనావస్థయందుండుజీవకోటియొక్క దయనీయమగుస్థితినిఁ గని ఆర్ద్రములైయుండు దృష్టులు వారియభివృద్ధికి సాధనంబు లేర్పడుటం గని ఆనందవిశేషంబున తననిరవధికసౌందర్యంబును ప్రకాశింపఁజేయుచుండుటచే 'నంగీకారము'నుసూచించుచున్నవి. అపరిమితానందమునకు హేతువు లేర్పడియున్నను అతిసుకుమారము లగుటచే పల్లవితత్వ కోరకితత్వములను మాత్రమంది 'యంగీకారమును' సూచించుచున్నవి. సర్వేశ్వరుని నిరతిశయసౌందర్యాద్యనుభవరసార్ణవంబున మగ్నంబైయుండునవి సర్వేశ్వరు లీలాకృత్యానుభవంబునకు మరలి 'అంగీకారమును' సూచించు

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

చున్నవి. అట్టి 'ఆలోకైః' దయాపరిపూర్ణములైన చూపులచేత. 'ఆలోకైః' స్వాశ్రితవర్గములోనివారికిఁ గలుగఁబోవు నుత్తమ పదవిని దలంచుటచేఁ గలిగిన యానందముచే నిర్భరములైన చూపులచేత. 'ఆలోకైః' సర్వేశ్వరుఁడు దేని ప్రసారముచే తనకృత్యమునకు సార్థకత నెంచుకొనునో అట్టి చూపులచేత. 'సార్థయంత్యై' సఫలములుగఁ జేయునది. ఇట్టి ప్రసారమే జరుగదేని సర్వేశ్వరుఁడు దనకృత్యమునకు విరసత నాపాదించుకొనును. 'అంగీకారిభి రాలోకైః సార్థయంత్యై' సర్వేశ్వరుఁడును ఆమె యంగీకారము నపేక్షించునంతటి యాధిక్యముం గలిగియుండుటచే సర్వేశ్వరునకును ఈశానయా? యని తోఁపింపఁజేయు వైభవసమృద్ధిగలది. 'స్మితవికసితగండం వ్రీడవిభ్రాంతనేత్రం ముఖ మవనమయంతీ స్పష్టమాచష్ట సీతా' యనునట్లు నేత్రములచేతనే యంగీకారము సూచింపఁబడుచున్నది. ఇంతవఱకు నీశ్వరుఁడే జగజ్జన్మాదులకుఁ గారణభూతుఁడనియు లక్ష్మితదనుమోదనముచే దాని కుత్తంభకురాలనియు చెప్పి లక్ష్మియొక్క పరత్వస్వరూపము చూపఁబడినది. ఇఁక సౌలభ్యస్వరూపము చూపఁబడును.

'శ్రియై' శ్రయతి సర్వేశ్వర మితి 'శ్రీః' అనన్యార్హత్వపారతంత్ర్యాది విలక్షణగుణములచే సర్వేశ్వరు నాశ్రయించియుండి క్షమాగుణమును వికసింపఁజేసి స్వస్వరూప పరస్వరూపములకు భంగముకలుగకుండ నుండునది. శ్రీయతే భక్తై రితి 'శ్రీః' ఇంతకుఁబూర్వము చూపఁబడినట్లు కేవలపరత్వధర్మములే గాక ఆశ్రయణ సౌకర్యాపాదకంబు లగుసౌశీల్యసౌలభ్యాదులును గూడ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్రీనివాస భట్ట

కలిగియుండి సర్వజనసమాశ్రయణార్హ యగునది. లేక 'రాఘవత్వే ఽభవత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని, సర్వేష్వపిచ రూపేషు విష్ణోరేషాఽనపాయినీ' యనునట్లు రామకృష్ణాద్యవతారముల యందుసీతారుక్మిణ్యాదిరూపమున నవతరించినట్లు సర్వసులభముగ సర్వేశ్వరుఁడు శ్రీరంగనాథుఁడై యవతరింపఁ దాను శ్రీరంగనాయకియై యవతరించిన సౌలభ్యము 'శ్రీః' అనుటచేఁ బ్రకాశితమగుచున్నది. అట్టి శ్రీరంగనాయకికొఱకు. 'అంజలిః' దోసిలి. సాపరాధులగువారు క్షమార్థనము చేయునపు డుపయోగింపఁబడు హస్తవిన్యాసము. శేషభూతుఁడగువాఁడు శేషిని సమీపించునప్పటి హస్తవిన్యాసము 'అంజలి'. 'అంజలిః పరమా ముద్రా క్షిప్రం దేవప్రసాదినీ' యనునట్లు దేవతల కాశ్రితులయందు శీఘ్రముగ ననుగ్రహమును గలిగించు హస్తముద్ర 'యంజలి' యనఁబడును. ఇట్టియంజలి 'మయాకృతా' నాచేతఁ జేయఁబడుచున్నది. నే నంజలిబంధపూర్వకముగ నర్థించుచున్నాఁడ ననుట.

తా. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుండై హేయగుణరహితుండై కల్యాణగుణనిలయుండై సర్వనియంతయై సర్వాధారకుండై యుండు శ్రీమన్నారాయణునిచేఁ జేయఁబడుచుండు సృష్టిస్థితి సంహారాత్మక మగుజగద్వ్యాపారమును అంగీకారసూచకము లగుకటాక్షప్రసారములచే సార్థకముగఁ జేయులక్ష్మీదేవిని ప్రారంభింపఁబడు కృత్యము నిర్విఘ్నముగఁ బరిసమాప్తి నందుటకు అంజలిబంధపురస్సరముగ స్తుతించుచున్నాఁడను.

అవ. పూర్వోక్తములైన యంగీకారకటాక్షములను వివరించుచు మఱియొకమంగళము నాచరించుచున్నారు.—

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. ఉల్లాసపల్లవితపాలితసప్తలోకీ
నిర్వాహకోరకితనేమకటాక్షలీలాం,
శ్రీరంగహర్మ్యతలమంగళదీపరేఖాం
శ్రీరంగరాజమహిషీం శ్రియమాశ్రయామః. 2

టీ. ఉల్లాస...లీలాం-ఉల్లాస = సృష్టిచేత, పల్లవిత=చిగురుబుట్టినదియు, పాలిత=సంరక్షింపఁబడిన, సప్తలోకీ = సప్తలోకములయొక్క, నిర్వాహ=స్థాపనముచేత, కోరకిత=మొగ్గఁదొడిగినదియు, (నగు) నేమ=సగమగు, కటాక్ష=చూపులయొక్క,లీలాం=విలాసముగలదియు, శ్రీరంగ...రేఖాం - శ్రీరంగ = శ్రీరంగనగరమందలి, హర్మ్య=రాజమందిరముయొక్క, తల=ప్రదేశమునకు, మంగళ=మంగళార్థమైన, దీపరేఖాం=దీపకళికయు, శ్రీరంగ...మహిషీం - శ్రీరంగరాజ=శ్రీరంగనాథునియొక్క, మహిషీం=పట్టమహిషియగు, శ్రియం=లక్ష్మీదేవిని, ఆశ్రయామః = ఆశ్రయింతుము.

వి. వి. ఇచ్చట నిర్వహణమునఁ జూపఁబడిన సప్తలోకీశబ్దమునకుఁ దంత్రముఁజేసి అనుషంగముచే నుల్లాసశబ్దముతో నన్వయించుకొనవలయును. అట్లు అసత్కార్యరూపముగ నేర్పడినదిగాక సూక్ష్మావస్థాపన్నమగునది స్థూలావస్థనందు నట్లుచేయుట యిచ్చట'సప్తలోక్యాః ఉల్లాసః'అని చెప్పఁబడినది. స్వశరీరముయొక్క సంకుచితావస్థశరీరికి బాధాజనకమును అతృప్తిజనకమును నగుటచే శరీరి శరీరము నుల్లసింపఁజేయ శరీర శరీరులిద్దఱితోడను బాధ్యతగలవారి కుల్లాసముకలుగకుండునా? జీవలోకసముల్లసనపరి

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

పాలనములచే పల్లవితకోరకితావస్థల నంది నేమమాత్రవికసితము లగు శ్రీదేవీకటాక్షలీలలు స్వానుకూలీకరణస్వరూపానురూప పదప్రదానములు జరిగిననేగాని ముకుళితవికసితావస్థల నందదని సూచింపఁబడుచున్నది. దీనిచే సర్వేశ్వరుఁడు "క్షిపామి," "న క్షమామి" (నరకములందు) పడఁద్రోయుదును. ఓర్వను. అనెడి స్థితియందుండినను లక్ష్మీకటాక్ష లీలావికాసముకొలకు పలు తెఱంగుల స్వస్వరూపస్వభావంబుల కనుగుణంబై సంచరించు చుండు నీజీవలోకంబును క్రమంబున స్వరూపానురూపంబగు స్థితి నందించుటకుఁ బ్రయత్నింపక మానఁడనియు; అందుచే జీవునకు తనశోచనీయమగుస్థితిం దెలిసికొని భగవదనుకూలుఁడు గావలయు ననుసంకల్పము గలుగుటయే తడవుగ సద్గతి గలుగ సిద్ధముగ నున్నదనియు, దీనికంతయు కారణము పురుషకారభూతయై సకలశుభగుణసంపన్నయై యొప్పారుచుండు లక్ష్మీదేవియే కారణ మనియు, చెప్పఁబడిన ట్లగుచున్నది. ఇట్లు సర్వస్వతంత్ర మగుపరత్వావస్థయందుభగవత్కృపామయస్వరూపమునకు హాని గలుగకుండునట్లు ప్రవర్తించుచుండుటయే కాక దేవమానుషాది సమస్తావతారములయందును అనపాయినియై యుండునీమె భూవైకుంఠం బగురంగనగరంబున రంగనాయకియై యవతరించి సర్వేశ్వరు సౌలభ్యాదిగుణంబులకుఁ బ్రకాశకురాలై విలసిల్లు చుండుస్థితి "శ్రీరంగహర్మ్యతల మంగళదీపరేఖామ్" అనుటచే చెప్పఁబడుచున్నది. దీపరేఖవలె సర్వగుణ జాజ్వల్యమానయైనను తీక్ష్ణస్వభావము లేశముగూడ లేదనుటను "మంగళ" శబ్దము చెప్పుచున్నది. సర్వేశ్వరుఁడు దనపరత్వమును జూపించువైకుంఠ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

మును విడిచి సర్వసులభుఁడై రంగనాయకుఁడై యవతరించి కృతాభిషేకి యగుతానును రంగమహిషియై యవతరించినస్థితి "శ్రీరంగరాజమహిషీం" అని చెప్పఁబడినది. ఇట్లు సర్వసమాశ్రణీయయై వెలయుచుండు శ్రీదేవి నాశ్రయింతుము.

తా. సర్వేశ్వరుఁడు సూక్ష్మావస్థాపన్నమై సంకుచితాస్థితియం దుండి స్వరూపస్వభావానుగుణముగ జ్ఞానానందానుభవమునకు యోగ్యత గలిగియుండియు తదనుభవములేక యచిత్తుంబోలి యుండు జీవలోకంబును నిర్హేతుక కృపావిశేషంబున నుద్ధరింపఁ దలంపుఁగొని లోకంబులసృష్టిస్థితిలకిఁ దీసికొనిరా పల్లవితమయ్యు, సృష్టమైనలోకంబుల సరియైనస్థితియం దుంచి రక్షించుచుండ కోరకితమయ్యు, జీవకోటియొక్క అత్యంతశోచనీయంబగు నా యవస్థను కృపాపూర్ణంబు లగునాకన్నులతోఁ గనలేక మును సంకుచితము లైనయాకన్నులు, జీవోద్ధరణమునకు మార్గ మేర్ప డుచుండుటచే నేమవికసితములై గటాక్షలీలలఁ బ్రసరింపఁ జేయుచుండ సర్వేశ్వరుఁడు సౌలభ్యసౌశీల్యంబుల కాటపట్టగు నర్చారూపంబునంది లోకోద్ధరణంబునకై శ్రీరంగనాయకుండై యవతరింప అనపాయిని యగుతానును పట్టమహిషియై యవత రించి రంగనాథుని రాజభవనంబునకుఁ బ్రకాశకురాలై మంగళ దీపరేఖవలె యొప్పుచుండు లక్ష్మీదేవిని ప్రారీప్సితగ్రంథపరి సమాప్తి గలుగుటకొఱ కాశ్రయింతుము.

అవ. పైఁజెప్పఁబడినయట్లు నిరతిశయకృపాకరంబులగు లక్ష్మీ కటాక్షంబులు స్తుత్యుద్యుక్తుఁడ నగునాయందుఁ బ్రసరించుఁ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

గాకయని కోరుచు రెండుశ్లోకములచే మంగళము నాచరించు చున్నారు.—

శ్లో. అనుకలతనుకాణ్డాలిఙ్గనారమ్భశుమ్భ
త్ప్రతిదిశభుజశాఖశ్రీసఖానోకహర్ద్ధిః,
స్తననయనగుళుచ్ఛస్ఫారపుష్పద్విరేఫా
రచయతు మయి లక్ష్మీకల్పవల్లీ కటాక్షాన్. 3

టీ. అను...హర్ద్ధిః-అనుకల=ప్రతిక్షణమునను, తనుకాణ్డ = దండమువంటి దేహముయొక్క, ఆలిఙ్గన=ఆలింగనమను, ఆరమ్భ =వ్యాపారమున, శుంభత్=ప్రకాశించుచుండెడి, ప్రతిదిశ = అన్నిదిక్కులయందును, భుజశాఖ=కొమ్మలవంటి భుజములుగల, శ్రీసఖానోకహ = వృక్షమువంటి శ్రియఃపతియొక్క, ఋద్ధిః= సమృద్ధిగలిగినదియు, స్తన...ద్విరేఫా-గుళుచ్ఛ = గుత్తులవలెను, స్ఫార=వికసించిన, పుష్ప=పూవులయందలి, ద్విరేఫ = తుమ్మెదల వలెను, (నుండు) స్తన= స్తనములును, నయన=కన్నులునుఁగలిగి నదియు, (నగు) లక్ష్మీ కల్పవల్లీ=కల్పలతవంటిలక్ష్మీదేవి, మయి= నాయందు, కటాక్షాన్=కడగంటిచూపులను, రచయతు=నిర్మిం చుఁగాక.

వి. వి. ఇచ్చట "అనుకల"శబ్దము "శుంభ" చ్ఛబ్దముతో నన్వయించును. "ఋద్ధి" కిని "శుంభ" చ్ఛబ్దము విశేషణవాచక మగును. అట్లగుటచే "ఋద్ధి" శబ్దముచే వివక్షిత మైనశ్రియః పతియొక్క జ్ఞానశక్త్యాద్యాత్మ గుణములయొక్కయు, సౌందర్య

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

రుఁడు లక్ష్మీదేవి "తనుకాండ"ము నాలింగనము జేసుకొను నప్పుడుగాని, తన తనుకాండముచే లక్ష్మీదేవి నాలింగనము జేసుకొనునప్పుడుగాని ప్రతిక్షణమునను విజృంభమాణమై ప్రకాశించుచుండు నను తాత్పర్య మేర్పడును. "తనుకాండ" మనుటచే లక్ష్మీదేవిశరీరముయొక్క ఋజుత్వము చెప్పఁబడినది. పిమ్మట "అనుకలతనుకాండాలింగనారంభశుంభ స్తి+ ప్రతిదిశ భుజశాఖ శ్రీసఖానోకహార్ధిః, యస్యాః సా" యని బహువ్రీహిసమాసము. "ప్రతిదిశభుజశాఖ" యని "ప్రతిదిశ" శబ్దముచే చతుర్భుజత్వమును, "భుజశాఖ" యనుశాఖౌపమ్యముచే భుజములయొక్క దైర్ఘ్యమును వర్తులత్వమును జెప్పఁబడినది. "శ్రీసఖు" నకు "అనోకహ" మును ఉపమానముగఁ జెప్పుటచే "వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠ త్యేకః" అను శ్రుతిచేఁ జెప్పఁబడిన ఆనందనిర్భరుఁ డగుటచేఁ గలుగు స్తబ్ధస్థితిగాని "వాసుదేవతరుచ్ఛాయా నాతిశీతా నఘర్మదా" యనుస్మృతిచేఁ జెప్పఁబడిన భవాధ్వశ్రాంతులగువారికి విశ్రాంతిస్థాన మగుటగాని సూచిత మగుచున్నది. "స్తన...ద్విరేఫా" యనుపదమునకు స్తనాచ+నయనేచ = స్తననయనం; స్ఫారపుష్పయోః+ ద్విరేఫా = స్ఫారపుష్పద్విరేఫా; గుళుచ్ఛాచ+స్ఫారపుష్పద్విరేఫాచ=గుళుచ్ఛ స్ఫారపుష్పద్విరేఫం; స్తననయనం + గుళుచ్ఛ స్ఫారపుష్పద్విరేఫమివ, యస్యాస్సా" అని విగ్రహము. పుష్పాదులతో సమానము లగునవయవములు కలిగియుండుటచేతను సకలాభీష్టంబుల నిచ్చునదగుటచేతను లక్ష్మీదేవికి "కల్పవల్లి" యుపమానముగఁ జెప్పఁబడినది. "మయి కటాక్షాన్ రచయతు"

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

నన్ను కరుణాకటాక్షప్రసారంబునకుఁ బాత్రముగఁ జేయుఁగాక యనుట.

తా. తనసుందరమగు దేహయష్టి నాలింగనముఁ జేసికొను నపుడు చతుర్భుజుండును ఆనందనిర్భరుండును నగుశ్రియఃపతి యొక్క జ్ఞానశక్తిబలైశ్వర్యాదికల్యాణగుణసమృద్ధిని ప్రతిక్షణ మునను విజృంభింపఁజేసి ప్రకాశింపఁజేయునదియు; పూగుత్తుల వలె సుందరములుగను వికసించినపూవులయందలి తుమ్మెదలవలె విశాలములై నల్లనిస్నిగ్ధములగుకనుబొమలుగలవై యొప్పునదిగను నుండుస్తనములును కన్నులును కలిగినదియు; మృదువు లగునవ యవములు గలిగి సర్వాభీష్టప్రదయనుటచే కల్పలతం బోలి యుండులక్ష్మీదేవి స్తుతింప నుద్యమించియుండు నాకృత్యంబున కంతరాయములు గలుగకుండున ట్లనుగ్రహించి కరుణాకటా క్షంబుల నాయందుఁ బ్రసరింపఁజేసి రక్షించుఁగాక.

శ్లో. యద్భ్రూభంగాః ప్రమాణం స్థిరచరరచనా
తారతమ్యే మురారే
ర్వేదాన్తా స్తత్త్వచిన్తాం మురభిదురసి య
త్పాదచిహ్నై స్తరన్తి
భోగోపోద్ఘాతకేలీచుళుకితభగవ
ద్వైభవాశ్వరూపాస్యసుభావా
సా న శ్శ్రీ రాస్తృణీతా మమృతలహరిధీ
లఙ్ఘనీయై రపాఙ్గైః. 4

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

టీ. మురారేః = మురాన్తకుఁడగు శ్రీమన్నారాయణుని, స్థిర...తమ్యే-స్థిర=స్థావరపదార్థములయొక్కయు, చర=జంగమ పదార్థములయొక్కయు, రచనా=సృష్టియొక్క, తారతమ్యే= హెచ్చుతగ్గులయందు, యద్భ్రూభఙ్గాః - యత్ = ఏలక్ష్మీదేవి యొక్క, భ్రూ=కనుబొమలయొక్క, భంగాః = విక్షేపములు, ప్రమాణం=నియామకములో, వేదాన్తాః=ఉపనిషత్తులు, మురభిదురసి-మురభిత్=శ్రీమన్నారాయణునియొక్క, ఉరసి=వక్షస్థలమునందలి, యత్పాదచిహ్నైః-యత్=ఏలక్ష్మీదేవియొక్క, పాద=పాదములయొక్క, చిహ్నైః=గుర్తులచే, తత్త్వచిన్తాం = తత్త్వవిచారమును, తరన్తి=దాఁటుచున్నవో, యా = ఏలక్ష్మీదేవి, భోగ...భావా-భోగ=భోగములయొక్క, ఉపోద్ఘాత = ప్రారంభమునందలి, కేళీ = విలాసముచేత, చుళుకిత = అల్పముగాఁ జేయఁబడిన, భగవత్=సర్వేశ్వరునియొక్క, వైశ్వరూప=విశ్వరూపతయందలి, అనుభావా=మహిమగలిగినదియో, సా = అట్టి, శ్రీః = లక్ష్మీదేవి, అమృత...నీయైః - అమృత = అమృతనుయొక్క, లహరి=తరంగములనెను, ధీ=బుద్ధిచేత, లంఘనీయైః= పొందఁదగిన, అపాంగైః=కటాక్షములచేత, నః = మమ్ములను, ఆస్తృణీతాం = కప్పెదుఁగాక.

తా. సర్వేశ్వరుఁడు తాఁ జేయుకల్పవృక్షచందనరసాల నారికేళస్నుహి ఖర్జూరార్కగంధశైల పాషాణదృషదాదిరూపంబు లగు స్థావరపదార్థముల సృష్టికిని దేవమనుష్యతిర్యగ్ బ్రాహ్మణక్షత్రియ పశుపక్ష్యాదిరూపంబు లగుజంగమపదార్థముల

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

సృష్టికని అందలియంతర్భేదంబులకును ఏదేవియొక్క తత్తజ్జీవుల యొక్క కర్మానుగుణముగలుగుభావముల ననుసరించికలుగుచుండు కనుబొమలవిక్షేపములను గనుచు నీచోచ్చభావమును గలిగించుచుండునో; వేదాన్తములు "అగ్నిరగ్రే ప్రథమో దేవతానాం" అనియు "విశ్వాధికో రుద్రో మహర్షిః" అనియు "హిరణ్యగర్భస్సమవర్తతాగ్రే" ఇత్యాదివాక్యములచే తత్తచ్ఛబ్దవాచ్యులకుఁ బరత్వమునునిర్ణయించుచుఁజివరకుఁకారణవాక్యములయందు "ఏకో హవై నారాయణ ఆసీత్, న బ్రహ్మా నేశానః" అని ప్రళయసమయమునఁగూడ స్థిరుఁడై యుండువాఁడు నారాయణుఁడే కావున నారాయణశబ్దవాచ్యుఁడే పరాత్పరుఁ డని నిశ్చయించి అట్టినారాయణశబ్దమునకు వాచ్యుఁ డెవఁడని సందేహముగలుగ "హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ" అనియు "శ్రియం లోకే దేవజుష్టాముదారాం" అనియు లక్ష్మీపతియే నారాయణశబ్దవాచ్యుఁ డని నిశ్చయించుకొనుచు నేదేవియొక్క వక్షస్థలనివాసరూపమగు చిహ్నముచే పరతత్వనిర్ణయము జేసి తదజ్ఞతచే గలుగు చింతను బాయుచున్నవో; సర్వేశ్వరునిచేఁ జేయఁబడుచుంబనాదిభోగములయందుఁ గలుగునేదేవియొక్క విలాసము భగవంతుని విశ్వరూపమందలి మహిమనుగూడ నల్పముగఁ జేయఁజాలియుండునో యా శ్రీదేవి యివి యమృతఁపుఁదరంగములా యని దుమికిపోయి యనుభవించునంతటి యాస్వాద్యతం గలిగియుండు తనకృపా కటాక్షంబులంబఱపి మమ్ములఁ గప్పివైచుఁగాక.

అ. స్తోత, బ్రహ్మాదులకుఁగూడ వర్ణింపశక్యముగాని లక్ష్మీవైభ

CSU Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

మగుకార్యము నుద్యతులగు తమవాక్కులకు స్వస్తి కలుగుఁగాక యనుకోరికను సూచించుచు నీశ్లోకంబును చెప్పుచున్నాఁడు.—

శ్లో. యద్యావ త్తవ వైభవం తదుచిత
స్తోత్రాయ దూరే స్పృహా
స్తోతుం కే వయ మిత్యదశ్చ జగదుః
ప్రాఞ్చో విరించాదయః,
అప్యేవం తవ దేవి వాఙ్మనసయో
ర్భాషానభిజ్ఞం పదం
కావాచః ప్రయతామహే కవయితుం
స్వస్తి ప్రశస్త్యై గిరామ్. 5

టీ. హేదేవి-ఓ శ్రీరంగనాయకీ! తవ=నీయొక్క, వైభవం=వైభవము, యత్=ఏద్యోదియో,యావత్=ఎంతటిదో, తదు... స్తోత్రాయ-తత్=దానికి, ఉచిత=తగినట్టి, స్తోత్రాయ=స్తోత్రముకొఱకు, స్పృహా=ఇచ్ఛ, దూరే=దూరమున, (కలదు) ప్రాంచః=పూర్వులగు,విరించాదయశ్చ=బ్రహ్మమొదలగు వారును, అదః=ఈవైభవమును, స్తోతుం=స్తుతించుటకు, "వయం=మేము, కే=ఎవరు,"ఇతి=ఈలాగున, జగదుః=చెప్పిరి, ఏవమపి=ఈలాగైనను, వాఙ్మనసయోః = వాక్కులయొక్కయుం-మనస్సుయొక్కయు, భాషానభిజ్ఞం-భాషా=భాషణమునకు, అనభిజ్ఞం=తెలియని,తవ=నీయొక్క, పదం=స్వరూపమును, కవయితుం=వర్ణించుటకు, కావాచః=కుత్సితమైన వాక్కులుగల (మేము) ప్రయతామహే=

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ప్రయత్నించుచున్నారము, గిరాం=వాక్కులయొక్క, ప్రశస్త్యై=ప్రసిద్ధికొఱకు, స్వస్తి=మంగళమగుఁగాక.

తా. ఓ శ్రీదేవీ! నీవైభవమెట్టిదో; దానిపరిమితి యెంతయో తెలిసికొని దానిగౌరవమునకు తగునటుల స్తుతించుకోరిక లేనే లేదు. ఏలనన, జ్ఞానశక్త్యాదులయందు మాకంటె ననేకరెట్లధిక ముగ వికాసముఁ గలిగియుండు బ్రహ్మమొదలగువారలే నీవైభవ మునుస్తుతించుటకు మే మెంతటివారమని చెప్పుచు తమయశక్తతను వెళ్ళఁబుచ్చిరి. వారే యట్లయిన నిఁక మావిషయము చెప్ప నేల? అట్లైనను అల్పవాక్కుల మగుమేము వాక్కులచేఁ జెప్పుటకును మనసున నూహించుటకును గూడ శక్యముకాకుండునంతటియా ధిక్యముగల నీవైభవమును వర్ణించుటకు సాహసించి ప్రయ త్నించుచున్నారము. కావున మావాక్కులకు ప్రశస్తి కలుగు టకై మంగళమునుఁ బ్రసాదింపు మని కోరుచున్నారము.

అ. అటులఁ గాకపోయినను మరియొకవిధమునఁ జూచిన స్తుతించుటకు నా కధికారము కలదని యిందు చూపుచున్నారు.

శ్లో. స్తోతారం తమువశన్తి దేవి కవయో
యో విస్తృణీతే గుణా
స్తోతవ్యస్య తతశ్చ తే స్తుతిధురా
మయ్యేవ విశ్రామ్యతి,
యస్మా దస్మదమర్షణీయఫణితి
ర్వ్యాహారతస్తే గుణాః

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

క్షాన్త్యౌదార్య దయాదయో భగవతి
స్వాం ప్రస్నువీరన్ ప్రథామ్. 6

టీ. హే దేవి=ఓ దేవీ ! స్తోతవ్యస్య=స్తుతింపఁబడు వానియొక్క, గుణాన్=గుణములను, యః=ఎవఁడు, విస్తృణీతే=పెంపొందించునో, తం=వానిని, కవయః=పండితులు, స్తోతారం=స్తుతి చేయువానినిగా, ఉశన్తి=చెప్పెదరు, తతశ్చ=అందువలనను, తే=నీయొక్క, స్తుతిధురా=స్తోత్రభారము, మయ్యేవ=నాయందే, విశ్రామ్యతి=పర్యవసించుచున్నది, యస్మాత్ = ఏకారణమువలన, అస్మద్...స్వీకారతః-అస్మత్=నాయొక్క, అమర్షణీయ = కోపింపఁదగిన, ఫణితి=వాక్కులయొక్క, స్వీకారతః=స్వీకరించుటవలన, తే=నీయొక్క, క్షాన్తి...ఆదయః-క్షాంతి=ఓర్పు, ఔదార్య=ఔదార్యము, దయా=దయ, ఆదయః=మొదలుగాఁగలిగిన, గుణాః=గుణములు, స్వాం=తమసంబంధమగు, ప్రథాం=ప్రకాశమును, ప్రస్నువీరన్=వెడలించునో.

తా. ఓదేవీ! భగవతి! స్తుతింపఁబడువానిగుణములను విపులముగఁ బ్రకాశింపఁజేయువాఁడు స్తోతయని పండితులు వక్కాణింతురు. అజ్ఞుఁడ నగు నేనిప్పుడు నిన్ను స్తుతింప దోషభూయిష్ఠములగు నాస్తోత్రంబులను నీవు గ్రహించుటచే నావాక్కుల దోషంబుల సహించునప్పటిక్షాంతి, అజ్ఞుఁడనగు నాకు స్తుతింపనధికారమొసంగుటచే నౌదార్యము, స్తుతిని చేయలేక దుఃఖించు నాయందలి దయ, దోషంబులనుగూడ గుణంబులుగనను గ్రహించు వాత్సల్యము, మొదలగు నీయుం తమఃగుణముఃలు తమ ప్రకా

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

స్తినివెడలించుచు విపులములగును. కావున నిన్ను స్తుతించుటకు జ్ఞానాధికులగు బ్రహ్మాదులకంటె నజ్ఞుఁడ నగునాకే యధికార మెక్కువగఁ గలదు. నిన్ను స్తుతించుభారము నాయందే నిలిచి యున్నది.—

అ. ఇట్లు తమకు స్తుతించుట కధికారముకలదనుట స్థాపించి తమచే చేయఁబడుస్తోత్రమును లక్ష్మీదేవియే సమగ్రముగఁ జేయుఁ గాక యని కోరుచున్నారు.—

శ్లో. సూక్తిం సమగ్రయతు నస్స్వయమేవ లక్ష్మీః
శ్రీరంగరాజమహిషీ మధురైః కటాక్షైః,
వైదగ్ధ్యవర్ణగుణగుంభనగౌరవైర్యాం
కండూలకర్ణకుహరాః కవయో ధయన్తి. 7

టీ. శ్రీరంగరాజ మహిషీ=శ్రీరంగనాథుని పట్టమహిషియగు, లక్ష్మీః=శ్రీదేవి, మధురైః=మనోహరములగు, కటాక్షైః=అపాంగావలోకనములచేత, నః=మాయొక్క, సూక్తిం=శుభవాక్కును, స్వయమేవ= తానుగనే, సమగ్రయతు = సంపూర్ణమగునట్లు చేయుఁగాక, యాం=ఏసూక్తిని, వైదగ్ధ్య...గౌరవైః=వైదగ్ధ్య=అర్థచమత్కారములయొక్కయు, వర్ణ=శబ్దములయొక్కయు, గుణ=గుణములయొక్కయు, గుంభన = కూర్పులయొక్కయు, గౌరవైః=ఆధిక్యములచేత, కండూల...కుహరాః-కండూల=దురదకలిగిన, కర్ణ=చెవియొక్క, కుహరాః=రంధ్రముకలవారై, కవయః=పండితులు, ధయన్తి=అనుభవింతురో.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తా. రంగనాథునిపట్టమహిషి యగులక్ష్మీదేవి కృపాపూర్ణంబులగుమనోహరకటాక్షంబులఁ బ్రసరింపఁజేసి తనవిషయమున స్తుతిరూపంబులుగఁ జెప్పఁబడిన మాశుభవాక్కులను అందలియర్థ చమత్కారము శబ్దచాతుర్యము గుణవిశేషములు గుంభనాతిశయములు మొదలగువానియందలి యాధిక్యముఁ గని అత్యాసక్తిని శ్లోకామృతమును పండితులంద అనుభవించునట్లు సర్వవిధముల సంపూర్ణముగఁ దానే చేసికొనుఁగాక.

అ. ఉపోద్ఘాతమును ముగించి స్తుతి నుపక్రమింపఁబోవువారై పూర్వశ్లోకమునఁ జెప్పఁబడిన వైదగ్ధ్యాదుల వివరించిచెప్పుచు నిదివఱ కాశాసనారూపంబునఁ బ్రార్థింపఁబడిన విషయమునే యిపుడు ప్రత్యక్షముగ నర్థించుచున్నారు.—

శ్లో. అనాఘ్రాతావద్యం బహుగుణపరీణాహిమనసో
దుహానం సౌహార్దం పరిచితమివాథాపి గహనం,
పదానాంసౌభ్రాత్రాదనిమిషనిషేవ్యం శ్రవణయోః
త్వమేవశ్రీరక్షహ్యాంబహుముఖయవాణీవిలసితమ్.

టీ. హే శ్రీః=ఓలక్ష్మీ! అనా...వద్యం-అనాఘ్రాత=మూఁచూడఁబడని, అవద్యం=దోషములు కలిగినట్టియు, బహు...ణాహి-బహు=అనేకములగు, గుణ=గుణములయొక్క, పరీణాహి=వైశాల్యముగలిగినట్టియు, మనసః=మనస్సునకు, సౌహార్దం = ప్రీతిని, దుహానం=పితుకునదియు, పరిచితమివ=అనుభవింపఁబడినదిబోలె యుండునదియు, అథాపి=అయినను, గహనం=ప్రవేశింపనశక్యమైనదియు, పదానాం=పదములయొక్క, సౌభ్రా

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

త్రాత్ =కలయికవలన, శ్రవణయోః=చెవులకు, అనిమిషనిషేవ్యం-అనిమిష = వ్యవధానముకలుగకుండులాగున, నిషేవ్యం=అనుభవింపఁదగినదియు (నగు), వాణీవిలసితం-వాణీ = సారస్వతము యొక్క, విలసితం=విలాసమును, త్వమేవ=నీవే, మహ్యం=నాకొఱకు, బహుముఖయ=అనేకముఖములుకలదిగఁ జేయుము.

తా. ఓలక్ష్మీ! నీస్తుతియందుపయోగింపఁబడిన నావాక్కుల యొక్క విలాసము కటుత్వము అశ్లీలము ప్రక్రమభంగము మొదలగు వర్ణపదవాక్యాదిగతదోషంబులసంపర్కము గలుగకుండునట్లును, పాకము వృత్తి శబ్దము అలంకారము మొదలగు గుణములయొక్క బాహుళ్యము కలుగునట్లును మనస్సున కాహ్లాదము కలుగఁజేయునదిగను సులభము లగుశబ్దార్థములు కలిగి యింతకుపూర్వ మెఱింగినదివలెనే యుండునదియునయినను అర్థవిశేషంబుల ధ్వనిచే తెలియ శక్యముగాని యర్థవిశేషము కలదియు నగునట్లును శయ్యావిశేషములయందలిపదములయొక్క యన్యోన్యమగుకలయికవలన వినునపుడు నిమిషమాత్రపు వ్యవధానము కలిగినను సహింపకూడని సౌందర్యాతిరేకముకలిగినదియు నగునట్లునుచేసి బహుముఖముల విజృంభించి విలసిల్లునట్లు నీవేచేయుము. దీనికొఱకు సరస్వత్యాదుల నాశ్రయింపఁబోము; రాజాశ్రితులకు భృత్యాశ్రయణ మనావశ్యకము కాదా.

అ. ఇఁక స్తుతి నుపక్రమింపఁ బోవువారై శ్రీస్తుతికి శ్రియః పతియభ్యనుజ్ఞాన మావశ్యకమగుటచే నీశ్లోకమున రంగనాయకులయనుమతి వడయుచున్నారు.—

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. శ్రియ శ్శ్రీ శ్శ్రీరంగే
శయ తవ చ హృద్యాం భగవతీం
శ్రియం త్వత్తోఽప్యుచ్చై
ర్వయమిహ ఫణామశ్శృణుతరామ్,
దృశౌ తే భూయాస్తాం
సుఖతరళతారే శ్రవణతః
పున ర్హర్షోత్కర్షాత్
స్ఫుటతు భుజయోః కఞ్చుకశతమ్. 9

టీ. శ్రియః=శ్రీదేవికి, శ్రీః=ఆశ్రయభూతుఁడవగు, శ్రీరంగేశయ=రంగనాథుఁడా! తవచ=నీకును, హృద్యాం=హృద్యురాలగు, భగవతీం=షాడ్గుణ్యపూర్ణురాలగు, శ్రియం=శ్రీదేవిని, త్వత్తోఽపి=నీకంటెను, ఉచ్చైః=అధికముగ, వయం=మేము, ఇహ=ఇచ్చట, ఫణామః=స్తుతింతుము, శృణుతరాం=బాగుగవినుము, శ్రవణతః=వినుటవలన, తే=నీయొక్క, దృశౌ=దృష్టులు, సుఖ...తారే-సుఖ=సుఖముచే, తరళ=చంచలమైన, తారే=కనీనికలు కలిగినవిగ, భూయాస్తాం=అగుఁగాత, పునః=మఱియు, హర్షోత్కర్షాత్-హర్ష=సంతసముయొక్క, ఉత్కర్షాత్=ఆధిక్యమువలన, భుజయోః = భుజములయందు, కంచుకశతం-కంచుక=కవచములయొక్క, శతం=సమూహము, స్ఫుటతు=పగులును గాక.

వి. వి. ''శ్రీయతే సర్వైరితి శ్రీః'' అనువ్యుత్పత్తిచే సర్వసమాశ్రయభూతురాలగులక్ష్మికి నాశ్రయభూతుఁడని లక్ష్మి ఈశ్వరవ్యతిరిక్త సర్వశేషిభూతయనియు, ఈశ్వరుఁడు సర్వశేషిభూతుఁ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

డనియుం సూచించుచు, 'శ్రియః. శ్రీః' అను విశేషణము చెప్పఁబడినది. 'తవచహృద్యాం' అందఱకును ప్రీతిపాత్రుఁడవు నీవైన, నీకును ప్రీతిపాత్రమగునది యామె. అందఱకును నంతరాత్మవై హృదయస్థుఁడవీవైన, నీపరత్వమునకు చిహ్నముగ హృదయస్థిత యామె.'త్వత్తోఽప్యుచ్చైః'సర్వహృద్యులకంటె సర్వహృద్యుల నధికముగ స్తుతించుట న్యాయమే.లేదా'త్వత్తోఽప్యుచ్చైః'నీవు స్తుతించుదానికంటె నధికముగ 'వయం' ఉచ్చజన్మమువలనఁ గలిగినవిశదమగుజ్ఞానముచే నొప్పుచుండు బ్రహ్మాదులవలెగాక నీయనుగ్రహముచే విశదతమమైనజ్ఞానమును సంపాదించియుండు మేము లేదా 'వయం'యామున యతివర శ్రీవత్సాంకాదుల మగు మేము ప్రగల్భవచనములఁ జెప్పుటమాత్రముకాదు "ఇహ ఫణామః" ఇచ్చట నీయెదుట స్తుతింతుము. సంతోషమతిశయించుటచే దేహము పొంగి యొకకంచుకము పిగుల మరియొక పెద్దకంచుకముం దొడుగ నదియుం పిగుల నిట్లనేకసారులు జరుగునని స్తుతియందలి రసాతిశయమును జెప్పుటకై "పునఃకంచుకశతం స్ఫుటతు" అని యుదహరింపఁబడినది. లేదా "పునః" యనఁగా మాటిమాటికి ననియైనను అర్థముఁ జెప్పవచ్చును.

తా. అందఱకు నాశ్రయభూతురాలగు లక్ష్మికిని యాశ్రయభూతుఁడవై యొప్పుచుండు నో శ్రీరంగనాథుఁడా! సర్వలోకహృదయంగముఁడవగు నీకును హృదయంగమయై యలరారుచుండు షాడ్గుణ్యపరిపూర్ణయగు లక్ష్మీదేవి నిన్ను స్తుతించు నప్పటికంటె నధికముగ నిప్పు డిచ్చట స్తుతించుచున్నారము.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ఆస్తుతిని వినుటచే నందలి రసానుభవమువలన గలుగు నానందాతిరేకంబున అర్ధముకుళితములగు నీనేత్రములయందలి తారకములు చంచలము లగుచుండును. మఱియుం సంతసభరంబున దేహముప్పొంగి యనేకకంచుకములు నీ భుజములయందు పిగులుస్థితి సంభవించును గావున నతి మనోహారమగు నీ మనోహారిణిస్తుతిని అధికమగు నాసక్తితో నాలకింపుము.

అవ. "శ్రీగుణరత్నకోశ" మను నీ స్తోత్రముయొక్క నామమున కర్థమును సూచించుచు శ్రీగుణములు శ్రుతిస్మృతి ప్రతిపాదితములని నిరూపించుచు స్తుతినుపక్రమించుచున్నారు.-

శ్లో. దేవి శ్రుతిం భగవతీం ప్రథమే పుమాంస
స్త్వత్సద్గుణౌఘమణికోశగృహం గృణన్తి,
తద్ద్వారపాటనపటూని చ సేతిహాస
సంతర్కణస్మృతిపురాణపురస్సరాణి. 10

టీ. హేదేవి=ఓ శ్రీదేవీ! ప్రథమే=పూర్వులగు, పుమాంసః=పురుషులు, భగవతీం=మాహాత్మ్యయుక్తమైన, శ్రుతిం=వేదమును, త్వత్...గృహం-త్వత్=నీయొక్క, సద్గుణ=సద్గుణముల యొక్క, ఓఘ=సమూహమనెడి, మణి=మణులయొక్క, కోశ=సమూహముయొక్క, గృహం = స్థానమునుగాను, సేతి... సరాణి-సేతిహాస = ఇతిహాసములతోఁ గూడిన, సంతర్కణ = న్యాయములును, స్మృతి=స్మృతులును, పురాణ=పురాణములును, పురస్సరాణి = మొదలుగాఁగలిగినవి, తత్...పటూని-తత్ =

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ఆ వేదకోశములయొక్క, ద్వార = తలుపులయొక్క, పాటన= తెఱచుటయందు, పటూని = సమర్థములైనవిగాను, గృణంతి = చెప్పుదురు.

తా. ఓదేవీ! పూర్వులగు వసిష్ఠ పరాశర వ్యాస వాల్మీకి పరాంకుశ పరకాల యతివరాదులైన మహాపురుషులు స్వతః ప్రమాణమై నిత్యమై నిర్దుష్టమై పరమపురుషార్థప్రతిపాదకమై విలసిల్లుచు నత్యుత్కృష్ట మగువేదమును రత్నసమూహములను భాండాగారములట్లు నీసద్గుణసమూహమును గూఢస్థానముల నుంచి చెప్పుచుండుననియు వేదోపబృంహణంబు లగు రామాయణ మహాభారతాదీతిహాసంబులును న్యాయమీమాంసాది తర్కంబులును మన్వాదిస్మృతులును శ్రీవిష్ణుపురాణాదిపురాణంబులును ఇవి మొదలగునవన్నియు భాండాగారంబులకు బీగములట్లు వేదంబులయందలి రహస్యములను నీ గుణములయొక్క వర్ణనములను సమర్థతతో వివరించుచుండుననియుఁ జెప్పుదురు.

ఇచట "గృణాహి ఘృతవతీ" "సుమజ్జానయే విష్ణవే" "శ్రద్ధయా దేవో దేవత్వ మశ్నుతే" "హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ" "హిరణ్యవర్ణాం హరిణీం" ఇత్యాదులచే వేదంబులు శ్రీ గుణవర్ణనంబును జేయుచుండుటయు "వేదోపబృంహణార్థాయ తా వగ్రాహయత ప్రభుః, కావ్యం రామాయణం సర్వం సీతాయాశ్చరితం మహత్" "నమామి సర్వలోకానాం జననీం" అను నీమొదలగువానిచే ఇతిహాసపురాణాదు లద్దానిని వివరించుచుండుటయుఁ గననగును. మఱియు "త్వత్సద్గుణే"

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

త్యాదిపదమునందలి "త్వత్సద్గుణ శబ్దముచే "శ్రీగుణ" శబ్దమును "మణికోశ" శబ్దముచే "రత్నకోశ" శబ్దమును అనుస్మారితములై శ్రుతిస్మృతులయందుఁ జెప్పఁబడియుండు శ్రీగుణములే యీస్తోత్రమునను నుపవర్ణితములగునని సూచితమగుచున్నది.

అవ. ఇట్లు శ్రీగుణములు వేదచోదితము లనిచెప్పి యట్టి వేదంబులఁ బ్రమాణంబులుగ నంగీకరింపకయు నంగీకరించియు అన్యథార్థకల్పనములఁ జేయుచును గొందఱుండుటకు కారణము నీకటాక్షపాతము లేకుంటయే యని చెప్పుచున్నారు.—

శ్లో. ఆహు ర్వేదానమానం
కతిచన కతిచారాజకం విశ్వమేతత్
రాజన్వ త్కేచి దీశం
గుణినమపి గుణై స్తం దరిద్రాణమన్యే,
భిక్షావన్యే సురాజం
భవమితి చ జడాః తే తలాతల్య కార్షు
ర్యే తే శ్రీరంగహర్మ్యాం
గణకనకలతే న క్షణం లక్ష్యమాసన్. 11

టీ. శ్రీరంగ...లతే-శ్రీరంగ = శ్రీరంగమందలి, హర్మ్య = విమానముయొక్క, అంగణ=ముంగిలియందలి, కనకలతే=బంగరు తీఁగవగు నో లక్ష్మీ ! యే=ఎవ్వరు, క్షణంచ = క్షణకాలమును, తే=నీకు, లక్ష్యం = విషయమైనవారలు, నాసన్ = కాలేదో,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తే=వారలు, జడాః=జడులై, కతిచన=కొందఱు, వేదాన్=వేదములను, అమానం = అప్రమాణముగ, ఆహుః = చెప్పుదురు, కతిచ=మఱికొందఱు, ఏతత్=ఈ, విశ్వం = లోకమును, అరాజకం=ఈశుఁడు లేనిదానినిగ, ఆహుః = చెప్పుదురు. కేచిత్= కొందఱు, ఏతద్విశ్వమ్=ఈజగత్తును, రాజన్వత్ = మంచిరాజు కలిగినదిగ, ఆహుః=చెప్పుదురు, అన్యే=ఇతరులు, గుణినమపి = గుణములుకలవాఁడైనను, ఈశం=ఈశ్వరుని, గుణైః = గుణముల చేత, దరిద్రాణం=శూన్యునిగ, ఆహుః = చెప్పుదురు, అన్యే = ఇతరులు, భిక్షౌ = భిక్షువగు శివునియందు, సురాజంభవం = ఈశ్వరుఁడగుటను, ఆహుః=చెప్పుదురు, ఇతి = ఇట్లు (వారు), తలాతలి=కొట్లాటను, అకార్షుః=చేసిరి.

తా. శ్రీరంగనగరమందలి దివ్యవిమానమునకు బంగరు తీఁగంబోలి ప్రకాశింపఁజేయుచు నొప్పుచుండు నోలక్ష్మీ! యింతకుఁ బూర్వము తత్త్వనిర్ణయముచేయఁ బ్రయత్నించిన వారిలోఁ గొందఱగు బుద్ధచార్వాకాదులు అపౌరుషేయమై స్వతః ప్రమాణమై సత్యమై నిర్దుష్టమై సంశయవిపర్యయాదుల కవకాశము లేకయుండు వేదము నప్రమాణమనిరి. కపిలాదులగు కొందఱు ప్రకృతియుఁ బురుషుఁడు మాత్రమె జగత్తునకుఁ గారణమనియు పురుష సన్నిధానవశంబునఁ బ్రకృతి వికృతమై యిరువదినాలుగు తత్వంబులై పరిణమించు ననియుఁ గావున పురుషప్రకృతుల సంబంధముగల యిరువది యైదు తత్త్వములే కాని తద్వ్యతిరిక్తమగు నీశ్వరతత్త్వము లేద

CSU Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

నియుం జెప్పుచు క్షేత్ర క్షేత్రజ్ఞు లుపాదానమై వివిధమై విచిత్రమై భూభూధరసముద్రాదిరూపంబును బ్రహ్మాదిపిపీలికాంతంబును నగునీలోకంబునకంతకు నీశ్వరుండగువాఁడొకఁడు లేఁడందురు. కణాదాదులగుకొందఱు అనుమాన ప్రమాణముచే నూహింపఁబడుచు నిమిత్తకారణముగమాత్ర ముండునీశ్వరు నంగీకరింతురు. మాయావాదులగు మఱికొందఱు "పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే, స్వాభావికీ జ్ఞానబలక్రియాచ" "యస్సర్వజ్ఞస్సర్వవిత్" "అపహతపాప్మా" "సత్యకామ స్సత్యసంకల్పః" "తస్మిన్ యదన్త స్తదన్వేష్టవ్యం" "తస్మిన్ కామా స్సమాహితాః" "తేజోబలైశ్వర్యమహావబోధసువీర్యశక్త్యాదిగుణైకరాశిః" "సంఖ్యాతుం నైవ శక్యంతే గుణా దోషాశ్చ శార్ఙ్గిణః, అనంత్యా త్ప్రథమో రాశి రభావాదేవ పశ్చిమః" అను నీ మొదలగు ననేకశ్రుతిస్మృతిబోధితములగు ప్రమాణములచే నీశ్వరుఁడు అపరిమితకల్యాణగుణంబుల కాకరుండని సిద్ధమగుచున్నను గుణవిహీనుఁడని వక్కాణింతురు. శైవాదులగునితరులు భిక్షువగు శివుఁ డీశ్వరతత్త్వమని నిరూపింతురు. ఇట్లు చెప్పుచు వీరందఱును తమతమవాదంబులయందు రోషంబుచేఁ బరస్పరము చేతులం జేతులఁగొట్టుకొనుచు జగడమాడుచుందురు. వీరలిట్లుచేయుటకుఁ గారణము "జాయమానం హి పురుషం యం పశ్యేన్మధుసూదనః, సాత్త్వికస్సతు విజ్ఞేయ స్సవై మోక్షార్థచింతకః" అను ప్రమాణముచే నుపలక్షితమైనట్టియు "స శ్లాఘ్య స్స గుణీ ధన్య స్స కులీన స్స బుద్ధిమాన్, స శూర స్సతు విక్రాంతో యం త్వం దేవి నిరీ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

క్షసే" "సద్యో వైగుణ్య మాయాంతి శీలాద్యాస్సకలా గుణాః, పరాఙ్ముఖీ జగద్ధాత్రి యస్య త్వం విష్ణువల్లభే" అను ప్రమాణము లచే సిద్ధమైనట్టియు నీకటాక్షప్రసారము చేఁ గలుగుసౌభాగ్యము తమజన్మపరంపరలయం దెప్పుడును కలుగకుండుటయు దానిచే తత్త్వజ్ఞానముకలుగుశక్తి నశించి అజ్ఞానాన్యథాజ్ఞానవిపరీతజ్ఞాన ములు జనించి జ్ఞానప్రసారము మందమై జడమగుటయుం నని నిశ్చయింపవలయును.

అవ. లక్ష్మీకటాక్ష ప్రసారముగలవారిసౌభాగ్యవిశేషమును చెప్పుచున్నారు.—

శ్లో.మనసి విలసతాక్ష్ణా భక్తిసిద్ధాఞ్జనేన
శ్రుతిశిరసి నిగూఢం లక్ష్మి తే వీక్షమాణాః,
నిధిమివ మహిమానం భుఞ్జతే యేఽపి ధన్యాః
నను భగవతి దైవీం సంపదం తేఽభిజాతాః. ॥ ౩౧ ॥

టీ. భగవతి = షాడ్గుణ్యపూర్ణవగు, లక్ష్మి=ఓలక్ష్మీ ! భక్తి... నేన-భక్తి=భక్తియనెడు, సిద్ధాంజనేన=సిద్ధాంజనము కలిగియుం డు, మనసి=మనస్సున, విలసతా=ఒప్పుచుండు, అక్ష్ణా=దృష్టిచేత, శ్రుతిశిరసి=వేదాంతములయందు, నిగూఢం=రహస్యముగనుండు, తే=నీయొక్క, మహిమానం=మహిమను, భక్తి... నేన - భక్తి= రచనతోఁగూడియుండు, సిద్ధాంజనేన = సిద్ధాంజనము కలిగి యుండు, విలసతా=ప్రకాశించుచుండు, అక్ష్ణా=దృష్టిచేత, శ్రుతి శిరసి- శ్రుతి=చెవులయొక్క, శిరసి=కోణములయందు, నిగూఢం=

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

మిగులగూఢమగు,నిధిమివ=నిధినివలె, వీక్షమాణాః=చూచుచున్న వారలై, యే=ఏ, ధన్యాః=ధన్యులగువారు, భుంజతే=అనుభవించు చున్నారో, తే=వారు, దైవీం=దేవసంబంధమగు, సంపదమభి= సంపదనుద్దేశించి, జాతానను=పుట్టినవారుగదా.

తా. షాడ్గుణ్య పరిపూర్ణవై యొప్పుచుండునోలక్ష్మీ ! పర్వత శిఖరాదులయందు రహస్యముగనుండు నిక్షేపంబులను పూర్వ జన్మార్జితమగు పుణ్యాకర్మ పరిపాకము చేననుభవించుటకుఁదగినసుకృత విశేషముతో జన్మమునందియుండువారు రచనావిశేషములతో నొప్పుచుండు అంజనములచే దృష్టి ప్రకాశమానమై యొప్పు చుండ నిధులం జూచి తెలిసికొని ఎవ్వరికిని దెలియకుండులాగున నావిషయమును రహస్యముగ నుంచి తామనుభవించుచుండునట్లు దైవికమగు మోక్షసంపదననుభవింప నుద్దేశింపఁబడి జాయమాన కాలమందు మీకటాక్షప్రసాదవిశేషముకలిగి యొప్పుచుండు ధన్యాత్ములగువారు నీయందు భక్తిగలిగి దానిచే మనస్సున జ్ఞాన నేత్రముద్దీపితమై వెలుఁగుచుండు వేదాంతములయందు గూఢ ములై విలసిల్లుచుండు నీమహిమావిశేషంబులంగని యనుభవింపుచు నానందించుచుందురు. "తం దుర్దర్శం గూఢ మనుప్రవిష్టం" "గుహాహితం గహ్వరేష్టం పురాణం తద్యథా హిరణ్యనిధిం నిహిత మక్షేత్రజ్ఞా ఉపర్యుపరి సంచరంతో న విందేయుః" "దైవీసంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా" అని యిది మొదలుగఁగలుగు శ్రుతిస్మృతులయందుఁ జెప్పఁబడియుండునట్లు వేదాంతబోధితమై గూఢముగనుండు నీమహిమ వెలసి...

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

వించుచుండు భక్తవరులకు మోక్షసంపద సిద్ధమైయుండుట నిశ్చయము.

అ. లక్ష్మిమహిమ వేదాన్తబోధితమగుటను చూపుచున్నారు:—

శ్లో. అస్యేశానా జగత ఇతి తే
 ధీమహే యాం సమృద్ధిం
శ్రీ శ్రీసూక్తం బహు ముఖయతే
 తాం చ శాఖానుశాఖమ్,
ఈష్టే కశ్చి జ్జగత ఇతి యః
 పౌరుషే సూక్త ఉక్తః
తం చ త్వత్కం పతి మధిజగా
 వుత్తర శ్చానువాకః. 13

టీ. హే శ్రీః=ఓలక్ష్మీ! అస్య=ఈ, జగతః=జగత్తునకు, ఈశానా=ఈశ్వరి, ఇతి=ఇట్లు, తే=నీయొక్క, యాం=ఏ, సమృద్ధిం=సమృద్ధిని, అధీమహే=అధ్యయనము చేయుచున్నామో, తాంచ=దానినిన్ని, శ్రీసూక్తం=శ్రీసూక్తము, శాఖానుశాఖం=శాఖవెంటశాఖకలుగునట్లు, బహు=అధికముగ, ముఖయతే=స్తుతించుచున్నది. పౌరుషేసూక్తే = పురుషసూక్తమున, కశ్చిత్=ఒకానొకఁడు, జగతః=జగత్తునకు, ఈష్టే=ప్రభువగుచున్నాఁడు; ఇతి=ఇట్లు, యః=ఎవఁడు, ఉక్తః=చెప్పఁబడెనో, తంచ=వానిని, ఉత్తరః - ఉత్తరపుదగు, అనువాకశ్చ = అద్భ్యస్సంభూతానువాకమున్ను, త్వత్కం=నీసంబంధమగు, పతిం=పతినిగా, అధిజగౌ=

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తా. "అస్యేశానాజగతః" (ఈజగత్తునకీశ్వరి) యనుశ్రుతిచే నధ్యయనము చేయఁబడుచుండు నీయైశ్వర్యసమృద్ధిని తదితరములగు సౌందర్యసౌకుమార్యాదిసమస్త సమృద్ధులను "హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజాం" అనునది మొదలుగఁ గలుగు వాక్యములచే శ్రీసూక్త మొకదానివెంట మఱియొకదానికి అధికముగ స్తుతించుచున్నది. పురుషసూక్తమున "పురుష ఏవేదగ్ం సర్వం, య ద్భూతం య చ్చ భవ్యం, ఉతామృతత్వ స్యేశానః" ఇత్యాదివాక్యములచేతను ఇతరోపనిషత్తులచేతను "ఒకానొకఁడు జగత్తుల నియమించుచున్నాఁ" డని చెప్పఁబడిన పురుషుని "అద్భ్య స్సంభూత" ఇత్యాద్యుత్తరానువాకమును "హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ" ఇత్యాదిశ్రుతులును నీపతిగ స్తుతించుచున్నవి. పురుషసూక్తాదులయందు "పురుషశబ్దముచే గ్రహింపఁబడి ఐశ్వర్యాదిసమృద్ధివంతుఁడుగ నిరూపింపఁ బడినవాఁడు నీపతి" యని నిన్ను వానికి నిరూపకధర్మముగ గ్రహించి నిర్ధారణముచేయఁబడె ననుట. సర్వేశ్వరుని నిరూపించుటకుఁగూడ నిన్నే యాధారముగ గ్రహించియుండుటచే నీసమృద్ధిని ప్రతిపాదించుచున్నవని తాత్పర్యము. ఇట్లు శ్రీసూక్తమును పురుషసూక్తమును నారాయణ మహోపనిషత్తులును నీమొదలగునుపనిషత్తులన్నియుం సాక్షాత్తుగను సర్వేశ్వరుద్వారముగఁ గొనియుం నీ సకలసమృద్ధుల నభివర్ణించుచున్నవి.

అ. వేదములును స్మృతీతిహాసపురాణాదులును లక్ష్మీవైభవ ప్రతిపాదకము లగుటను నిరూపించుచున్నారు.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. ఉద్బాహుస్త్వా ముపనిష దసా
వాహ నైకా నియన్త్రీం
శ్రీమద్రామాయణ మపి పరం
ప్రాణితి త్వచ్చరిత్రే,
స్మర్తారోఽస్మజ్జనని యతమే
సేతిహాసైః పురాణైః
నిన్యుర్వేదా నపిచ తతమే
త్వన్మహిమ్ని ప్రమాణమ్. 14

టీ. అస్మజ్జనని=మాతల్లీ! అసౌ-ఈ, ఉపనిషదేకా = ఉపనిషత్తుమాత్రమే, త్వాం=నిన్ను, నియన్త్రీం=ఈశ్వరినిగా, ఉద్బాహుః = ఎత్తఁబడిన చేతులుగలదై, నాహ = చెప్పలేదు, శ్రీమద్రామాయణమపి = శ్రీమద్రామాయణమును, త్వచ్చరిత్రే=నీచరిత్రమునందు, పరం = అధికముగ, ప్రాణితి = బ్రదుకుచున్నది. యతమే = ఏ, స్మర్తారః = స్మృతికర్తలుగలరో, తతమేఽపి= వారందఱును, సేతిహాసైః=ఇతిహాసములతోఁగూడిన, పురాణైః= పురాణములచే, వేదాన్=వేదములను, త్వన్మహిమ్ని=నీమహిమయందు, ప్రమాణం=ప్రమాణమగుటను, నిన్యుః=పొందించిరి.

తా. ఓ లక్ష్మీ! పైఁ జెప్పఁబడినయట్టు లుపనిషత్తులు మాత్రమే నీవు జగదీశ్వరివని చేతులెత్తి చాటి చెప్పుచుండలేదు. ఇతిహాసశ్రేష్ఠమగు శ్రీమద్రామాయణమును నీచరిత్రమును గుణములను వర్ణించుటయందే ప్రాణముఁగలిగియున్నది. "కావ్యం రామాయణం కృత్స్నం సీతాయా శ్చరితం మహత్" అనునట్లు

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

నీమహిమాతిశయవర్ణనమే ప్రధానముగ నుంచుకొని యున్న దనుట. మఱియు నోతల్లీ! వ్యాసపరాశరాదులగు స్మృతికర్తలంద ఱును మహాభారతవిష్ణుపురాణాదికమగు నితిహాస పురాణాదులచే వానికుపబృంహ్యములుగ నుండు వేదములు నీమహిమల విషయమై ప్రమాణములని చూపియున్నారు. ఇట్లు శ్రుతిస్మృతీతిహాస పురాణాదులన్నియు నీమహిమలకు ప్రమాణములై యున్నవి.

అ. ఇట్లు లక్ష్మీవైభవమునకు ప్రమాణములను నిరూపించి యిఁక వైభవమును వర్ణింతురు —

శ్లో. ఆ కుగ్రామనియామకా దపి విభో
రా సర్వనిర్వాహకా
దైశ్వర్యం య దిహోత్తరోత్తరగుణం
శ్రీరంగభర్తుః ప్రియే,
తుఙ్గం మఙ్గళ ముజ్జ్వలం గరిమవత్
పుణ్యం పునః పావనం
ధన్యం యత్త దదశ్చ వీక్షణభువః
తే పఙ్క్తిపాకావిప్రుషః. 15

టీ. శ్రీరఙ్గభర్తుః=శ్రీరంగనాథునియొక్క, ప్రియే=ప్రియు రాలవగునోలక్ష్మీ! ఇహ = ఇచ్చట, ఆకుగ్రామనియామకాత్= కుగ్రామముయొక్క అధికారియగువాఁడు మొదలుగ, సర్వ నిర్వాహకాత్=సమస్తమునకును నిర్వాహకుఁడగు, అవిభోరపి= ప్రభువగుబ్రహ్మపర్యంతమును, ఉత్తర...గుణం-ఉత్తరోత్తర=

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తరువాతితరువాతివారియందు, గుణం=రెట్టింపుకలిగిన, యత్=ఏ, ఐశ్వర్యం=ఐశ్వర్యముకలదో, తత్=అదియు, తుఙ్గం = ఎత్తైనది యు,మంగళం = మంగళమైనదియు, ఉజ్జ్వలం=ప్రకాశమాన మైనదియు, గరిమవత్=బరువుకలిగినదియు, పుణ్యం=పుణ్యకర మైనదియు, పునః = అధికముగ, పావనం=పవిత్రమైనదియు, ధన్యం=ధన్యమైనదియు, యత్ = ఏదికలదో, అదశ్చ=ఈయై శ్వర్యమును, తే=నీయొక్క, వీక్షణభువః = కటాక్షమువలనఁ గలిగిన, పంచషాః = అయిదాఱు, విప్రుషః=బిందువులు.

తా. ఓరంగనాయకీ ! కుగ్రామాధికారి యగువాఁడు మొద లుగ సర్వసృష్టికర్త యగుబ్రహ్మపర్యంతముగ నుండువారి యం దగపడుచు ఒకరియందుకంటె మఱియొకరియం దభివృద్ధమై యుండు నైశ్వర్యమునకును, లోకమున నెత్తగునవియు, మంగళ మగునవియు, ప్రకాశమాన మగునవియు, బరువైనవియు, పుణ్య కరములును, పవిత్రములును, ధన్యమైనవియు నగుచు నలరారు చుండు కులపర్వత చందనమణిమంథర యజ్ఞపుణ్యతీర్థనిధ్యాదుల యందు వానియాధిక్యమునకుఁ గారణమగు నైశ్వర్యమునకును లోకమునందలి మఱియు నితరము లగు సర్వైశ్వర్యముల కును, నీకృపాకటాక్షప్రసారమునందలి యైదాఱు బిందువు లే హేతువులైనవి.

శ్లో. ఏకో ముక్తాతపత్రప్రచలమణిఘృణా
త్కారిమాళి ర్మనుష్యో

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

దృప్యద్దన్తావళస్థో న గణయతి నతాఞ్
యత్ క్షణం క్షోణిపాలాఞ్,
య త్తస్మై తిష్ఠతే ఽన్యః కృపణ మశరణో
దర్శయఞ్ ద న్తపం క్తిం
త త్తే శ్రీరంగ రాజప్రణయిని నయనో
దఞ్చితన్యఞ్చితాభ్యామ్. 16

టీ. హే శ్రీరంగరాజప్రణయిని = రంగనాథు ప్రియురాల వగునోలక్ష్మీ! ఏకః=ఒక, మనుష్యః=మనుష్యుఁడు, దృప్య...స్థః- దృప్యత్ = మదించిన, దన్తావళ = గజమున, స్థః=ఉన్న వాఁడై, ము క్త...మౌళిః-ము క్త = ము త్తియముల, ఆతపత్ర=గొడుగున, ప్రచల=కదలుచుండు, మణి=మణులచే, ఘణాత్కారి=గణగణ లాడుచుండు, మౌళిః=కిరీటముగలవాఁడై, నతాఞ్ =నమస్కరిం చిన, క్షోణిపాలాఞ్ = రాజులను, క్షణమపి=క్షణకాలమును, నగణయతీతియత్=లెక్క చేయకుండుట యేదికలదో, అన్యః = మఱియొకఁడు, అశరణః=దిక్కులేనివాఁడై, కృపణం=దీనముగ, తిష్ఠతే=కూర్చొనియుండు, తస్మై=వానికొఱకు, ద న్తపం క్తిం-పండ్ల వరుసను, దర్శయఞ్ =చూపుచు, ఆ స్తఇతియత్ = ఉండుటనుట యేదికలదో, తత్=అది, తే=నీయొక్క, నయన...తాభ్యాం- నయన=నేత్రములయొక్క, ఉదంచితన్యంచితాభ్యాం=వ్యాకోచ సంకోచములచే, భవతి=అగుచున్నది.

తా. ఓలక్ష్మీ! యీలోకంబున నొక్కొక్కఁడు సామ్రా జ్యమునకంతటికి నధికారియై మదించియుండు ను తమమగునేను

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

గుపైఁ గూరుచుండి రత్నఖచితమగుతనకిరీటంబునకు ముత్తియ ములగొడుగునవ్రేలుచుండు రత్నములుగదలుచుఁ దగిలిధ్వనించు చుండఁ దనపాదంబులకు నమస్కరించుచుండు మహారాజులను గూడ క్షణమైనను కన్నెత్తియైనఁ జూడకుండనుండునంతటిపర మైశ్వర్యమును మఱియొకఁడు దరిద్రుఁడై యేదిక్కునుఁగానక సమ్రాట్టునకుఁ దనదీనతయంతయు నగుపడునట్లు తనపంద్లనన్నిటి నగపఱచుచు నిలిచియుండునంతటి పరమదారిద్ర్యమును క్రమ ముగ నీకన్నులు వ్యాకోచమును సంకోచమునుబొంది వారివారి యందు నీకృపాకటాక్షములు ప్రసరించుచును ప్రసరింపకయు నుండుటవలననే కలుగుచున్నవి. నీనేత్రము వికసితమై కృపా కటాక్షము లెవరియందు ప్రసరించునో వారికి మహదైశ్వర్యాది విభవములును నేత్రము ముకుళితమై కృపాకటాక్షము లెవరి యందుఁ బ్రసరింపవో వారికి పరమదారిద్ర్యాదిదైన్యములును గలుగుచుండుననుట.

శ్లో. రతి ర్మతిసరస్వతీ
    ధృతిసమృద్ధిసిద్ధిశ్రియ
స్స్వధాసఖి యతోముఖం
    చిచలిషే త్తవ భ్రూలతా,
తతోముఖ మథేన్దిరే
    బహుముఖీ మహంపూర్వికాం
విగాహ్య చ వశంవదాః
    పరివవ న్తి కూలంకషాః.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

టీ. హేసుధాసఖి=ఓయమృతసహోదరీ! ఇందిరే = లక్ష్మీ! తవ=నీయొక్క, భ్రూలతా=కనుబొమ, యతోముఖం=ఎవ్వని కభిముఖముగ, విచలిషేత్ = చలింపఁదలంపుగొనునో, తతోముఖం=వానికభిముఖముగ, రతిః=ప్రీతియు, మతి...శ్రియః-మతి = బుద్ధియు, సరస్వతీ = వాక్కును, ధృతి=స్థిరత్వమును, సమృద్ధి=పరిపూర్ణత్వమును, సిద్ధి=ఇష్టసిద్ధియు, శ్రియః = సంపదయు, అథ=అన్నియు, బహుముఖీం = అనేక తెఱఁగులుగల, అహంపూర్వికాం=నేనుముందనుటను, విగాహ్య = ప్రవేశించి, వశంవదాః = అధీనములైనవై, కూలంకషాః = సంపూర్ణములై, పరివవన్తి=ప్రసరించును.

తా. అమృతసహోదరివగునోలక్ష్మీ ! నీ కెవ్వనియందైనను దయగలుగుటకుముందు కటాక్షము ప్రసరించుచుఁ దత్పూర్వకమై భ్రూలత కదలనిచ్చగొనఁబడినంతనే వానియందు నీకృపాకటాక్షకార్యములగు సకలలోకప్రీతియు సర్వోన్నతవిజ్ఞానమును అమేయమగు వాక్శక్తియు మనస్సు మొదలగువానియందలిస్థిరతయు సర్వసమృద్ధియు ఇష్టకార్యసంసిద్ధియు సంపదయు ననునివి నేనుముందు నేనుముందనుచు నొకటికన్న నొకటి ముందుగఁ బ్రవేశించి అనేకవిధముల సంపూర్ణస్థితితో నొప్పుచుఁ బుత్రపౌత్రపారంపర్యముగ నివసించియుండును. పైఁజెప్పఁబడిన సర్వసౌభాగ్యంబులు కలుగుటకు హేతువగు నీకృపాకటాక్షము ప్రసరింపకున్నను ప్రసరించుసూచనము లగుపడినంతనె యవియన్నియు సంపూర్ణముగ వచ్చి చేరుననుట.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. సహ స్థిరపరత్రసవ్రజవిరిఞ్చనాకిఞ్చనై
రనోకహబృహస్పతి ప్రబలవిక్లబప్రక్రియమ్,
ఇదం సదసదాత్మనా నిఖలమేవ నిమ్నోన్నతం
కటాక్షతరుపేక్షయో స్తవహిలక్ష్మి తత్తాండవమ్.

టీ. హేలక్ష్మి=ఓలక్ష్మీ! స్థిర...కించనైః సహ-స్థిర = స్థావరములయొక్కయు, పరిత్రస=జంగమములయొక్కయు, వ్రజ=సమూహములతోడను, విరించన = బ్రహ్మతోడను, అకించనైః సహ=వ్యర్థునితోడను, అనోకహ...క్రియం-అనోకహ = వృక్షములును, బృహస్పతి=బ్రహ్మయునను, ప్రబల=అధికబలవంతులును, విక్లబ=బలవిహీనులును ననువారియొక్క, ప్రక్రియం=ప్రకారముకలిగిన, ఇదం=ఈ, నిఖలంఏవ=సమస్తమును, సదసదాత్మనా = మంచిచెడుఁగుల రూపమున, నిమ్నోన్నతమితియత్=హెచ్చుతగ్గులనైనదనుట యేదికలదో, తత్=అది, తవ=నీయొక్క, కటాక్ష...క్షయోః - కటాక్ష = కటాక్షములయొక్కయు, తత్ = వాని, ఉపేక్షయోః = వినివర్తనముయొక్కయు, తాండవంహి=నటనముగదా?

తా. ఓలక్ష్మీ! స్వేచ్ఛాధీనవిహారశక్తిలేని స్థావరములును అట్టిశక్తికలిగియుండు జంగమములును సర్వసమర్థుఁడగు బ్రహ్మయు సర్వాసమర్థుఁడగు వ్యర్థుఁడును అత్యల్పజ్ఞానవంతములగు వృక్షములును నత్యుత్తమమేధాసంపన్నుఁడగు బృహస్పతియు నని యిట్లు పరస్పర మధికులుగను నల్పులుగను నుండుపద్ధతిచే ఉచ్చమును నీచమును నగుస్థితినందియుండు నీజగమంతయు నిట్లుం

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

డుటకుఁ గారణము తత్తత్కర్మానుగుణమైె నీకృపాకటాక్షం బులు ప్రసరించుటయు ప్రసరింపకుండుటయునై యున్నది. ఎచ్చట నీకృపాకటాక్ష ప్రసారముకలుగునో అయ్యది సత్సృష్టి గను, ఎచ్చట నీకృపాకటాక్షప్రసారముకలుగదో అయ్యది యస త్సృష్టిగను పరిణమించునని తాత్పర్యము.

అవ. లక్ష్మీకటాక్షమహిమంబును వర్ణించి యీ సృష్టియం తయు లక్ష్మీవిలాసంబునకు సాధనమనుచున్నారు.—

శ్లో. కాలే శంసతి యోగ్యతాం చిదచితో
రన్యోన్య మాలింగతో
ర్భూతాహంకృతిబుద్ధిపంచకరణీ
స్వాన్తప్రవృత్తీన్ద్రియైః,
అండానావరణై స్సహస్ర మకరో
త్తా న్భూర్భువస్స్వేర్వ్రతః
శ్రీరంగేశ్వరదేవి తే విహృతయే
సంకల్పమానః ప్రియః. 19

టీ. శ్రీరంగేశ్వరదేవి = రంగనాథుని పట్టమహిషివగునో లక్ష్మీ! కాలే=కాలము, యోగ్యతాం=సృష్టియోగ్యతను, శంసతి= చెప్పుచున్నదైయుండఁగా, చిదచితోః=చేతనాచేతనతత్త్వములు, అన్యోన్యం=ఒకదానినొకటి, ఆలింగతోస్సతోః = కలిసికొనుచు న్నవైయుండఁగా, ప్రియః=నీప్రియుఁడగుసర్వేశ్వరుఁడు, సంక ల్పమానః=సంకల్పించుచు, భూతా...ఇంద్రియైః-భూత=పంచ భూతములతోడను, అహంకృతి = అహంకారతత్త్వముతోను

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

బుద్ధి=మహత్తత్వముతోడను, పంచకరణీ=అయిదు జ్ఞానేంద్రియములతోడను, స్వాంత=మనస్సుతోడను, ప్రవృత్తీంద్రియైః = అయిదుకర్మేంద్రియములతోడను, ఆవరణైః = ఆవరణములతోడను, భూర్ ...తతః-భూః=భూలోకమును, భువః=భువర్లోకమును, స్వర్వతః=స్వర్లోకమును కలిగిన, సహస్రం=అనంతములగు, అండాన్ = బ్రహ్మాండములను, తే=నీయొక్క, విహృతయే=విహారణముకొఱకు, అకరోత్=చేసెను.

తా. ఓలక్ష్మీ! నీప్రియుఁడగు సర్వేశ్వరుఁడు సృష్ట్యున్ముఖమగుకాలమునఁ బరస్పరము సమ్మిళితములై యుండు చిదచిత్త్వములయందు సంకల్పించి పృథివ్యప్తేజోవాయ్వాకాశంబులను పంచభూతంబులను మహత్తును అహంకారతత్వమును చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణస్పర్శంబు లనుపంచజ్ఞానేంద్రియంబులను వాక్పాణిపాదపాయూపస్థంబు లనుపంచకర్మేంద్రియంబులను మనస్సును వీనితోనిండియుండు భూర్భువస్వర్లోకంబులను వీనితోఁగూడియుండు ననంతంబులగు బ్రహ్మాండంబులను తదావరణంబులను వీనినన్నిఁటిని నీవిహారణంబునకై సృజించెను.

అ. సంసృతి చక్రబంభ్రమమాణమగు నీజీవలోకమును నీసంతోషంబున కుపకరించుచున్నదని చూపుచున్నారు.—

శ్లో. శబ్దాదీన్ విషయాన్ ప్రదర్శ్య విభవం
విస్మార్య దాస్యాత్మకం
వైష్ణవ్యా గుణమాయయాఽఽత్మనివహాన్
విష్వాన్ పూర్వః పుమాన్,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

పుంసా పణ్యవధూవిడమ్బివపుషా
ధూర్తా నివాయాసయన్
శ్రీరంగేశ్వరి కల్పతే తవ పరీ
హాసాత్మనే కేళయే. 20

టీ. హే శ్రీరంగేశ్వరి = ఓ శ్రీరంగనాయకీ! పూర్వః పుమాన్ =పురాణపురుషుఁడగురంగనాథుఁడు, శబ్దాదీన్ =శబ్దము మొదలుగాఁగలుగు, విషయాన్ = విషయములను, ప్రదర్శ్య= చూపి, దాస్యాత్మకం=దాసత్వమనెడు, విభవం = ఐశ్వర్యమును, విస్మార్య=మఱపించి,వైష్ణవ్యా=విష్ణుసంబంధమగు,గుణమాయయా =త్రిగుణమయమగు సృష్టియనెడు ప్రకృతిచేత, ఆత్మనివహాన్= జీవసమూహములను, విప్లావ్య=వంచించి, పణ్య...వపుషా-పణ్య వధూ=వేశ్యాస్త్రీని, విడంబి=అనుకరించు, వపుషా=దేహముగల, పుంసా=పురుషునిచేత, ధూర్తానివ=ధూర్తులనువలె,ఆయాసయన్ =ఆయాసపెట్టుచు, తవ=నీయొక్క, పరీహాసాత్మనే = హాస్యరస రూపమగు, కేళయే = క్రీడకొఱకు, కల్పతే = సమర్థుఁడగు చున్నాఁడు.

తా. ఓరంగనాయకీ! పురాణపురుషుండగు నీప్రియుఁడు శబ్దస్పర్శరసగంధంబులను ఇంద్రియవిషయంబున నగుపఱచి "విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయ నివేదితుం" అనియు "దాసభూతాస్స్వతస్సర్వే హ్యాత్మానః పరమాత్మనః" అనియుఁ జెప్పఁబడియుండునట్లు స్వామియగు నీశ్వరునకు వినియోగించుటకై విచిత్రమగు దేహనిర్మాణమును పొంది దాసభూతులై యున్న

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

జీవులు తమనిరుపాధికదాస్యరూపమగువైభవమును మఱచి విడిచి మోసపోయి కర్మానుగుణముగ త్రిగుణమయమగు ప్రకృతిచే బద్ధులై సంసృతింబడి తిరుగుచుండ వేశ్యారూపధారి యగు పురుషుఁడు తనరూపముచే ధూర్తులగువిటులను వంచించి లోకంబునకు హాస్యరసము నాపాదించునట్లు నీకు హాస్యరసమును గలిగించి నీ క్రీడకుఁ గారణుండగుచున్నాఁడు.

అ. ఇట్లు లీలావిభూతియంతయు నీక్రీడకొఱకని చెప్పి నిత్య విభూతియు నీక్రీడకొఱ కేర్పడినదియే యనిచెప్పుచున్నారు.—

శ్లో. యద్దూరే మనసో య దేవ తమసః
పారే య దత్యద్భుతం
యత్కాలా దపచేళిమం సురపురీ
య ద్గచ్ఛతో దుర్గతిః,
సాయుజ్యస్య య దేవ సూతి రథవా
య ద్దుర్గ్రహం మద్గిరాం
త ద్విష్ణోః పరమం పదం తవ కృతే
మాత స్సమామ్నాసిషుః. 21

టీ. హేమాతః=ఓతల్లీ! యత్=ఏది, మనసః=మనస్సునకు, దూరే=దూరమున (నుండునదియో), యత్=ఏది, తమసః=తమః ప్రకృతికమగుమండలములకు, పారఏవ=పరముననే (నుండునదియో), యత్=ఏది, అత్యద్భుతం = మిగులనాశ్చర్యావహమైనదియో, యత్=ఏది, కాలాత్=కాలమువలన, అపచేళిమం=పరి

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

పొందువారలకు, సురపురీ=దేవలోకంబులు, దుర్గతిః=నరకమో, సాయుజ్యస్య=భగవత్సాయుజ్యమునకు, యదేవ = ఏస్థానమే, సూతిః=జనకమో, అథవా=లేనిచో, మద్గిరాం=నావాక్కులకు, యత్=ఏది, దుర్గ్రహం=గ్రహింపశక్యముకానిదియో, విష్ణోః=పరవాసుదేవునియొక్క, తత్ = అట్టి, పరమం=ఉత్తమమగు, పదం=స్థానము, తవకృతే=నీనిమిత్తమై, సమామ్నాసిషుః=అభ్యాసము చేయఁబడినది.

తా. లోకమాతవగునోలక్ష్మీ ! మనస్సునకుంగూడ గోచరముగాని వైభవముగలదై రజస్తమోమయములగు ప్రకృతిమండలముల కంటె వేఱుపడి సత్వమయమై యుండునదియై అనితరసామాన్యములును నప్రాకృతములును నగుపదార్థములతో నొప్పినదగుటచే అద్భుతావహమై కాలవినాశ్యంబగు నీయేకపాద్విభూతివలెగాక కాలావినాశ్యంబై నిత్యంబై యుండునదియై తన్నుపొందువారలకు స్వర్గాదిలోకంబులు నరకతుల్యంబులుగఁ దోపింపఁజేయునంతటి యానందసమృద్ధికలిగినదియై పరమపురుషునితో సామ్యాపత్తిని కలుగఁజేయుస్థానమై వేయేల ఇట్టిదని నిరూపించుటకు వాఙ్మనస్సులకు గోచరముకాని స్వరూపరూపవిభవైశ్వర్యాదులతో నొప్పునదియై విలసిల్లుచుండు నాపరమపదమున నివాసము కొఱకును నీయనుభవముకొఱకును ఏర్పడినదని వేదములయందు విశదముగఁ జెప్పఁబడినది.

అ. నిత్యలీలావిభూతులు లక్ష్మీపరికరములనుటను మఱియొక విధముగఁ జెప్పుచున్నారు.—

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. హేలాయా మఖిలం చరాచర మిదం
భోగే విభూతిః పరా
పుణ్యా స్తే పరిచారకర్మణి సదా
పశ్యంతి యే సూరయః,
శ్రీరంగేశ్వర దేవి కేవలకృపా
నిర్వాహ్యవర్గే వయం
శేషిత్వే పరమః పుమాన్ పరికరా
హ్యేతే తవ స్వాధీనే. 22

టీ. శ్రీరంగేశ్వరదేవి = రంగనాథునిరాణీ! చరాచరం=జంగమమునుస్థావరమును నైన, ఇదం=ఈ, అఖిలం = సమస్తమును, తవ=నీయొక్క, హేలాయాం=క్రీడయందు, వినియుక్తం=వినియోగింపఁబడినది. పరా=ఉత్కృష్టమగు, విభూతిః=విభూతి, తవ=నీయొక్క, భోగే=అనుభవమున, వినియుక్తా=నియోగింపఁబడినది. యే=ఎవ్వరు,సదా=ఎల్లప్పుడును, పశ్యంతి=(మిమ్ముల)కనుచుందురో, తే=ఆ, పుణ్యాః=పుణ్యాత్ములగు, సూరయః=నిత్యసూరులు, తవ=నీయొక్క, పరిచారకర్మణి = కింకరకృత్యమున, వినియుక్తాః=నియోగింపఁబడిరి, వయం=మేము, కేవల...వర్గే-కేవల=నిరుపాధికమగు, కృపా=దయచే, నిర్వాహ్యా=నిర్వహింపఁదగినవారియొక్క,వర్గే=సమూహమున, వినియుక్తాః=నియోగింపఁబడితిమి. పరమఃపుమాన్=పరమపురుషుఁడు, తవ=నీయొక్క, శేషిత్వే=[illegible] వినియుక్తః = నియోగింపఁబడెను.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

(ఇట్లు) ఏతే=ఇవన్నియు, తవ=నీయొక్క, స్ఫారణే=ప్రకాశము నందు, పరికరాహి=సాధనములుగదా?

తా. ఓ శ్రీరంగనాయకీ! స్థావరజంగమరూపమై యలరారు చుండు నీసమస్తమగు నేకపాద్విభూతి నీక్రీడాస్థానముగను 'త్రిపాదస్యామృతం దివి' యని చెప్పఁబడిన నుత్కృష్టమగు నాపరమ పదలక్షణమగు త్రిపాద్విభూతి నీయొక్క భోగ్య భోగ స్థాన భోగోపకరణరూపంబుగను నేర్పఱుపఁబడి యున్నవి. నిన్నును నీప్రియుఁడగుసర్వేశ్వరుని ఎల్లప్పుడును దర్శించుచు ఆనందచిత్తజ్ఞానులై యొప్పుచుండు నిత్యసూరులు నీకింకరకృత్యం బునకై యేర్పఱుపఁబడియున్నారు. బుభుక్షువులుగను ముముక్షు వులుగను నుండుఅస్మదాదులమగు జీవులందఱమును నకించనుల మగుటచే నిర్హేతుకమగు నీకృపచే రక్షింపఁదగినవారివర్గమున చేర్చి యేర్పఱుపఁబడితిమి. సర్వేశ్వరుండు నీయొక్క శేషిత్వ కృత్యమునం దేర్పఱుపఁబడియున్నాఁడు. ఇట్లంతయు నీకృపాది గుణంబులు ప్రకాశించుటకును నీక్రీడాదివిహరణంబులు ప్రవర్తిం చుటకును నేర్పఱుపఁబడి యున్నవి.

అ. నిత్యవిభూతియందలి ఆయాభోగ్య విభాగంబుల నభి వర్ణించువారై మొదట వైకుంఠనగరి నభివర్ణించుచున్నారు.—

శ్లో. ఆజ్ఞానుగ్రహభీమకోమలపురీ
పాలా ఫలం భేజుషాం
యా మోధ్యేత్యపరాజితేతి విదితా
నాకంపరేణ స్థితా,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

భావై రద్భుతభోగభూమగహనై
స్సాన్ద్రా సుధాస్యన్దిభిః
శ్రీరంగేశ్వరగేహలక్ష్మి యువయో
స్తాం రాజధానీం విదుః. 23

టీ. హే శ్రీరంగ...లక్ష్మి - శ్రీరంగేశ్వర = శ్రీరంగనాథుని యొక్క, గేహ = గృహమునకు, లక్ష్మి = శోభాయమానయగు నోరంగనాయకీ! యా=ఏది, ఆజ్ఞా...పాల-ఆజ్ఞా=శాసనము చేతను, అనుగ్రహ=దయచేతను, భీమ = భయంకరులైనట్టియు, కోమల=సౌమ్యులయినట్టియు, పురీ=పట్టణముయొక్క, పాలా= రక్షకులు కలిగినదియో, యా = ఏది, భేజుషాం = భగవద్భక్తుల యొక్క, ఫలం=ఫలమైనదియో, యా = ఏది, అయోధ్యేతి= అయోధ్యయనియు, అపరాజితేతి=అపరాజితయనియు, విదితా =ప్రసిద్ధమైనదియో, యా=ఏది, నాకంపరేణ = పరమాకాశ మునకు వెలుపలగ, స్థితా=ఉండునదియో, యా=ఏది, సుధా స్యందిభిః - సుధా=అమృతమును, స్యందిభిః = కార్చునవియు, అద్భుత...గహనైః-అద్భుత = ఆశ్చర్యకరములైన, భోగ=అను భవముయొక్క, భూమ = అధిక్యముచేత, గహనైః = దట్టమైనవియు (నగు), భావైః = పదార్థములచే, సాంద్రా=నిబిడమైనదియో, తాం=అనగరమును, యువయోః = లక్ష్మీనారాయణులగుమీయిద్దఱయొక్కయు, రాజధానీం = రాజ్యప్రధాన నగరముగ, విదుః=తెలియుచున్నారు.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తా. శ్రీరంగవిమానమునకు శోభాయమానురాలవై విలసిల్లుచుండు నోరంగనాయకీ ! సకలభువనసామ్రాజ్యసమ్రాట్టులగు నీ యొక్కయు నీవిభునియొక్కయు రాజ్యమగు నిత్యలీలారూప విభూతికంతకును రాజధానియై యొప్పుచుండు అయోధ్యా నగరము నీవిభునివలెనే దుష్టులను కఠినముగ శాసించి దండించు చుండుటచే మిగులభయంకరులుగను శిష్టులనతిదయతో నాదరించుచుండుటచే మిగులసౌమ్యులుగను నగుపడుచుండు పట్టణముయొక్క ఆయావిభాగముల పాలకులచే నొప్పుచుండును. సకలతుచ్ఛకామములనువీడి భగవదనుభవమాత్రనిష్ఠులై మిమ్ముల భజించుచుండుభక్తులకు స్వరూపానురూపమగు సకలఫలముల నొసంగు నానందస్థానమై పరమపురుషార్థనిలయమై ప్రాప్యస్థానమై యొప్పునదగుటచే వారికి ఫలస్వరూపమైనదిగనుండును. "యోద్ధు మశక్యా" యనియు "పరైరజితా" యనియు నేర్పడువ్యుత్పత్తులచే నితరులు ముట్టడింప నశక్యమైనదగుట "నయోధ్య" యనియు పరులచే జయింపఁబడనిదగుట "అపరాజిత" యనియు "దేవానాంపూ రయోధ్యా" యనియు "వివేశాపరాజితా" యనియు శ్రుతులయందు సుప్రసిద్ధమై వెలయుచున్నది. "పరేణ నాకం నిహితం గుహాయాం" అను మొదలగు శ్రుతులయందు చెప్పఁబడినచొప్పున అండావరణంబుల కవల వ్యాపించియుండు పరమాకాశంబున కవల ప్రకృతి సంబంధవిరహితమైయుండును. నీవిభునకును నీకును నిత్యులకును ముక్తులకును అనుకూలములగురీతులనొప్పుచు సకలవిలక్షణములై అతిభోగ్యములై యొప్పుచుండు నానావిధములగు ప్రాసాద

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

లపరిమితములై యచ్చట నుండును. ఇట్లతివిచిత్రంబును అతి భోగ్యంబును అత్యద్భుతంబునై యొప్పుచుండు సకలభువన రాజధానియగు ఆవైకుంఠనగరము నీయనుభవమునకైయే గదా; యేర్పడినది.

అ. అయోధ్యానగరవర్ణనమునకు పిమ్మట నచ్చటియాస్థాన గృహవైభవము నభివర్ణించుచున్నారు.—

శ్లో. తస్యాం చ త్వత్కృపావ న్నిరవధిజనతా
విశ్రమార్హావకాశం
సంకీర్ణం దాస్యతృష్ణాకలితపరికరైః
పుంభి రానందనిఘ్నైః,
స్నేహా దస్థానరక్షావ్యసనిభి రభయం
శార్ఙ్గచక్రాసిముఖ్యై
రానందైకార్ణవం శ్రీ ర్భగవతి యువయో
రాస్థానరత్నమ్. 24

టీ. భగవతి = షాడ్గుణ్యయుక్తవగు, శ్రీః=ఓలక్ష్మీ! తస్యాం =ఆవైకుంఠనగరమున, యువయోః=మీయొక్క, ఆస్థానరత్నం =సభాభవనశ్రేష్ఠమును, త్వత్కృపావత్-త్వత్=మీయొక్క, కృపావత్=దయవలె, నిరవధి...కాశం-నిరవధి=అంతములేని, జనతా=జనసమూహముయొక్క, విశ్రమ=విశ్రాంతికి, అర్హ= తగిన, అవకాశం=వైశాల్యముకలిగినదిగను, దాస్య...పరికరైః- దాస్య=పరిచర్యయందలి, తృష్ణా=అపేక్షచేత, కలిత=గ్రహింపఁ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

బడిన, పరికరైః=సాధనములు కలిగినట్టియు, ఆనందనిఘ్నైః-ఆనంద=ఆనందముచేత, నిఘ్నైః=పరవశులగునట్టి, పుంభిః=పురుషులచేత (నిత్యముక్తజీవులచేత), సంకీర్ణం=వ్యాప్తమైనదిగను, అస్థాన...వ్యసనిభిః-అస్థాన=అకారణమగు,రక్షా=రక్షణయందు, వ్యసనిభిః=వ్యసనముకలిగిన, శార్ఙ్గ...ముఖ్యైః-శార్ఙ్గ=శార్ఙ్గము, చక్ర=చక్రము, అసి=ఖడ్గము, (ఇవి) ముఖ్యైః=మొదలుగా గలిగినవానిచే, అభయం = భయరహితమైనదిగను, ఆనందైకార్ణవం-ఆనంద=ఆనందమునకు, ఏకార్ణవం=ప్రధానసముద్రమైనదిగను, ఆహుః=చెప్పుదురు.

తా. షాడ్గుణ్యపరిపూర్ణురాలగు నోలక్ష్మీ! వెనుక చెప్పఁబడిన వైభవముకలిగియుండు నావైకుంఠనగరమున మీసభాభవనము నీదయ సమస్తజనులయందు వ్యాపించినదియగుటచే "ఇందరు" అని యొక్కకట్టడిలేకుండ యెట్లు సర్వజనుల కాశ్రయమైయుండునో అట్లే ఎందరు కూడినను నిర్బాధకముగ విశ్రమింపననువైయుండుననియు; మీకిద్దఱకును పరిచర్యలు చేయుటయందధికమగుతృష్ణకలిగియుండుటచే నొకరికంటెనొకరుగ ముందు పరిచర్యాసాధనముల గ్రహించివచ్చుచుండు నిత్యముక్తజీవవర్గముచే సంకులమైయుండుననియు; పరమపదమున భయలేశమైనను కలుగుట కవకాశములేకపోయినను మీయందు గలప్రేమవిశేషముచే నెల్లప్పుడు నతిజాగ్రతతో శార్ఙ్గము చక్రము ఖడ్గము మొదలగు దివ్యాయుధములన్నియు కాచియుండును కావున భయరహితమైయుండుననియు; ఇట్లన్ని విధముల నాను

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

దమై యగపడుచుండుటచే జలములకు మహాసముద్రమట్లు ఆనందమునకు ఏకస్థానమై వెలయుచుండుననియు; వేదంబులు మొదలగునవి "ప్రజాపతేస్సభాం వేశ్మ ప్రపద్యంతే" అనునిది మొదలగువాక్యములచే చెప్పుచున్నవి.

శ్లో. తత్ర స్రక్ స్పర్శగంధం స్ఫురదుపరిఫణా
రత్నరోచిర్వితానం
విస్తీర్యానంతభోగం తదుపరి నయతా
విశ్వమేకాధిపత్యమ్,
తైస్తైః కాన్తేన శాంతోదితగుణవిభవై
రర్హతా త్వామసంఖ్యై
రన్యోన్యాద్వైతనిష్ఠాఘనరసగహనాత్
దేవి బధ్నాసి భోగాత్. 25

టీ. తత్ర = ఆ ఆస్థానమంటపమున, స్రక్ ...గంధం - స్రక్=పుష్పమాలికయొక్క, స్పర్శ = స్పర్శమువంటిస్పర్శమును, గంధం = సుగంధమువంటి సుగంధముచుకలిగినట్టియు, స్ఫురత్ ...వితానం-స్ఫురత్ =ప్రకాశింపుచుండెడి, ఉపరి=పైనుండెడి, ఫణా=పడగలయొక్క, రత్న = రత్నములయొక్క, వితానం= మేలుకట్టుకలిగిన, అనంతభోగం-అనంత=శేషుని, భోగం=శరీర మును, విస్తీర్య=పఱచి, తదుపరి=దానిపై, నివిశ్య=కూరుచుండి, విశ్వం=లోకమును, ఏకాధిపత్యం=ఒకప్రభుత్వము కలుగునట్లు, నయతా=నడపుచుండు, అసంఖ్యైః=లెక్కలేని, తైస్తైః=ఆయా, శాంత...విభవైః-శాంతోదిత=శాంతోదితదశయందలి, గుణ=

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

గుణములయొక్క, విభవైః = సంపదలచేత, త్వాం = నిన్ను, అర్హతా = తగియుండుచుండు, కాంతేన=ప్రియుఁడగు శ్రీహరితో, అన్యోన్య...గహనాన్-అన్యోన్య = పరస్పరమునందలి, అద్వైతనిష్ఠా=అభిన్నమగు ఉనికిచేత, ఘన=దట్టమగు, రస=ఆనందము చేత, గహనాన్=నిబిడములగు, భోగాన్ = భోగములను, బధ్నాసి=నిర్మించుచున్నావు.

తా. ఓ శ్రీరంగనాయకీ! ఆమణిమంటపమున పూలమాలికలు పఱచినట్లు సుఖమగుస్పర్శమును శోభనమగుగంధమును కలిగి పడగలపై స్ఫురించుచుండు రత్నములకాంతి మేలుకట్టువలె నలరారుచుండ పఱపఁబడియుండు శేషునిదేహము నే శయ్యగాఁ జేసికొని దానిపై కూరుచుండి నిత్యవిభూతిరూపముగను లీలావిభూతిరూపముగను నుండు నీలోకమునంతయు ఏకచ్ఛత్రాధిపత్యముగ పరిపాలించుచు విశ్వరూపమహామాయారూపమగు శాంతోదిత యనెడిదశయందలి అసంఖ్యేయములగు నాయాగుణముల పెంపుచే నీకు తగియుండు నీకాంతునితోఁ గూడియుండి మీకిద్దఱకును ఒకరియందొకరికి ప్రతిష్ఠనందియుండు గాఢానురాగమువలన నేర్పడు అభేదదృష్టిచేఁ గలుగుదట్టమగు నానందముచే పూర్ణములయిన భోగములను వైకుంఠమునందలినిత్యులును ముక్తులును ననుభవించులాగున నేర్పఱచుచుందువు. మీరిద్దఱును పరస్పరరాగబద్ధులై శేషశయ్యపై నుండి యానందించుచుండ అద్దానిచే కలుగునానందమును నిత్యులును ముక్తులను ననుభవించుచుందు రనుట.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

అ. లక్ష్మీదేవికిఁ గలసపత్నీసౌహార్దవైభవము నభివర్ణించు చున్నారు.—

శ్లో. భోగ్యా వామపి నాన్తరీయకతయా
పుష్పాంగరాగైస్సమం
నిర్వృత్తప్రణయాతివాహనవిధౌ
నీతాః పరీవాహతామ్,
దేవి త్వామను నీళయా సహ మహీ
దేవ్య స్సహస్రం తథా
యాభి స్త్వం స్తనబాహు దృష్టిభి రివ
స్వాభిః ప్రియం శ్లాఘసే. 26

టీ. హేదేవి=ఓలక్ష్మీదేవీ ! వామపి=మీయిద్దఱును, నాంతరీయకతయా = భేదములు కాకుండులాగున, పుష్ప...సమం - పుష్ప=పుష్పములతోడను, అంగరాగైః = మైపూఁతలతోడను, సమం = సమముగ, భోగ్యాః = అనుభవింపఁదగినవారును, నిర్వృత్త...విధౌ-నిర్వృత్త=సంపూర్ణమైన, ప్రణయ=అనురాగముయొక్క, అతివాహన=వెడల్చుటయనియెడు, విధౌ=వ్యాపారమున, పరీవాహతాం=కలుజులగుటను, నీతాః=పొందింపఁబడినవారును, త్వం=నీవు, స్వాభిః=నీసంబంధములగు, స్తన...దృష్టిభిరివ- స్తన=స్తనములచేతను, బాహు=బాహువులచేతను, దృష్టిభిరివ = చూపులచేతనువలె, యాభిః = ఎవరిచే, ప్రియం = ప్రియుని, శ్లాఘసే=సంతసింపఁజేతువో, తాః=అట్టి, సహస్రం= ఆనేకులగు, దేవ్యః=మహిషులు, నీళయాసహ = నీళాదేవితోఁ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

గూడ, మహీయథాతథా = భూదేవివలె, త్వామను = నిన్నను సరించి, వర్తంతే=ఉండుచుందురు.

తా. సకలభోగ్యస్వరూపులై వెలయుచుండు నీకును నీప్రియునకును పుష్పములు చందనమున్నగు మైపూఁతలు మొదలగునవి ఏకకాలమున నుపయోగింపఁబడినను పరస్పరవిరుద్ధములై బాధను కలుగఁజేయకుండులాగున పరస్పరబాధకులు కాకనే అనుభవయోగ్యలుగ నుండువారును జలపూర్ణంబులగు చెరువులకు మరుగొమ్ములు అధికజలములను వెడలించి స్వాస్థ్యమునొసంగునట్లు అత్యనురాగయుక్తులగు మీయనురాగమున కొంతభాగమును గ్రహించి మీకు విశ్రాంతినొసంగువారును అగుదేవేరులు భూనీళాదేవులవలె నిన్ననుసరించియుండువారనేకులు గలరు. నీవు నీదృష్టులు మొదలగువానిచేవలె నాదేవేరులచే నీప్రియుని సంతసింపఁ జేతువు.

అ. పరిచారకవైభవమును చెప్పుచున్నారు —

శ్లో. తే సాధ్యాస్సంతి దేవా జనని గుణవపు
ర్వేషవృత్తస్వరూపై
ర్భోగై ర్వా నిర్విశేషాస్సవయస ఇవ యే
నిత్యనిర్దోష గంధాః,
హే శ్రీః శ్రీరంగభర్తు స్తవ చ పదపరి
చారవృత్త్యై సదాఽపి

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ప్రేమప్రద్రాణభావావిలహృదయహఠా
త్కారకైఙ్కర్యభోగాః. 27

టీ. హేజనని=ఓతల్లీ! శ్రీః = లక్ష్మీ! గుణ...స్వరూపైః-గుణ=అపహతపాప్మత్వము మొదలగు గుణముల చేతను, వపుః=శరీరముల చేతను, వేష=వేషముల చేతను, వృత్త=వ్యాపారముల చేతను, స్వరూపైః=జ్ఞానానందామలత్వాద్యాత్మస్వరూపముల చేతను, భోగైర్వా=అనుభవముల చేతను, సవయసఇవ=స్నేహితుల వలె, నిర్విశేషాః=భేదములేని, నిత్య...గంధాః-నిత్య = ఎల్లప్పుడును, నిర్దోషగంధాః=దోషలేశములేని, సాధ్యాః=సాధ్యులనియెడు, దేవాః=ప్రకాశమానులగు, యే=ఎవరు, సంతి=కలరో, తే=ఆనిత్యసూరులు, శ్రీరంగభర్తుః = రంగనాథునియొక్కయు, తవచ = నీయొక్కయు, పద...వృత్త్యై-పద = శ్రీపాదముల యందలి, పరీచార=పరిచర్యయనియెడు, వృత్త్యై=వ్యాపారము కొఱకు, సదాఽపి = ఎల్లపుడును, ప్రేమ...భోగాః - ప్రేమ=ప్రీతిచే, ప్రద్రాణ=కఱఁగిన, భావ = భావముచే, ఆవిల=కలుషమైన, హృదయ = మనసుచే, హఠాత్కార=శీఘ్రాచరణము కలిగిన, కైంకర్య=పరిచర్యయే, భోగాః = సుఖముగ గలవారై (యుందురు).

తా. ఓ తల్లీ! అచ్చట వైకుంఠనగరంబున మీకు పరిచర్యల నాచరించువారలు సాధ్యులని పిలువఁబడు నిత్యసూరులు కలరు. వారలందరును భూతభవిష్యద్వర్తమానరూప త్రికాలములయం దును సంసారసంబంధము కలుగనివారగుటచే లేశమేనియుం దోష

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ములేనివారుగను జ్ఞానశక్త్యాదిగుణములును సౌకుమార్యాదులచే నొప్పుశరీరములును శంఖచక్రాదుల ధరించియుండు వేషంబులును ఆజ్ఞానుగ్రహాదివ్యాపారంబులును, జ్ఞానానందామలత్వాది ఆత్మ స్వరూపంబులును దివ్యవిభూతియొక్కయు సర్వేశ్వరునియొక్కయు అనుభవములును సమానముగ కలిగియుండి పరస్పర మింతయు భేదములేక స్నేహితులవలె నొప్పుచు ప్రకాశమానులై యలరారుచుందురు. మరియు మీకిద్దఱకును పరిచర్యలనాచరించుట యందలి యత్యధికమగు ప్రీతిచే భావము ద్రవించి కలుషమైనహృదయము కైంకర్యమునకు త్వరపఱచు నిట్టివృత్తియే తమకు సుఖదాయక మనుభావముతో నుందురు.

శ్లో. స్వరూపం స్వాతంత్ర్యం భగవత ఇదం చంద్రవదనే
త్వదాశ్లేషోత్కర్షాద్భవతి ఖలు నిష్కర్షసమయే,
త్వమాసీర్మాతః శ్రీః కమితురిదమిత్థం త్వవిభవ
స్తద న్తర్భావాత్త్వాం న పృథగభిధత్తే శ్రుతిరపి.

టీ. చంద్రవదనే= చంద్రునివంటిముఖముకలిగిన ఓలక్ష్మీ! నిష్కర్ష సమయే=నిర్ణయకాలమునందు, భగవతః = సర్వేశ్వరుని యొక్క, ఇదం=ఈ, స్వరూపం=స్వరూపమును, స్వాతంత్ర్యం =నిరంకుశస్వాతంత్ర్యమును, త్వద్ ... ఉత్కర్షాత్ - త్వత్ = నీయొక్క, ఆశ్లేష=యోగముయొక్క,ఉత్కర్షాత్ =ఆధిక్యము వలన, భవతిఖలు=అగుచున్నదిగదా? హేమాతః=ఓతల్లీ! శ్రీః= లక్ష్మీ! కమితుః=ప్రియునియొక్క, ఇద ... విభవః-ఇదంత్వ = ఇదియగుటయనునట్టియు, ఇత్థంత్వ = ఇట్టిదగుటయనునట్టియు,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

విభవ=ఐశ్వర్యము, త్వం=నీవు, అసీః=అయితివి, తదన్తర్భావాత్-తత్=ఆయీశ్వరునియందును, అంతర్భావాత్=చేరియుండుట వలన, శ్రుతి రపి=శ్రుతియును, త్వాం=నిన్ను, పృథక్=వేఱుగ, నాభిధత్తే=చెప్పుచుండలేదు.

తా. సర్వేశ్వరుని నిర్ణయించుసమయములయందు భగవంతుని కేర్పడియుండెడు సర్వేశ్వరత్వరూపమగు స్వరూపమును నిరంకుశమగు స్వాతంత్ర్యమును నీయొక్క నిత్యబంధమువలననె కలుగుచున్నది. ఓలక్ష్మీ! తల్లీ! అది యెట్లనియెదవేని? సర్వేశ్వరుని స్వరూపమును నిర్ణయించుచు అగ్నీంద్రబ్రహ్మాదిపదములచే క్రమక్రమముగఁ జెప్పికొనుచువచ్చి చివరకు సర్వవ్యాపకమగు నారాయణపదమునకు వాచ్యుఁడగువాఁడు సర్వేశ్వరుఁడని నిర్ణయించి ఆట్టిశబ్దమునకు వాచ్యుఁడెవఁడన''హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ'' ఇత్యాదివాక్యములచే నీసంబంధముచే సర్వేశ్వరుని సర్వేశ్వరత్వమును స్థిరపరచుటచేభగవంతుఁ డీతఁడనునిర్ణయముచే కలుగు ''నిదంత్వవైభవము'' నీవయితివి. ఇట్లే ఏభగవతియొక్క రెండుమూఁడు కటాక్షబిందువులు ప్రసరించుటచే బ్రహ్మాదులకు బ్రహ్మత్వాదులు కలిగినవో యట్టి లక్ష్మియొక్క భర్తయని సర్వేశ్వరుని యీశ్వరధర్మంబులకును నీవ నిరూపకురాలవైతివి. ఇట్లు సర్వేశ్వరుని ఇదంత్వ ఇత్థంత్వ ధర్మములకు నిరూపకురాలవై భగవదంతర్భూతవగుటచే భంగవంతునికంటె భిన్నముగ నిన్ను శ్రుతి చెప్పుటలేదు.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. తవ స్పర్శా దీశం స్పృశతి కమలే మంగళపదం
తవేదం నోపాధే రుపనిపతితం శ్రీ రసి యతః,
ప్రసూనం పుష్యన్తీమపి పరిమళర్ధిం జిగదిషుః
న చైవం త్వా దేవం స్వదత ఇతి కశ్చిత్కవయతే.

టీ. హేకమలే=ఓలక్ష్మీ! తవ=నీయొక్క, స్పర్శాత్=సంబంధమువలన, ఈశం=సర్వేశ్వరుని, మంగళపదం = మంగళశబ్దము, స్పృశతి=తాఁకుచున్నది, ఇదం = ఈ మంగళపదము, తవ = నీకు, ఉపాధేః=ఉపాధివలన, ఉపనిపతితం=ఏర్పడినది, న = కాదు, యతః=ఎందువలన, త్వం=నీవు, శ్రీః=శ్రీవి, అసి=అయితివో, ప్రసూనం=పూవును, పుష్యంతీం = పోషించెడి, పరిమలర్ధిం-పరిమల=పరిమలముయొక్క, ఋద్ధిం=సమృద్ధిని, జిగదిషుః =చెప్పఁదలఁచిన, కశ్చిత్ అపి=ఒకఁడును, ఏవంత్వాత్ = ఇట్లు అగుటవలన, ఏవం=ఇట్లు, స్వదతే=రుచించుచున్నది, ఇతి=అని, న కవయతేచ=వర్ణింపఁడుగదా!

తా. ఓలక్ష్మీ! 'మంగళం భగవాన్ విష్ణు ర్మంగళం మధుసూదనః' 'పవిత్రాణాం పవిత్రంయో మంగళానాంచ మంగళం' అనునివి మొదలగువానిచే సర్వేశ్వరున కుపయోగింపఁబడు మంగళ దము నీయొక్క నిత్యసంబంధమువలననే యేర్పడుచున్నది. నీ కీమంగళపదము స్వతస్సిద్ధముగ నేర్పడినదేగాని అన్యసంబంధము వలన నేర్పడినది కాదు. నీవు శ్రీవి గదా; మంగళాలయ యగు దానికి మంగళత్వసిద్ధి కన్యసంబంధ మవసరము కాదనుట ఎట్లన? పుష్పమునకు ఆధిక్యమును కలిగించుపరిమళమును వర్ణింపఁదలంచు

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

నాతఁడు ఇట్లగుటవలన నిది పరిమళమని దానిస్వాద్యతను గుఱించి హేతువర్ణనముచేయ నావశ్యక ముండదు. అట్లే సీమాంగళ్యమునుగుఱించియుం నని తెలియఁదగినది.

శ్లో. అపాంగా భూయాంసో
యదుపరి పరం బ్రహ్మ త దభూ
దమీ యత్ర ద్విత్రా
స్స చ శతమఖాది స్తదధ రాత్,
అతశ్శ్రీ రామ్నాయ స్తముభయ
ముశం స్త్వాం ప్రణిజగౌ
ప్రశస్తి స్సా రాజ్ఞో
యదపి చ పురీకోశకథనమ్. 30

టీ. హేశ్రీః=ఓలక్ష్మీ! భూయాంసః=అధికములగు, తవ=నీయొక్క, అపాంగాః = కటాక్షములు, యదుపరి = దేనిపై, (ప్రసృతాః=ప్రసరించినవో), తత్=అది, పరం బ్రహ్మ = పరబ్రహ్మ, అభూత్=అయ్యెను. అమీ=ఇవి,ద్విత్రాః=రెండుమూఁడు, యత్ర=ఎచ్చట, (ప్రసృతాః=ప్రసరించినవో), సచ=అదియు, శతమఖాదిః=ఇంద్రాదికమై,తదధరాత్=అపరబ్రహ్మకుక్రిందిదిగ, అభూత్=ఆయెను. అతః=కావున, తదుభయం = ఆరెంటిని, ఉశన్=వివరించుచున్న, ఆమ్నాయః=వేదము, త్వాం=నిన్ను, ప్రణిజగౌ=ఉపవర్ణించెను. పురీ...కథనంఇతియత్-పురీ=నగరముయొక్కయు, కోశ=ధనసంచయముయొక్కయుం,కథనమి

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

యత్=చెప్పుటయేదికలదో, సా=అది, రాజ్ఞః = రాజుయొక్క, ప్రశస్తిః=ప్రసిద్ధి, భవతి=అగుచున్నది.

తా. ఓలక్ష్మీ! నీకటాక్షపాతంబు లధికముగ నెవనియందుఁ బ్రసరించునో యాతఁడు పరబ్రహ్మయగును. ఒకటిరెండుకటాక్షములు ప్రసరించిన నట్టివారు రుద్రేంద్రాదులగుదురు. ఇట్లు పరబ్రహ్మ మొదలు వానికిక్రిందియంతరములయందుండు రుద్రేంద్రాదులవారియొక్క ఆయాయైశ్వర్యమును వైభవమును తద్భేదములును నీకటాక్షప్రసారమువలనను దానియందలి హెచ్చుతగ్గులవలనను ఏర్పడినవిగ నున్నవి. అట్లగుటవలన వేదము పరబ్రహ్మను క్రిందియంతరము నందియుండు రుద్రేంద్రాదులను అభివర్ణించుటయెల్ల నీవైభవము నభివర్ణించుటయే. ఒకరాజుయొక్క పురవైభవమును ధనాగారాతిశయమును మొదలగువానిని రక్షించుటయెల్ల సుపరిపాలకుఁడగునారాజు నుపవర్ణించుటయే యగునట్లు నీవలన నైశ్వర్యమునందియుండువారలవర్ణించుట నిన్నభివర్ణించుటయే.

శ్లో. స్వతః శ్రీః త్వం విష్ణో
స్త్వ మసి తత ఏవైష భగవాన్
త్వదాయత్తర్ధిత్వే౽
ప్యభవ దపరాధీనవిభవః,
స్వయా దీప్త్యా రత్నం
భవ దపి మహార్ఘం న విగుణం

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

న కుంఠస్వాతన్త్ర్యం
భవతి చ న చాన్యాహితగుణమ్. 31

టీ. హే శ్రీః=ఓలక్ష్మీ! త్వం=నీవు, స్వతః = స్వయముగనే, విష్ణోః=నారాయణుని యొక్క, స్వం=స్వంతము (అధీనమగుదాన వు), అసి=అగుచున్నావు. తత ఏవ=అందువలననే, ఏషః=ఈ, భగవాన్=సర్వేశ్వరుఁడు, త్వద్ ... బుద్ధిర్వేఽపి-త్వత్=నీకు, ఆయత్త =అధీనమగు, బుద్ధిర్వే?=సంపదగలవాఁడైనను, అపరాధీనవిభవః-అపరాధీన=అన్యాధీనము కాని, విభవః=ఐశ్వర్యము కలవాఁడు, అభవత్=ఆయెను. రత్నం=వజ్రము, స్వయా=తనసంబంధమగు, దీప్త్యా=కాంతిచే, మహార్ఘ్యం=మిక్కిలి వెలగలది, భవదపి=అగుచున్నను, విగుణం=గుణహీనము, న భవతి=కాదు, కుంఠస్వాతన్త్ర్యం-కుంఠ=అణఁగిన, స్వాతంత్ర్యం=స్వతంత్రతకలది, న=కాదు, అన్యాహితగుణం-అన్య=ఇతరులవలన, ఆహిత=సంపాదింపఁబడిన, గుణం=గుణముకలిగినదియు, న భవతి=కాదు.

తా. ఓలక్ష్మీ! "స్వత్వ మాత్మని సంజాతం స్వామిత్వం బ్రహ్మణి స్థితం" అనునది మొదలగు ప్రమాణములయందు చెప్పఁబడియుండు తెఱఁగున స్వభావమువలననే సర్వేశ్వరుని సొంతమై ఆయన కధీనురాలవై యున్నావు. అట్లగుటచేతనే సర్వేశ్వరునకు కలిగియుండు వైభవమంతయు నీవలననే కలిగినను పరులవలన వైభవమేర్పడినవారికి కలుగు వైగుణ్యము స్వాతంత్ర్యాభావము, అన్యాహితగుణత్వము, మొదలగునవి ఆయన కేర్పడవు, స్వాభావికముగ సొంతమైయుంచు నొకదానివలన సొంతముగలదాని కొక

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

యతిశయము కలుగునేని దానివలన పైదోషములు కలుగవు. లోకమున రత్నమునకు కాంతి సొంతమైనదిగ నున్నది. రత్నమునకు కలుగునాధిక్యము కాంతివలననే యేర్పడును. అయినను రత్నముకాంతివలన దీనికి గుణ మేర్పడినదేగాని స్వయముగా గుణముకలది కాదని కాని; దీనియాధిక్యమున దీనిస్వాతంత్ర్యము లేదని కాని; ఇతరులవలన దీనికాధిక్యము కలిగినదనిగాని చెప్పఁబడుచుండ లేదు. తనకు స్వభావమువలననే సొంతమైయుండు దానివలన నాధిక్యము కలిగినను తనదిగనె యెంచఁబడును, అట్లె ఈశ్వరుని వైభవమును నని తాత్పర్యము.

అ. ఇట్లు లక్ష్మీస్వరూపము నభివర్ణించి స్వరూపదేవాగుణముల వర్ణించువారై ప్రథమమున శ్రీశ్రియఃపతుల కిద్దఱకును సాధారణములై యుండువానిని వర్ణించుచున్నారు.—

శ్లో. ప్రశకనబలజ్యోతిర్జ్ఞానైశ్వరీవిజయప్రథా
ప్రణతవరణప్రేమ క్షేమంకరత్వపురస్సరాః,
అపి పరిమళః కాన్తి ర్లావణ్యమర్చి రితీన్దిరే
తవ భగవత శ్చైతే సాధారణా గుణరాశయః.

టీ. హేఇన్దిరే=ఓలక్ష్మీ! ప్రశకన...పురస్సరాః-ప్రశకన=శక్తియు, బల=బలమును, జ్యోతిః=తేజస్సును, జ్ఞాన=జ్ఞానమును, ఐశ్వరీ=ఐశ్వర్యమును, విజయప్రథా=వీర్యప్రశస్తియు, ప్రణత=భక్తులయొక్క, వరణ = స్వీకరించుటయు, ప్రేమ = ప్రీతియు, క్షేమంకరత్వ=హితము నాచరించుటయు, పురస్సరాః=మొదలగు

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

గాఁగలిగినవియుఁ, పరిమళః=సుగంధమును, కాంతిః=శోభయుఁ, లావణ్యం=మెఱుఁగును, అర్చిః=ప్రకాశమును, ఇతి=అను, ఏతే= ఈ, గుణరాశయః=గుణసమూహములు, తవ=నీకును, భగవతశ్చ =సర్వేశ్వరునకును, సాధారణాః=సామాన్యములగునవి.

తా. పరమైశ్వర్యప్రదాయినివగు నో లక్ష్మీ! అఘటితఘటన మునకు కావలయుఁసామర్థ్యమును, సర్వలోకభరణమున కావశ్యకమగుబలమును, పరాభిభవయోగ్య మగుతేజస్సును, సర్వసాక్షాత్కారమునకు వలయుజ్ఞానమును, సర్వనియమనమున కైశ్వర్యమును, విరోధినిరసనమునకు వీర్యమును అను ప్రశస్తగుణములును, భక్తులను స్వీకరించుటయుఁ భక్తులయందలి ప్రేమయుఁ వారికి హితము నాచరించుటయుఁ ననునివి మున్నుగాఁగలిగిన దివ్యాత్మస్వరూపగుణములును సుగంధము, శోభ, లావణ్యము, ప్రకాశము మొదలగు దివ్యవిగ్రహగుణములును నీకును నీవిభునకును సమానములై యుండును.

శ్లో.అన్యేఽపి యౌవనముఖా యువయోస్సమానాః
శ్రీరంగమంగళవిజృంభణవైజయన్తి,
తస్మిం స్తవ త్వయి చ తస్య పరస్పరేణ
సంస్తీర్య దర్పణ ఇవ ప్రచురం స్వదన్తే. 33

టీ. శ్రీరంగ...వైజయన్తి-శ్రీరంగ = శ్రీరంగమునందలి, మంగళ = వైభవములయొక్క, విజృంభణ = వెంపొందించుట యందలి, వైజయంతి=ధ్వజమవగు నో లక్ష్మీ! యువయోః=మీ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

యిద్దఱకును, సమానాః=సమానములగు, యౌవనముఖాః=యౌవనము మున్నగాఁగల,అన్యేఽపి=ఇతరగుణములును, తవ=నీసంబంధమైనవి, తస్మిన్=వానియందును, తస్య=వాని సంబంధమగునవి, త్వయిచ=నీయందును, దర్పణఇవ=అద్దమునందువలె, పరస్పరేణ=ఒకరొకరిచే, సంస్తీర్య = వ్యాపింపఁజేసి, ప్రచురం=అధికముగ, స్వదన్తే=రుచించుచున్నవి.

తా. ఉత్సవంబులఁ గేతువువలె శ్రీరంగపురవైభవమును పెంపొందించునో లక్ష్మీ! యౌవనము సౌందర్యము మొదలుగాగల మీయిద్దఱకును సమానములైయుండు పై శ్లోకమున చెప్పఁబడినవియుం నితరములైనవియుం నగు గుణములన్నియుం నీగుణములు నీవిభునియందును నీవిభునిగుణములు నీయందును ప్రతిఫలించి మిగుల రుచ్యములై వెలయుచుండును. ఈగుణములన్నియు మీ యిద్దఱియందును సమానములై యుండుటచే నీగుణములు నీవిభునివిగను నీవిభునిగుణములు నీయవిగను మీచే భావింపఁబడుచు మిగుల రుచ్యము లగుచున్న వనుట. తమ యుత్తమగుణములకంటె తమప్రియుల యుత్తమగుణములు స్వాద్యములుగదా!

అ. అట్లు శ్రీశ్రియఃపతులకు అభేదము కలిగియుండిన నిత్యముక్తులకు భేదజ్ఞాన మెట్లుకలుగునని శంకించి వారియొక్క స్వరూపములయందలి భేదమును చూపుచున్నారు.—

శ్లో. యువత్వాదౌ తుల్యే౽
ప్యపరవశతా శత్రుశమన

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

స్థిరత్వాదీన్ కృత్వా
భగవతి గుణాన్ పుంస్త్వసులభాన్,
త్వయి స్త్రీత్వైకాంతాన్
మ్రదిమపతిపారార్థ్యకరుణా
క్షమాదీన్వా భోక్తుం
భవతి యువయోరాత్మని భిదా. 34

టీ. యువత్వాదౌ=యౌవనము మొదలగునది, తుల్యేఽపి = సమానమైనను, పుంస్త్వసులభాన్-పుంస్త్వ=పురుషధర్మమునకు, సులభాన్ = సులభములగు, అపరవశతా...స్థిరత్వాదీన్-అపరవశతా=ఇతరులకు వశము కాకుండుట, శత్రు=విరోధులయొక్క, శమన=నివర్తనము, స్థిరత్వ=చలింపకుండుట, ఆదీన్=మున్నగాఁ గలిగిన, భగవతి=భగవంతునియందలి, గుణాన్ కృత్వా = గుణములనుబట్టియు, స్త్రీత్వైకాంతాన్-స్త్రీత్వ = స్త్రీధర్మమునకు, ఏకాంతాన్ = ప్రధానములగు, మ్రదిమ...క్షమాదీన్వా-మ్రదిమ=మృదుత్వమును, పతిపారార్థ్య = పతిపరతంత్రవగుటయు, కరుణా=దయయు, క్షమ=ఓర్పును, ఆదీన్ = మొదలుగాఁగలిగిన, త్వయి = నీయందలి, గుణాన్వా కృత్వా = గుణములనుబట్టియు, యువయోః=మీయిద్దఱకును, ఆత్మని=స్వరూపమున, భిదా=భేదము, భవతి=అగుచున్నది.

తా. ఓలక్ష్మీ! యౌవనము సౌందర్యము జ్ఞానశక్త్యాదులు మున్నగు గుణములన్నియు మీయిద్దఱియందును సమానములై యున్నను ఒకరి యధీనమున నుండక స్వతంత్రులుగనుండుట

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

విరోధులఁ దునుమాడుట భయాదికారణము కలిగియున్నను చలింపకుండుట అను నీమొదలగు పురుషులయందుమాత్ర ముండుగుణములు భగవంతునియం దగపడుచుండుటయుం స్త్రీలకుమాత్రము ధర్మములైయుండు మార్దవము పత్యధీనత కరుణ ఓర్పు మున్నగు గుణములు నీయందుండుటయుఁ గని నిత్యులును ముక్తులును మీభేదమును గుర్తించి మిమ్ముల ననుభవించుచుందురు. క్షమాదులు భగవంతునియందునుగూడ నుండునవేయైనను అవి స్వాతంత్ర్యాదిమిశ్రములనియుం లక్ష్మీయం దుండునవి కేవలములనియు వానికి భేదము నెఱుగునది. ఇట్లు భక్తులు స్వరూప గుణభేదమునుబట్టి మిమ్ము నెఱుంగుచుందురని తాత్పర్యము.

శ్లో. ఘనకనకద్యుతీ యువదశా మపి ముగ్ధదశాం
యువతరుణత్వయో రుచిత మాభరణాది పరమ్,
ధ్రువ మసమానవేశవినివేశి విభజ్య హరా
త్వయి చ కుశేశయోదరవిహారిణి నిర్విశసి. 35

టీ. కుశేశయోదరవిహారిణి - కుశేశయ = పద్మముయొక్క, ఉదర=గర్భమున, విహారిణి=విహరించెడు లక్ష్మీ! ఘనకనకద్యుతీ- ఘన = మేఘముయొక్కయు, కనక = బంగరుయొక్కయు, ద్యుతీ=కాంతులవంటి కాంతులను, యువదశాం=యౌవనమును, ముగ్ధదశామపి = మౌగ్ధ్యమును, యువతరుణత్వయోః=యౌవన తారుణ్యములకు, ఉచితం=తగిన, అసమానదేశవినివేశి = భిన్న

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ప్రదేశములయం దునికికలిగిన, పరం = ఉత్కృష్టమైన, ఆభర ణాది = ఆభరణములు మొదలగువానిని, హరౌ = సర్వేశ్వరుని యందును, త్వయిచ=నీయందును, విభజ్య=విభజించి, నిర్విశసి= అనుభవించుచుందువు, ధ్రువం=నిశ్చయము.

తా. కమలాలయవగు నోలక్ష్మీ! నీలమేఘమువంటి దేహ కాంతియు, యౌవనమును ఆయౌవనమున ఉచితమై భిన్నభిన్న స్థలములయం దమర్పఁబడి ఉత్కర్షకలిగి యొప్పుచుండెడు ఆభరణములు మీసములు పీతాంబరము ఊర్ధ్వపుండ్రములు ఆయుధములు మున్నగునవియు. నీవిభుండగు శ్రీమన్నారా యణునియందును బంగరువంటి దేహకాంతియు తారుణ్యమును దానికుచితమై ఆయాస్థలములయం దుంచఁబడి ఉత్కృష్టమై యొప్పెడు స్తనములు వసనములు అంజనము పసుపు మకరికా పత్రములు మున్నగునవి నీయందును విభజించి యిట్టి రూప భేదముచే మిమ్ముల ననుభవించుచుందువు, నిశ్చయము.

శ్లో. అంగం తే మృదుశీతముగ్ధమధురో
దారైర్గుణై ర్గుంభతః
క్షీరాబ్ధేః కిమ్ముజీషతా ముపగతా
మన్యే మహార్ఘా స్తతః,
ఇన్దుః కల్పలతా సుధా మధుముఖా
ఇత్యావిలాం వర్ణనాం
శ్రీరంగేశ్వరి కాన్తకృత్రిమకథం
దివ్యం వపు ర్మార్హతి.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

టీ. హే శ్రీరంగేశ్వరి = ఓ శ్రీరంగనాయకీ! మృదు... ఉదాత్తైః-మృదు=మార్దవము, శీత=చల్లదనము, ముగ్ధ = సౌంద ర్యము, మధుర=మాధుర్యము, ఉదార = ఔదార్యము (నను), గుణైః=గుణములతో, తే=నీయొక్క, అంగం=అవయవములను, గుంభతః=కూర్చెడు, క్షీరాబ్ధేః=పాలసముద్రమువలన, ఇందుః= చంద్రుఁడును, కల్పలతా=కల్పలతయు, సుధా=అమృతమును, మధుముఖాః=సుర మొదలగునవియు, ఋజీషతాం=నిస్సారము లగుటను, ఉపగతాః=పొందింపఁబడినవి, తతః = అందువలననే, మహార్ఘాఃఇతి=మిగుల వెలగలవని, మన్యే = తలఁచుచున్నాను, ఇతి=ఇట్లు, ఆవిలాం = కలుషమగు, వర్ణనాం = వర్ణనమును, శాంత...కథం-శాంత = నశించిన, కృత్రిమ = కృత్రిమమని యెడు, కథం=ప్రశంసకలిగిన, దివ్యం=అప్రాకృతమగు, వపుః = దేహము, నార్హతి=తగదు.

తా. ఓరంగనాయకీ ! నీదేహము అప్రాకృతమును స్వతస్సిద్ధ మును నగుటచే క్రియచే నేర్పడిన దనుప్రశంసకుఁగూడ నవ కాశనులేనిది. అట్టి నీదేహమును మార్దవము శైత్యము సౌంద ర్యము మాధుర్యము మొదలగుగుణములతోఁ గూర్పఁదలఁచి నీ తండ్రియగు సముద్రుఁడు, చంద్రుఁడు కల్పలత అమృతము సుర మొదలగు పదార్థములనుండి సారమగుభాగము నెత్తుకొనుటచే నవి నిస్సారములైనవి. అట్లు నీదేహనిర్మాణమునకు వలయు సారపదార్థమును కలిగియుండుటచేతనే యవి వెల పొడవైన

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

విగ చెప్పఁబడుచున్నవి. అని కృత్రిమమగుటను సూచించు నిట్టి వర్ణనములచే వర్ణించుట యెంతయు తగనిది.

ప్రణమదనువిధిత్సావాసనానమ్రమగ్రే
ప్రణయిపరిచిచీషాకుంచితం పార్శ్వకేన,
కనకనికషచంచచ్చంపకస్రక్సమాన
ప్రవరమిదముదారం వర్ష్మ వాచామభూమిః.

టీ. (హే శ్రీః = ఓలక్ష్మీ !), అగ్రే = శిరస్సునందు, ప్రణమత్ ...నమ్రం-ప్రణమత్=భక్తులయొక్క, అనువిధిత్సా = అనుసరింపవలయు ననుతలంపుయొక్క, వాసనా=అభ్యాసముచే, నమ్రం = వంగినదియు, పార్శ్వకేన = పార్శ్వభాగముచేత, ప్రణయి...కుంచితం - ప్రణయి = ప్రియునియొక్క, పరిచిచీషా = పరిచయమునందలి యిచ్ఛచే, కుంచితం = ముడవఁబడినదియు, కనక...ప్రవరం-కనక = బంగరుయొక్క, నికష = బఱిగీటుతోను, చంచత్ = ఒప్పుచుండెడు, చంపకస్రక్ = సంపెంగపూలదండతోడను, సమాన = సమానమగు, ప్రవరం = గోత్రముకలిగినదియు, ఉదారం = ఉదారమగు, ఇదం = ఈ, (తే = నీయొక్క), వర్ష్మ = విగ్రహము, వాచాం = మాటలకు, అభూమిః=స్థానముకానిది.

తా. ఓలక్ష్మీ! భక్తులసేవలను గ్రహించి వారియభీష్టముల నొసంగుట కలవాటుపడినదగుటచే భక్తాభీష్టప్రదాన సమయమందలి స్థితియొక్కయలవాటుచే కొంచెము వంగినశిరస్సు

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తోడను ప్రియుని పరిచయమునందలి కోరికచే భయభక్తులచే సంకోచింపఁజేయఁబడిన పార్శ్వభాగముతోడను నొప్పుచు బంగరురేఖవలెను సంపెంగదండవలెను ప్రకాశమానముగను మనోహరముగను నలరారుచు ఉదారమైయుండు నీదివ్య మంగళవిగ్రహము ఇట్టిదని వాక్కులచేఁ జెప్పుటకు శక్యము కానియతిశయము కలిగియున్నది.

అ. ఆశ్రితరక్షణమున కనుకూలమగుస్థితియం దాసీనయై యుండు లక్ష్మియొక్కవిగ్రహము ననుసంధించుచున్నారు.—

శ్లో. ఏకం న్యంచ్య నతిక్షమం మమ పరం
చాకుంచ్య పాదాంబుజం
మధ్యేవిష్టరపుండరీక మభయం
విన్యస్య హస్తాంబుజమ్,
త్వాం పశ్యేమ నిషేదుషీం ప్రతికలం
కారుణ్యకూలంకష
స్ఫారాపాంగతరంగ మమ్బ! మధురం
ముగ్ధం ముఖం బిభ్రతీమ్. 38

టీ. హేఅంబ = ఓతల్లీ ! మమ = నాయొక్క, నతిక్షమం- నతి = నమస్కారములకు, క్షమం=యోగ్యమగు, ఏకం = ఒక, పాదాంబుజం = పాదపద్మమును, న్యంచ్య = చాపియు, పరం= మఱియొక, పాదాంబుజం = పాదపద్మమును, ఆకుంచ్యచ = ముడిచియు, అభయం=అభయమునిచ్చు, హస్తాంబుజం=హస్తపద్మ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

వంటి హస్తమును, విన్యస్య = ఉంచి, మధ్యేవిష్టరపుండరీకం = ఆసనపద్మముయొక్క మధ్యమున, నిషేదుషీం = కూర్చుండి యుండు, కారుణ్యా...తరంగమ్-కారుణ్యా = దయచే, కూలంకష=పూర్ణమైన, స్ఫార=స్ఫురించెడు, అపాంగతరంగమ్=తరంగములవంటి క్రేగంటి ప్రసారములుగలిగిన, మధురం=ప్రియమైన, ముగ్ధం=సుందరమైన, ముఖం=ముఖమును, బిభ్రతీం=ధరియించియుండు, త్వాం = నిన్ను, ప్రతికలం = క్షణ క్షణమునను, పశ్యేమ=చూచుచుందుము.

శ్లో. సురభితనిగమాన్తం వందిషీయేన్దిరాయా
స్తవ కమలపలాశప్రక్రియం పాదయుగ్మమ్,
వహతి యదుపమర్దైర్వైజయన్తీ హిమామ్భః
ప్లుతిభి రివ నవత్వం కాన్తబాహాన్తరాళే. 39

టీ. ఇందిరాయాః=పరమైశ్వర్యప్రదాయినివగు, తవ = నీ యొక్క, కమల...ప్రక్రియం-కమల=తామరపూవులయొక్క, పలాశ=రేకులయొక్క, ప్రక్రియం=ప్రక్రియవంటి ప్రక్రియ కలిగిన, సురభితనిగమాన్తం-సురభిత = పరిమళింపఁజేయఁబడిన, నిగమాన్తం=వేదాన్తములుకలిగిన, పాదయుగ్మం = పాదద్వయమును, వందిషీయ=నమస్కరింతును, యదుపమర్దైః-యత్ = ఏ పాదయుగ్మముయొక్క, ఉపమర్దైః=నలుగుడులచేత, కాన్త... అంతరాళే-కాన్త=ప్రియునియొక్క, బాహాంతరాళే=వక్షము నందలి, వైజయన్తీ=వైజయంతీవనమాల, హిమాంభఃప్లుతిభిరివ-

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

హిమాంభః=మంచునీటియొక్క, ప్లుతిభిరివ = చల్లుటలచేతవలె, నవత్వం=క్రొత్తదగుటను, వహతి=వహించుచున్నదో.

తా. సేవకుల కనంతైశ్వర్యమునిచ్చు నోలక్ష్మీ! తామర రేకులవలె మిగులమృదువై వేదాన్తములు తన్నుపవర్ణించుటచే వాని కాధిక్యమునొడఁగూర్చి శాంతునివక్షంబున వసించుదాన వగుట నావక్షంబుననే యలంకరింపఁబడియుండు వైజయన్తీవన మాలికను చల్లనై మృదువైయుండు తనతాకుడు కలిగించి మంచునీళ్ళు చల్లుటచేవలె యభినవత్వమును కలిగించి యెంతయు నొప్పుచుండు నీపాదయుగళమును నమస్కరింతును.

శ్లో. త్వత్స్వీకారకలావలేపకలుషా
రాజ్ఞాం దృశో దుర్వచా
నిత్యం త్వన్మధుపానమత్తమధుప
శ్రీనిర్భరాభ్యాం పతిమ్,
దృగ్భ్యామేవ హి పుణ్డరీకనయనం
వేదో విదామాస తే
సా త్వల్లక్ష్మి! త వావలోకవిభవః
కా క్వా కయా వర్ణ్యతే. 40

టీ. హేలక్ష్మి=ఓ లక్ష్మీ! రాజ్ఞాం=రాజులయొక్క, దృశః= దృష్టులు, త్వత్ ...కలుషాః-త్వత్=నీయొక్క, స్వీకార=స్వీకారముయొక్క, కలా=అవయవముచేతనైన, అవలేప = గర్వము చేత, కలుషాః=కలుషములై, దుర్వచాః ...

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

వగుచున్నవి, నిత్యం = ఎల్లపుడును, త్వత్...నిర్భరాభ్యాం - త్వత్=నీవనెడు, మధు=మధువుయొక్క, పాన=ఆనుటయందలి, మత్తమధుప = మదించినతుమ్మెదయొక్క, శ్రీ=శోభచే, నిర్భరాభ్యాం=పరిపూర్ణములగు, దృగ్భ్యామేవహి=దృష్టులచేత నేగదా, వేదః=వేదము, తే=నీయొక్క, పతిం=ప్రియుని, పుండరీకనయనం-పుండరీక = పద్మములవంటి, నయనం = నేత్రములుకలిగిన వానినిగ, విదామాస= తెలిసికొనియెను, సాక్షాత్=ప్రత్యక్షముగ, తవ=నీయొక్క, అవలోకవిభవః-అవలోక = చూపులయొక్క, విభవః=శోభ, కయా=ఏ, కాక్వా = రీతిచే, వర్ణ్యతే=వర్ణింపఁబడును?

తా. ఓలక్ష్మీ! నీకృపాకటాక్షస్వీకారముయొక్క భాగలేశముయొక్క సంబంధముచేఁ గలిగిన గర్వమువలన సామాన్యులగు రాజులయొక్క చూపులు కవులచే వర్ణింపనలవికాని శోభాతిశయము కలిగిన వగుచున్నవి. సామాన్యులగు రాజులస్థితి యిట్లుండ లోకపాలాదులను గుఱించి చెప్పుటయేమి? మఱియు మధువువంటి నీస్వరూపము నెప్పుడు గ్రోలుచు తదనుభవవిశేషముచే మత్తమధుకముయొక్క శోభనువహించియుండు నీ ప్రియుని దృష్టులంజూచి వేదము "యథా కప్యాసం పుండరీకమేవ మక్షిణీ" యిత్యాదివాక్యములచే పుండరీకాక్షుఁడని యుపవర్ణించుచున్నది. ఇట్లు నీయవయవసంపర్కవిశేషముచే కలిగిన శోభాతిరేకముచే నొప్పువారిదృష్టులే వర్ణింప నశక్యములై యుండ సకలాతిశయసంధాయకమగు నీచూపుల నేరీతిచే వర్ణింపబడును? వర్ణింప నశక్యమనుట.

CSIR Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. ఆనందాత్మభి రీశమజ్జనమద
 క్షీబాలసై రాగళ
ప్రేమార్ద్రైరపి కూలముద్వహాకృపా
 సంప్లావితాస్వాద్యశ్రైః,
పద్మే! తే ప్రతిబిందుబద్ధకలిక
 బ్రహ్మాదివిష్కంభకై
రైశ్వర్యోద్గమగద్గదై రశరణం
 మాం పాల యాలోకితైః. 41

టీ. హేపద్మే=ఓలక్ష్మీ! ఆనందాత్మభిః = ఆనందస్వరూపము లైనవియు, ఈశ...అలసైః - ఈశ = సర్వేశ్వరునియొక్క, మజ్జన=ముంచుటచేసైన, మద=మదముచే, క్షీబ=పరవశములును, అలసైః=మందములునైనవియు, ఆగళప్రేమార్ద్రైరపి-ఆగళ=కంఠ పర్యంతమగు, ప్రేమ=ప్రేమచే, ఆర్ద్రైరపి=ఆర్ద్రములైనను, కూల ...ఆస్వాద్యశ్రైః-కూలముద్వహా=దరులొరసెడు,కృపా=దయచే, సంప్లావిత=తడుపఁబడిన, ఆస్వాద్యశ్రైః =మావంటివారలుకలిగిన దియు, ప్రతిబిందు...విష్కంభకైః-ప్రతిబిందు = బిందుబిందు వునను, బద్ధ=కట్టఁబడిన, కలిక=కలహాముగల, బ్రహ్మాది=బ్రహ్మ మొదలుగాఁగల, విష్కంభకైః = నిర్వాహకులు కలిగినవియు ఐశ్వర్యోద్గమగద్గదైః-ఐశ్వర్య = సంపదయొక్క, ఉద్గమ=అభి వృద్ధిచేత, గద్గదైః=తొట్రుపడునవియు (...), ...యొక్క,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ఆలోకితైః=కటాక్షములచేత, అశరణం=రక్షకులులేని, మాం=నన్ను, పాలయ=రక్షింపుము.

తా. అమ్మా! లక్ష్మీ! ఆనందమే స్వరూపముగ కలిగి సర్వేశ్వరుఁడు తనయందు మగ్నుఁడైయుండ తన్మజ్జనముచేఁ గలుగుమత్తతచే పరవశములును మందములునై ప్రియునియం దనవధికమగు ప్రేమచే నొప్పుచుండునవైనను దాసులమగుమాయందును సంపూర్ణమగు కృపాప్రవాహముల ప్రసరింపఁజేయునవియు ఒక్కొక బిందువు ప్రసరించునప్పు డంతయు బ్రహ్మాదిదేవతలందఱు తద్విషయమగుటకై అహమహమికతో పోరుసలుపునంతటి అతిశయము కలిగినవియు సంపత్త్యుద్రేకముచే తొణుకులాడెడు నీయాలోకనములను రక్షకాంతర రహితుండనగు నాయందు ప్రసరింపఁజేసి రక్షింపుము.

శ్లో. పాదారుస్తుద మేవ పంకజరజ
　　శ్చేటీభృశాలోకితై
రంగగ్లాని రథాబ్జ! సాహసవిధా
　　లీలారవిన్దగ్రహాః,
డోలా తే వనమాలయా హరిభుజే
　　హాకష్టశబ్దాస్పదం
కేన శ్రీ రతికోమలా తను రియం
　　వాచాం విమర్దక్షమా. 42.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

టీ. హేఅంబ=ఓతల్లీ ! పంకజరజః - పంకజ = పద్మముల యొక్క, రజః=పరాగము, తే = నీకు, పాదారుంతుదమేవ - పాద=పాదములయందు, అరుంతుదమేవ = చిగురు దాకునట్లు బాధించునదిగనే, భవతి = అగుచున్నది, చేటీభృశాలోకితైః - చేటీ = చెలికత్తెలయొక్క, భృశ = అధికమగు, ఆలోకితైః = చూపులచేత, అంగగ్లానిః-అంగ = శరీరముయొక్క, గ్లానిః= ఆయాసము, భవతి=అగుచున్నది, అథ=మఱియు, లీలారవింద గ్రహః-లీలారవింద = లీలాకమలముయొక్క, గ్రహః=గ్రహణము, సాహసవిధౌ = సాహసకృత్యమునందు, భవతి = అగుచున్నది, హరిభుజే-హరి = విష్ణువుయొక్క, భుజే = భుజముల యందు, వనమాలయా=వనమాలచే, డోలా=డోలలూగుట, హాకష్టశబ్దాస్పదం=హా, కష్టం, అనుమాటలకుస్థానము, భవతి = అగుచున్నది, హేశ్రీః=ఓలక్ష్మీ! అతికోమలా=మిగులసుకుమారమగు, ఇయం=ఈ, తనుః=శరీరము, కేన = దేనిచే, వాచాం= మాటలయొక్క, విమర్దక్షమా = సంఘర్షమును సహించునదిగ, భవేత్ =అగును?

తా. ఓతల్లీ! అతిమృదువగు నీయాసనపద్మమునందలిపరాగమే ములుకులునాటినట్లు మిగుల బాధించునంతటిసౌకుమార్యాతిశయముకలిగినవి నీపాదములు. చెలికత్తియలు పలుమాఱులు చూచుటచేతనే వాడిపోవుస్వభావము కలిగినది నీదేహము. నీవు లీలాకమలమును ధరించుటయే అతిసాహసకృత్యముగఁ దోఁచును. సర్వేశ్వరునివక్షమున వనమాలయం దుయ్యాలలాడుచుం

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

డుటయుం నీస్థితినిబట్టి అయ్యో కష్టమని చెప్పఁదగియుండును. ఇ ట్లత్యంతసుకుమారమగు నీదేహమును కఠినవాక్యములచే వర్ణించి నొప్పించుట కెట్లు వీలగును? వీలుకాదు.

శ్లో. ఆమర్యాద మకంటకం స్తనయుగం
  నాద్యాపి నాలోకిత
భ్రూభేదస్మితవిభ్రమా జహాతి వా
  నైసర్గికత్వాయశః,
సూతే శైశవయౌవనవ్యతికరో
  గాత్రేషు తే సౌరభం
భోగస్రోతసి కాన్తదేశికకర
  గ్రాహేణ గాహక్షమః. 43

టీ. హేశ్రీః=ఓలక్ష్మీ! తే=నీయొక్క, స్తనయుగం = చను గవ, అద్యాపి=ఇప్పటికిని, ఆమర్యాదం = పరిమితివఱకు, అకం టకం=అడ్డులేనిది, న=కాలేదు; ఆలోకిత...విభ్రమాః-ఆలో కిత=చూపులయొక్కయు, భ్రూభేద= భ్రూభంగములయొక్క యు, స్మిత=చిఱునగవులయొక్కయు, విభ్రమాః వా=విలాసము లును, నైసర్గికత్వాయశః-నైసర్గికత్వ=స్వభావసిద్ధములగుటయని యెడు, అయశః=అపకీర్తిని, అద్యాపి = ఇప్పటికిని, న జహాతి= విడుచుటలేదు. భోగస్రోతసి-భోగ=భోగములనియెడు, స్రోతసి= ప్రవాహమునందు, కాన్త..గ్రాహేణ-కాన్త = ప్రియుఁడని యెడు, దేశిక=తెలిసినవానియొక్క, కరగ్రాహేణ=చేయిపట్టు చేత, గాహ=ప్రవేశించుటకు, క్షమః=తగిన, శైశవ

CSU Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

...వ్యతికరః-శైశవయౌవన=బాల్యయౌవనములయొక్క, వ్యతికరః=మార్పు, తే=నీయొక్క, గాత్రేషు=అవయవములయందు, సౌరభం=సౌగంధ్యమును, సూతే=కలిగించుచున్నది.

తా. ఓరంగనాయకీ! నీ స్తనము లెంతవఱకు వ్యాపింపవలయునో అంతవఱకును ఇంకను పెరుఁగనేలేదు. చూపులు కనుబొమల విఱుపు చిఱునగవులు మొదలగువాని విలాసములన్నియు స్వభావసిద్ధములుగనే యగపడుచున్నవి గాని యౌవనజనితమైనకృత్రిమరూపమగుప్రౌఢత యేమియు నగపడుచుండలేదు. ఇట్లవయవసౌందర్యాదులనిప్పుడిప్పుడే పెంపొందించుచు ప్రియుఁడనియెడునుపదేశకుని సహాయములేక భోగములయందు ప్రవేశింప నశక్తతను వెల్లడించుచు మౌగ్ధ్యమును సూచించుచు బాల్యయౌవనములసంధియగు తారుణ్యమనియెడువయస్సు నీదేహమున నధికమగు రామణీయకమును వెలిబుచ్చుచున్నది. నిత్యతారుణ్యమును వహించియుండు లక్ష్మివిగ్రహమున నెల్లప్పుడును శైశవమునుండి యౌవనమునకు మాఱునప్పటిలక్షణము లగునవయవవర్ధనాదులును సహజవిలాసాదులును నలరారుచుండు ననిభావము.

శ్లో. ఆమోదాద్భుతశాలి యౌవనదశా
వ్యాకోచ మమ్లానిమత్
సౌందర్యామృతసేకశీతల మిదం
లావణ్యసూత్రార్పితమ్,
శ్రీరంగేశ్వరి! కోమలాంగసుమన
స్సందర్భణం దేవి తే

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

కాంతోరః ప్రతియత్న మర్హతి కవిం
ధి జ్మా మకాండాకులమ్. 44

టీ. హే శ్రీరంగేశ్వరి=ఓ శ్రీరంగనాయకీ! ఆమోదాద్భుత శాలి-ఆమోదాద్భుత = పరిమళాద్భుతముచేత, శాలి = ఒప్పునదియు,యౌవన...వ్యాకోచం-యౌవనదశా= తారుణ్యావస్థచే, వ్యాకోచం=వికసించినదియు, అమ్లానిమత్ = వాడులేనిదియు, సౌందర్యా...శీతలం-సౌందర్య = అవయవశోభయనియెడు, అమృత=అమృతముయొక్క, సేక=చల్లుటచేత, శీతలం = చల్లనిదియు, లావణ్యసూత్రార్పితం-లావణ్య=సముదాయశోభయనియెడు, సూత్ర=సూత్రమున, అర్పితం = గ్రుచ్చఁబడినదియు (నగు), ఇదం=ఈ, తే = నీయొక్క, కోమల...సందర్భణం-కోమల = సుకుమారములగు, అంగ = అవయవములనియెడు, సుమనః=పుష్పములయొక్క, సందర్భణం=కూర్పు, కాంతోరః ప్రతియత్నం-కాంత = ప్రియునియొక్కయు, ఉరః = వక్షమునందలి, ప్రతియత్నం = అలంకరణమును, అర్హతి=తగుచున్నది. హే దేవి=ఓ దేవీ! ఇతి = ఇట్లు, అకాండాకులం - అకాండ = అసమయమున, ఆకులం=తొట్రుపడియెడు, కవిం=కవినగు, మా= నన్నుఁగూర్చి, ధిక్=నింద.

తా. ఓ శ్రీరంగనాయకీ ! అద్భుతమగుపరిమళముతో నొప్పునదియు యౌవనావిర్భావముచే వికసించియుండునదియు ఎప్పుడు వాడులేనిస్వభావము కలిగినదియు తత్తదవయవమున కుచిత మగుశోభయను అమృతసేకముచే చల్లనైనదియు అవయవ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

సముదాయోచితశోభ యనియెడుసూత్రముచే గ్రుచ్చఁబడిన దియుం నగునీయవయవములకలయిక యనియెడుపుష్పమాలిక నీ ప్రియునివక్షస్థలంబున నలంకరింప నెంతయుం తగియుండును. ఈపైఁ జెప్పఁబడినయట్లు లౌకికపుష్పాదులకంటె నత్యధికమగు సౌగంధ్యాదులచే నొప్పెడులక్ష్మివిగ్రహాదులనుపుష్పాదికముతోఁ బోల్చుచు దనుజవృషవిషాణాభిఘాతాదులచే నతికఠినమగు సర్వేశ్వరువక్షంబున కత్యంతసుకుమారమగు లక్ష్మివిగ్రహమలంకరణార్థమనియుం నసమయంబుల తోట్రుపడుచు వర్ణించుకవి నగు నేను నింద్యుఁడును. అతికఠినమైనను ఆశ్రితసంరక్షణార్థము హరివక్షంబున లక్ష్మ్యవస్థాన ముచితమగుటచే వర్ణనమున కవికి తొట్రుపాటేగాని వర్ణన ముచితమైనదే యని తెలియఁదగినది.

శ్లో. మర్మస్పృశో రససిరా వ్యతివిధ్య వృత్తైః
కాంతోపభోగలలితై ర్లులితాంగయష్టిః,
పుష్పావళీవ రసికభ్రమరోపభుక్తా
త్వం దేవి నిత్య మభినందయసే ముకుందమ్. 45

టీ. హేదేవి=ఓదేవీ! మర్మస్పృశః=మర్మములను తాఁకెడు, రససిరాః=రసనాడులను, వ్యతివిధ్య = నొక్కి, వృత్తైః = ప్రవర్తించిన, కాంత...లలితైః-కాంత = ప్రియునియొక్క, ఉపభోగ=సంభోగములయందలి, లలితైః = విలాసములచేత, లులితాంగయష్టిః-లులిత=నలుపఁబడిన, అంగయష్టిః = యష్టివంటి దేహముకలిగిన, త్వం=నీవు, రసిక...భుక్తా-రసిక = రసికమగు, భ్రమర=తుమ్మెదచే, ఉపభుక్తా=అనుభవింపఁబడిన, పుష్పావళీవ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

=పుష్పసమూహామువలె, ముకుందం = శ్రీమన్నారాయణుని, నిత్యం = ఎల్లప్పుడును, అభినందయసే = సంతసింపఁజేయుచుందువు.

తా. ఓదేవీ ! నీప్రియుఁడు నీనిరతిశయసౌందర్యముఁగని అనురాగమతిశయించి నాశులయందు కామరసము పూర్ణమై ప్రవహించుటచే నాసిరలు మర్మంబులఁ దాకుచు బాధింపుచుండ దాని నణచియుంచి యాయుద్రేకముచే పరవశుండై క్రీడలం దేలుచు నిన్ననుభవింపుచుండ నావిలాసంబులచే నలుగుడువడియుండు నీవు రసికమగు భ్రమరము పుష్పరసంబును గాఢముగ నాస్వాదింప దాన నలుగుడువడినపుష్పములు భ్రమరమున కానందము గొల్పునట్లు నీప్రియునకు నిరతిశయానందముఁ గలుగఁజేయుచుందువు.

శ్లో. కనకరశనాముక్తాతాటంకహారలలాటికా
మణిసరతులాకోటిప్రాయై ర్జనార్దనజీవికే,
ప్రకృతిమధురంగాత్రంజాగ ర్తిముగ్ధవిభూషణై
ర్వలయశకలైర్దుగ్ధంపుష్పైఃకల్పలతా యథా.

టీ. హేజనార్దనజీవికే - జనార్దన = శ్రీహరియొక్క, జీవికే = జీవనాధివగు నోలక్ష్మీ ! కనక...ప్రాయైః - కనకరశనా = బంగరుమొలనూలు, ముక్తాతాటంక=ముత్తెపుకమ్మలు, హార = ముత్తెపుహారములు, లలాటికా = రత్నముల పాపటబొట్టు, మణిసర = మణిసరములు, తులాకోటి =

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

అందెలు, ప్రాయైః = ప్రధానములగు, ముగ్ధవిభూషణైః = సుందరాభరణములచే, ప్రకృతిమధురం=స్వభావముచే సుందర మగు, గాత్రం = దేహము, వలయశకలైః = కలకండముక్కలచే, దుగ్ధంయథా = పాలనుబోలియు, పుష్పైః = పూవులచే, కల్పలతాయథా = కల్పలత యట్లును, జాగర్తి = మిగుల నొప్పుచున్నది.

తా. నారాయణుని ప్రాణనాయకి వగు నో శ్రీరంగ నాయకీ ! స్వభావముచేతనే మిగుల సుందర మగునీదేహము బంగరుమొలనూలు ముత్తెపుకమ్మలు హారములు పాపటబొట్టు రత్నపుసరులు అందెలు ననునివి ప్రధానములై యలరారెడు అనేకములగు సుందరాభరణములచే కలకండచే పాలును పూవులచే కల్పలతయు మిగుల శోభించునట్లు ఎంతయు శోభించుచున్నది.

శ్లో. సామాన్యభోగ్యమపి కౌస్తుభవైజయన్తీ
పంచాయుధాది రమణస్స్వయమేవ బిభ్రత్,
తద్వారభేద మివ తే పరిహర్తుకామః
శ్రీరంగధామమణిమంజరి గాహతే త్వామ్. 47

టీ. హే శ్రీరంగధామమణిమంజరి - శ్రీరంగధామ = శ్రీరంగదివ్యవిమానమునకు, మణిమంజరి = రత్నగుచ్ఛ మగునో రంగనాయకీ! యువయోః = మీయిద్దఱకున్ను, సామాన్యభోగ్య మపి - సామాన్య = సామాన్యముగ, భోగ్యమపి = అను

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

భవింపఁ దగినదైనను, తత్ ... ఖేదం - తత్ = వానియొక్క, భార = బరువువలననగు, ఖేదం = ఆయాసమును, పరిహర్తు కామఇవ = పోఁగొట్టఁదలఁచినవాఁడువలె, తే = నీయొక్క, రమణః = ప్రియుఁడు, కౌస్తుభ...ఆది - కౌస్తుభ=కౌస్తుభము, వైజయంతీ = వైజయన్తి, పంచాయుధ = శంఖ చక్రగదా శార్ఙ్గఖడ్గములును, ఆది = మొదలుగాఁగలుగువానిని, స్వయమేవ = తానుగనే, బిభ్రత్ = ధరించుచున్నవాఁడై, త్వాం = నిన్ను, గాహతే = కూడుకొనియున్నాఁడు.

తా. శ్రీరంగదివ్యవిమానమునకు మణిగుచ్ఛమువలె ప్రకాశకురాలవగునోలక్ష్మీ ! వైజయన్తీ చక్రాదులు అలంకరణములుగను ఆయుధములుగను ధరించుటకు మీకిద్దఱకును సమానములైన విగనే యుండినను వానినిధరించుటచేఁ గలుగు ఆయాసమును నీకు కలుగకుండఁజేయుటకో యనునట్లు వానినన్నిటిని నీ ప్రియుఁడే ధరించి నీతో కూడియుండుచున్నాఁడు.

అ. భగవంతునిలీలావతారములయం దన్నిటియందును తత్తదనురూపమగు నీసహావృత్తి భగవంతునిలీలాతిశయమునకు కారణమనుచున్నారు.—

శ్లో. యది మనుజతిరశ్చాం లీలయా తుల్యవృత్తే
రనుజను రనురూపా దేవి నావాతరిష్యః,
అసరస మభవిష్య న్నర్మ నాథస్య మాతః
దరదళదరవిందోదన్తకాంతాయతాక్షి. 48

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

టీ. దర...అక్షి - దర = కొంచెము, దళత్=వికసించెడు, అరవింద = పద్మముయొక్క, ఉదన్త = వృత్తివలె, కాంత = మనోహరమైన, ఆయత = విశాలములైన, అక్షీ = నేత్రములు గలయోలక్ష్మీ ! మనుజతిరశ్చాం - మనుజ=మనుష్యులయందును, తిరశ్చాం = జంతువులయందును, లీలయా = విలాసముచే, తుల్యవృత్తేః=సమానమగువర్తనమును కలిగి యుండు, నాథస్య= ప్రియునకు, అనుజనుః = జన్మజన్మమునను, అనురూపా = తగురూపముకలదానవై, త్వం = నీవు, నావాతరిష్యోయది = అవతరింపకుందువేని, హేదేవి - మాతః = ఓదేవి ! తల్లీ ! నర్మ = విలాసము, అసరసం = రసవిహీనమై, అభవిష్యత్ = ఉండియుండును.

తా. కొంచెముగనప్పుడె వికసింపుచుండు పద్మముయొక్క గర్భపత్రమువలె మనోహరమై విశాలమై యొప్పుకన్నులు గలుగునో శ్రీరంగనాయకీ ! తల్లీ ! భగవంతుని లీలానుభవము కొఱకు సురనరతిర్యక్ స్థావరదేహంబుల రామకృష్ణమత్స్య వరాహాదిరూపంబున నవతరించుచుండ నీవును తత్తదుచితమగురీతి దేహధారణమును జేసియవతరింపకపోయినచో భగవంతునిలీలానుభవము నిస్సారముగ పరిణమించెడిది. నీవట్లు ఆయాయవతారములయందు తగినదేహపరిగ్రహణము చేసి కూడ నవతరించుట చేతనే లీల రస్యముగ పరిణమించెను.

అ. పైవిషయమున నుదాహరణమును జూపుచున్నారు.—

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. స్ఖలితకటకమాలైర్దోర్భిరబ్ధిం మురారే
ర్భగవతి దధిమాథం మథ్నతశ్శ్రాంతిశాంత్యై,
భ్రమదమృతతరంగావర్తతః ప్రాదురాసీః
స్మితనయనసుధాభిస్సించతీ చంద్రికేవ. 49

టీ. హేభగవతి = షాడ్గుణ్యపరిపూర్ణవగునోలక్ష్మీ! స్ఖలిత ...మాలైః-స్ఖలిత = తొట్రుపడిన, కటక = కడియములును, మాలైః = మాలికలునుగలిగిన, దోర్భిః = బాహువులచే, అబ్ధిం = సముద్రమును, దధిమాథం = పెరుఁగుచిలికినట్లు, మథ్నతః = చిలుకుచుండి, మురారేః = శ్రీమన్నారాయణుని యొక్క, శ్రాంతిశాంత్యై = అలసటతగ్గుటకై, భ్రమత్... ఆవర్తతః-భ్రమత్ = తిరుగుచుండెడి, అమృతతరంగ=అమృత పుటలయొక్క, ఆవర్తతః = సుడినుండి, చంద్రికేవ = వెన్నెల వలె, స్మిత...సుధాభిః - స్మిత = చిఱునగవును, నయన = చూపులును, అనియెడు, సుధాభిః = అమృతములచే, సించతీ= తడుపుచు, ప్రాదురాసీః = ఆవిర్భవించితివి.

తా. ఓతల్లీ! నీప్రియుఁడు కడియములును మాలికలును తొట్రుపడుచుండ పెరుఁగుఁజిలికినయట్లు మందరపర్వతమును బాల సముద్రమునవైచి చిలుకుచు శ్రమనందుచుండ నీవాయనశ్రమ నపనయించుటకై లోకంబులశ్రమనపనయించుటకై చంద్రుఁడు సముద్రమునుండిలేచుచు అమృతకిరణములఁజల్లుచు బయలు వెడలినట్లు అమృతపుతరంగములు కల్లోలములై సుడియుఁచుండ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

నాసుడినుండి చిఱునగవును చూపులును ననునమృతమును వెద చల్లుచు ఆవిర్భవించితివి.

అ. లక్ష్మీదేవియొక్క క్షమావిశేషము నుపవర్ణింపుచున్నారు.-

శ్లో. మాత ర్మైథిలి! రాక్షసీ స్త్వయి తదై
వార్ద్రాపరాధా స్త్వయా
రక్షంత్యా పవనాత్మజా ల్లఘుతరా
రామస్య గోష్ఠీ కృతా,
కాకం తం చ విభీషణం శరణ మి
త్యుక్తిక్షమా రక్షత
స్సా న స్సాంద్రమహాగస స్సుఖయతు
క్షాన్తి స్త వాకస్మికీ. 50

టీ. మాతః = తల్లీ! మైథిలి = సీతా! తదైవ = అప్పుడే, త్వయి=నీయందు, ఆర్ద్రాపరాధాః-ఆర్ద్ర = నూతనమగు, అపరాధాః=అపరాధముఁగలిగియుండు, రాక్షసీః=రాక్షసస్త్రీలను, పవనాత్మజాత్=ఆంజనేయునివలననుండి, రక్షంత్యా = రక్షించుచుండెడి, త్వయా = నీచేత, శరణమితి = 'శరణం' అనియెడు, ఉక్తిక్షమా = వచనమునకు సమర్థులగు, కాకం=కాకాసురుని, తం = ఆ, విభీషణంచ = విభీషణుని, రక్షతః = రక్షించునట్టి, రామస్య = రామునియొక్క, గోష్ఠీ=గోష్ఠి, లఘుతరా=లఘువైనదిగ, కృతా = చేయఁబడినది, సా = అట్టి, ఆకస్మికీ = నిర్హేతుకమగు, తవ = నీయొక్క, క్షాంతిః = ఓర్పు, సాంద్ర ...ఆగసః - సాంద్ర = దట్టమగు, మహాత్=గొప్ప, ఆగసః=

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

పాపములంకలిగిన, నః = మమ్ములను, సుఖయతు = సుఖింపఁ జేయుఁగాక.

తా. సీతారూపిణివగు నోలక్ష్మీ ! తల్లీ ! నీవు సీతగ నవత రించినపుడు లంకనుండి రావణవధానంతరమున నిన్నుఁ గొని పోవుటకై యాంజనేయుఁడు రా నంతకుపూర్వమే నీవిషయమై యప్పుడే యపరాధములం జేసియుండు ఏకాక్షి మొదలగు రాక్షసాంగనల సంహరింప ననుజ్ఞ వేఁడ వలదని యాజ్ఞాపించి మూర్ఖ వానరమగు హనుమంతునినుండి వారిని రక్షించితివి. నీప్రియుండగు శ్రీరామచంద్రుఁడు శరణమును గోరి ప్రార్థించిన కాకాసుర విభీషణులను సంరక్షించెను. కావున సహేతుకమగు నాయనయోర్పును నీయోర్పు మించినది. తల్లీ! అట్టి నీయోర్పు ఎడతెగక మహాపరాధముల సలిపియుండు మాధయంబును బోఁగొట్టి సుఖింపఁ జేయుఁగాక.

అ. మాకు సర్వేశ్వరదర్శనాదులయందు కలిగియుండు ప్రీతికి నీవే మూల మనుచున్నారు.—

శ్లో. మాతర్లక్ష్మి! యథైవ మైథిలజన
 స్తేనాధ్వనా తే వయం
త్వద్దాస్యైకరసాభిమానసుభగై
 ర్భావై రిహాముత్ర చ,
జామాతా దయిత స్తవేతి భవతీ
 సంబంధదృష్ట్యా హరిం

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

పశ్యేమ ప్రతియామ యామ చ పరీ
చారాన్ ప్రహృష్యేమ చ. 51

టీ. మాతః = తల్లీ ! లక్ష్మి = లక్ష్మీ ! మైథిలజనో యథా= మిథిలానగరమునందలి జను లెటులనో, తేనాధ్వనా = ఆమార్గమున, వయం = మేము, త్వత్ ... సుభగైః - త్వత్ = నీ యొక్క, దాస్య = కైంకర్యమునందలి, ఏకరస = ముఖ్య ప్రీతిచేతనగు, అభిమాన = అభిమానముచే, సుభగైః = మనోహరములగు, భావైః = భావములతో, ఇహ = ఇచ్చటను, అముత్ర చ = పరమునను, జామాతేతి = అల్లుఁడనియు, తవ= నీయొక్క, దయితేతి = ప్రియుఁడనియుం, భవతీ... దృష్ట్యా - భవతీ = నీయొక్క, సంబంధ = సంబంధమునందలి, దృష్ట్యా= దృష్టిచేత, హరిం=సర్వేశ్వరుని, పశ్యేమ = చూతుము, ప్రతియామ = పొందుదుము, పరీచారాన్ = కైంకర్యములను, యామ = పొందుదుము, ప్రహృష్యేమ=ఆనందింతుము.

తా. తల్లీ ! లక్ష్మి! నీవు సీతగా నవతరించినపుడు మిథిలానగరపుజనులు నీయందలి యభిమానభావమునుబట్టి జనకమహారాజు అల్లుఁడనియు నీప్రియుఁడనియు సర్వేశ్వరునియం దెట్లు గౌరవము చూపుచుండిరో అట్లే మేమును సర్వేశ్వరునియందు నీప్రియుఁడనియు విష్ణుచిత్తుని యల్లుఁడనియు నీయందలి భక్తి భావమువలన గౌరవము చూపుచు భగవంతుని దర్శనముచేయుచుందుము. శరణముఁ బొందుదుము. కైంకర్యముఁ జేతుము. వీనిచే యానందింతుము.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో.పితేవ త్వత్ప్రేయాన్ జనని పరిపూర్ణాగసి జనే
హితస్రోతోవృత్త్యా భవతి చ కదాచిత్కలుషధీః,
కిమేతన్నిర్దోషః క ఇహ జగతీతి త్వముచితై
రుపాయైర్విస్మార్య స్వజనయసి మాతా తదసి నః.

టీ. హేజనని=ఓతల్లీ ! త్వత్ప్రేయాన్ = నీప్రియుఁడు, పరిపూర్ణాగసి-పరిపూర్ణ = సంపూర్ణములగు, అగసి=పాపములు గల, జనే= చేతనునియందు, హితస్రోతోవృత్త్యా-హిత=హితమని యెడు, స్రోతః=ప్రవాహమున, వృత్త్యా = ప్రవర్తించుటచేత, పితేవ=తండ్రివలె, కదాచిత్ =ఒకానొకప్పుడు, కలుషధీః=కలుష మగు మనస్సుకలవాఁడు, భవతి = అగుచున్నాఁడు. త్వం=నీవు, "ఏతత్ =ఇది, కిం=ఏమి?" ఇహ=ఈ, జగతి=లోకమున, నిర్దో షః=దోషములేనివాఁడు, కః=ఎవఁడు? ఇతి=ఇట్లు, ఉచితైః= తగిన, ఉపాయైః=ఉపాయములచే, విస్మార్య=మఱపించి, నః = మమ్ములను, స్వజనయసి=స్వజనులనుగఁ జేసెదవు, తత్ =అందుచే, మాతా=తల్లివి, అసి=అయితివి.

తా. ఓతల్లీ! నీప్రియుఁడగు సర్వేశ్వరుఁడు మహాపరాధ ములఁ జేయుచుండుచేతనులవిషయమై తండ్రి దుర్వర్తనులగు పుత్త్రులవిషయమునవలె హితముకలుగవలయుననుతలంపున నొకా నొకసమయమున కొంచెము కోపించికొనును. అట్టిసమయముల యందు నీవు ప్రియపరవగుటచే 'ఇట్లు కోపించుటకు కారణమేమి? ఈలీలావిభూతియందు దోషములేనివా రెవరు? దోషైకస్థానమగు లీలావిభూతినిగుఱించి మనస్సున కాలుష్యమునంది హేయప్రతి

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

భటులగుమీరుగూడ హేయమునకవకాశము నొసంగవచ్చునా?' అనునిట్టిమాటలచేతను ఇతరోపాయములచేతను సర్వేశ్వరునిమనః కాలుష్యమును దొలఁగించి చేతనులదోషముల మఱపించి సర్వేశ్వరునకు వీనియందనుగ్రహము కలుగునట్లుజేసి చేతనుల నీశ్వరుని స్వజనముగఁజేసెదవు. కావుననే నీవు మాకు తల్లివైతివి. ఇట్లు మీ యిద్దరియందును హితపరత్వప్రియపరత్వములనుబట్టి చేతనులతో పితృమాతృ సంబంధము కలిగియుండుట స్థిరపడుచున్నది.

శ్లో. నేతుర్నిత్యసహాయినీ జనని నః
త్రాతుం త్వ మత్రాగతా
లోకే త్వన్మహిమావబోధబధిరే
ప్రాప్తా విమర్దం బహు,
క్లిష్టం గ్రావసు మాలతీమృదు పదం
విశ్లిష్య వాసో వనే
జాతః ధిక్కరుణాం ధిగస్తు యువయోః
స్వాతంత్ర్య మత్యంకుశమ్. 53

టీ. హేజనని=ఓతల్లీ! నేతుః=నాయకుఁడగు సర్వేశ్వరునకు, నిత్యసహాయినీ=నిత్యసహాయురాలవై యుండు, త్వం=నీవు, ఆగతా=వచ్చినదానవై, త్వత్ ...బధిరే-త్వత్ = నీయొక్క, మహిమా = మహిమలయొక్క, అవబోధ=తెలియుటయందు, బధిరే=చెవిటిదగు, అత్ర=ఈ, లోకే=లోకమున, బహు=అధికమగు, విమర్దం=కష్టమును, ప్రాప్తా=పొందితివి, మాలతీమృదు=మాలతీలతవలెకోమలమగు, పదం=అడుగు, గ్రావసు=కొండరాళ్ళ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

యందు, క్లిష్టం=క్లేశమునందెను, వనే=అడవియందు, విశ్లిష్య=విడిపోయి, వాసః=నివసించుట, జాతః=కలిగెను. యువయోః=మీయొక్క, కరుణాం=కరుణనుగుఱించి, ధిక్=నింద, అస్తు=అగుఁగాక, అత్యంకుశం=నిరంకుశమగు, స్వాతంత్ర్యం=స్వాతంత్ర్యమునుగుఱించి, ధిక్=నింద, అస్తు=అగుఁగాక.

తా. ఓతల్లీ ! నీనాయకుఁ డాచరించుచుండుసాధుపరిత్రాణ దుష్కృద్వినాశంబుల కన్నిటికిని ఎల్లప్పుడు సహాయభూతురాల వైయుండుచుండునీవు ఆయన శ్రీరామచంద్రుఁడుగ నవతరించి నపుడు ఈలోకంబున మమ్ముల రక్షించుటకై సీతాదేవిగ నవత రించి నీమహిమల నెఱుంగజాలని యీలోకమునందలిఁ మూఢ మానవులవలన ననేకబాధల నందితివి. మాలతివలె మిగుల మృదువు లగునీపాదములు కొండఱాళ్ళపై నడచుటచే నెంతయో క్లేశము నందవలసినవయ్యెను. నిత్యానపాయినివగునీవు సర్వేశ్వరుని విడిచి నివసింపవలసి వచ్చెను. ఇట్టి మీసకలకష్టములకును గారణములై యుండు దుష్టశిక్షణము చేయవలయుననను నిరంకుశస్వాతంత్ర్య మును శిష్టరక్షణము నాచరింపవలయు నననునిరవధికకరుణయు నిం ద్యములు. శ్రీశ్రియఃపతులవిగ్రహసౌకుమార్యమునందలి యభి మానముచే చేయఁబడినదగుట కల్యాణగుణములైనను కరుణాస్వా తంత్ర్యములనింద యిచ్చుట దోషముకాదని యెఱుంగునది.

శ్లో. అధిశయితవా నబ్ధిం నాథో మమన్థ బబన్ధ తం
హరధను రసౌ వల్లీభంజం బభంజ చ మైథిలి,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

అపి దశముఖం లూనాత్వా రక్షః కబంధ మనర్తయ
త్కిమివనపతిః కర్తాత్వచ్చాటు చుంచుమనోరథః.

టీ. హే మైథిలి=ఓజానకీ! నాథః=నీనాథుఁడు, అబ్ధిం = సముద్రమును, అధిశయితవాన్ = శయనించెను, తం=దానిని, మమంథ=తరిచెను, బబంధ=కట్టెను. అసౌ = ఈనీప్రియుఁడు, హారధనుః=హారునివింటిని, వల్లీభంజం=తీఁగవిఱిచినట్లు, బభంజచ= విఱిచెను, దశముఖం = పదిశిరస్సులను, లూత్వా=నఱికి, రక్షః కబంధం = రాక్షసునిమొండెమును, అనర్తయదపి=ఆడించెను, త్వత్...మనోరథః-త్వత్ = నీయొక్క, చాటు=ప్రియముచే, చుంచు=సంపన్నమగు, మనోరథః=కోరికకలవాఁడై, పతిః=నీభర్త, కిమివ=దేనిని, నకర్తా=చేయఁడు?

తా. జానకీరూపిణి యగునోలక్ష్మీ! నీనాథుఁడు నీ జన్మస్థాన మనుప్రీతిచే సముద్రమున శయనించెను. నిన్నుపొందుటకై సముద్రము తరిచెను. సేతువుచే కట్టివైచెను. తీఁగనువిఱిచిన ట్లతిసులభముగ హారధనుస్సును విఱిచివైచెను. అతిబలవంతుఁడగురావణుని పదితలలను నఱికివైచి చంపెను. ఇట్లు నీకు ప్రియము నాచరించుటయే తనమనోరథమునకు పూర్తియనుతలంపున నేకార్యమును చేయఁడు? ఎట్టి అఘటితములగు కృత్యములనైనను ఘటితములుఁగ చేయుననుట.

శ్లో. దశశతపాణిపాదవదనాక్షిముఖై రఖిలై
రపి నిజవైశ్వరూప్యవిభవై రనురూపగుణైః

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

అవతరణై రతైశ్చ రసయన్ కమితా కమలే
క్వచన హి విభ్రమభ్రమిముఖే వినిమజ్జతి తే. 55

టీ. హేకమలే=ఓ లక్ష్మీ ! కమితా=నీప్రియుఁడు, దశ... ముఖైః-దశశత=వేయి, పాణి = చేతులును, పాద=కాళ్ళును, వదన=ముఖములును, అక్షి=కన్నులును, ముఖైః = మొదలుగాఁ గలిగిన, అనురూపగుణైః-అనురూప=తగిన, గుణైః=గుణములుకలిగిన, అఖిలైః=సమస్తములగు, నిజ...విభవైరపి-నిజ=తన, వైశ్వరూప్య=విశ్వరూపసంబంధములగు, విభవైరపి=విభవములచేతను, అతైః=అవికాని, అవతరణైశ్చ=అవతారములచేతను, రసయన్=అనుభవించుచు, క్వచన=ఒకానొకచోట, తే=నీయొక్క, విభ్రమభ్రమిముఖే-విభ్రమ=విలాసమనియెడు, భ్రమి=సుడియొక్క, ముఖే=ముఖమున, వినిమజ్జతి=మునుఁగుచున్నాఁడు.

తా. లక్ష్మీ ! నీప్రియుఁడు విశ్వరూపసంబంధమగు "సహస్రశీర్షాపురుషః" అను మొదలగుశ్రుతులయందు చెప్పఁబడినఅనంతావయవవైశిష్ట్యరూపమగువైభవముతోఁడను అదిగాక వాసుదేవాది రామకృష్ణాద్యవతారములయందును నిన్నునుభవించుచు నీ విలాససముద్రముయొక్క సుడియందు మునుఁగుచున్నాఁడు. విశ్వరూపసంబంధమైనట్టియు అవతారసంబంధమైనట్టియు సర్వేశ్వరుని వైభవమంతయు లక్ష్మీదేవియొక్క విలాసలేశము ననుభవించుటకు చాలుటలేదని హృదయము.

శ్లో. జననభవనప్రీత్యా దుగ్ధార్ణవం బహుమన్యసే
జనని దయితప్రేమ్ణా పుష్ణాసి తత్పరమంపదమ్,

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ఉదధిపరమవ్యోమ్నోర్విస్మృత్యమాదృశరక్షణ
క్షమమితిధియాభూయః శ్రీరంగధామని మోదసే.

టీ. హేజననిఓతల్లీ! జనన... ప్రీత్యా - జననభవన=జన్మ గృహమనియెడు, ప్రీత్యా=ప్రేమచే, దుగ్ధార్ణవం=పాలసముద్రమును, బహుమన్య సే=గౌరవించుచున్నావు, దయితప్రేమ్ణా-దయిత=ప్రియునియందలి, ప్రేమ్ణా=ప్రీతిచే, తత్=ప్రసిద్ధమగు, పరమంపదం=పరమపదమును, పుష్ణాసి=పోషించుచున్నావు; ఉదధి పరమవ్యోమ్నోః=పాలసముద్రముపరమపదమును, విస్మృత్య=మఱచి,మాదృశరక్షణక్షమమితి-మాదృశ=మావంటివారియొక్క, రక్షణ=రక్షించుటకు, క్షమంఇతి=తగినదనియెడు, ధియా=అభిప్రాయముతో, శ్రీరంగధామని = శ్రీరంగదివ్యవిమానమునందు, భూయః=అధికముగ, మోదసే=ఆనందించుచున్నావు.

తా. అమ్మా ! పాలసముద్రము నీకు జన్మస్థానమగుటచే అప్రీతినిబట్టి దానిని గౌరవించుచు అచ్చట నివాసమేర్పఱచుకొంటివి. పరమపదము నీప్రియునివాసస్థానమగుటచే నచ్చట నివాస మేర్పఱచి దానికి పోషణమునొసంగితివి. అకించనుల మగుమమ్ముల నందఱ నుద్ధరింప వీలుగనుండు ననుతలంపున నారెండుస్థలములను మఱచి శ్రీరంగదివ్యవిమానమున రంగనాయకివై యవతరించి యచ్చట నిత్యనివాస మేర్పఱచితివి. ఈమూఁడు స్థలములయందును నీనిత్యనివాసమునకు కారణములివి.

అ. శ్రీరంగనాయకి రూపమగునీయర్చారూపమునందు సర్వగుణపౌష్కల్యము కల దనుచున్నారు.—

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. ఔదార్యకారుణికతాశ్రితవత్సలత్వ
పూర్వేషు సర్వ మతిశాయిత మత్ర మాతః,
శ్రీరంగధామ్ని యదుతాన్య దుదాహరన్తి
సీతావతారముఖ మేత దముష్య యోగ్యమ్.57

టీ. హేమాతః=ఓతల్లీ ! ఔదార్య...పూర్వేషు - ఔదార్య = ఔదార్యమును, కారుణికతా = కరుణకలిగియుండుటయు, ఆశ్రితవత్సలత్వ=ఆశ్రయించినవారలయందలి వాత్సల్యమును, పూర్వేషు = మొదలుగాఁగలిగిన వానియందు, సర్వం= సమస్తమును, శ్రీరంగధామ్ని = శ్రీరంగదివ్యవిమానమునందు, అత్ర=ఈఅవతారమునందు, అతిశాయితం=వెంపొందినది, సీతావతారముఖం=సీతాదేవ్యవతారము మొదలుగాఁగలిగిన, అన్యత్ =ఇతరమగుదానిని, ఉదాహరంతీతి యత్ = ఉదహరింతురనుటయేది కలదో, ఏతత్ =ఇయ్యది, అముష్య=ఈయర్చావతారముయొక్క, యోగ్యం=అభ్యాసమైనది.

తా. తల్లీ! స్వార్థమునందపేక్షలేక పరుల కుపకారము చేయుట యనునౌదార్యమును పరదుఃఖదుఃఖత్వరూపమగు కరుణయును దోషములను భోగ్యములుగ గ్రహించుట యనుఆశ్రితులయందలి వాత్సల్యమునునునివిప్రధానములుగాఁగలిగిన కల్యాణగుణములన్నియు ఈశ్రీరంగనాయకీరూపమగు నర్చావతారమునందు సంపూర్ణములై యున్నవి. సీతావతారాదులయందు ఈ గుణములన్నియు కలవని వర్ణించుటయంతయు నిచ్చట యభ్య

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

అ. లక్ష్మీదేవియొక్క ఔదార్యాతిశయమును వర్ణించుచున్నారు.——

శ్లో. ఐశ్వర్య మక్షరగతిం పరమంపదం వా
కస్మైచి దంజలిభరం వహతే వితీర్య,
అస్మై న కించి దుచితం కృత మిత్యథాంబ
త్వం లజ్జసే కథయ కోఽయ ముదారభావః. 58

టీ. అంబ=తల్లీ ! అంజలిభరం = అంజలియనుభారమును, వహతే=వహించుచుండెడి, కస్మైచిత్=ఒకానొకనికొఱకు, ఐశ్వర్యం=ఐశ్వర్యమును, అక్షరగతిం=కైవల్యమును, పరమంపదంవా =పరమపదమును, అశ=పూర్ణముగా, వితీర్య=ఇచ్చి, అస్మై= వీనికొఱకు, ఉచితం=తగినది, కించిదపి=కొంచెమును, న కృతం= చేయఁబడలేదు, ఇతి=అని, లజ్జసే=సిగ్గుపడుదువు, అయం=ఈ, ఉదారభావః=ఔదార్యము, కః=ఎట్టిది? కథయ=చెప్పుము.

తా. తల్లీ! నీవు ఎట్టివానికైనను అంజలిపట్టి యడిగినంతమాత్రముననే వాఁడెంతో కష్టపడినట్లెంచి వానివానిఅభీష్టము ననుసరించి ఇహలోకసౌఖ్యము నిచ్చుఐశ్వర్యమునో పారలౌకికమగు కైవల్యమునో పరమపురుషార్థమగు మోక్షమునో దేనినైనను పూర్ణముగ నిచ్చివేసియుఁ భక్తుని శ్రమ కనుగుణమగుఫలము నీయలేదని తలఁచి సిగ్గుపడుచుందువు. అమ్మా ! నీయౌదార్యమునుగుఱించి ఎట్టిదని మేము చెప్పఁగలము?

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

శ్లో. జ్ఞానక్రియాభజనసంపదకించనోఽహం
ఇచ్ఛాధికారశకనానుశయానభిజ్ఞః,
ఆగాంసి దేవి యువయో రపి దుస్సహాని
బధ్నామి మూర్ఖచరిత స్తవ దుర్భరోఽస్మి. 59

టీ. దేవి=రంగనాయకీ ! ఇచ్ఛా...అనభిజ్ఞః-ఇచ్ఛా = పురుషార్థమునందలి ఇచ్ఛను, అధికార=అధికారమును, శకన=కృత్యసామర్థ్యమును, అనుశయ=పశ్చాత్తాపమును, అనభిజ్ఞః=ఎఱుఁగనివాఁడను, జ్ఞాన...అకించనః-జ్ఞాన = జ్ఞానమును, క్రియా=కర్మయు, భజన = భక్తిప్రపత్తులును (అనియెడు), సంపద్=సంపదచే, అకించనః = దరిద్రుఁడను (అగు), అహం = నేను, యువయోరపి = మీకును, దుస్సహాని = సహింపశక్యముకాని, ఆగాంసి=అపరాధములను, బధ్నామి=కూర్చుచున్నాను, మూర్ఖచరితః=మూర్ఖవ్యాపారము కలిగినవాఁడను, తవ=నీకు, దుర్భరః=భరింపశక్యముకానివాఁడను, అస్మి=అయితిని.

తా. ఓ దేవీ ! నేను పురుషార్థమునందలికోరికనుగాని పురుషార్థమునకువలయు నధికారమునుగాని దానికివలయుకృత్యముల నాచరింప సామర్థ్యమునుగాని విహితాననుష్ఠానముచే పశ్చాత్తాపమునుగాని ఎఱుఁగనివాఁడనగుటచే కర్మజ్ఞానభక్తిప్రపత్తులు లేకయున్నాను. ఇట్లు విహితానుష్ఠానరూపమగు ఆనుకూల్యము లేకుండుటయేగాక అతికృపావంతులగు మీకుఁగూడ సహింపనశక్యములుగఁ దోఁచుభగవదపచార భాగవతాపచారాసహ్యాప చారముల నాచరించుచు ప్రతికూలముగ సంచరించుచున్నాను

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

తల్లీ ! ఇట్లు మూర్ఖవ్యాపారములచే నీకు సర్వవిధముల భరింప శక్యముగాకయున్నాను:

శ్లో. ఇత్యుక్తికైతవశతేన విడంబయామి
తానంబ సత్యవచసః పురుషాన్ పురాణాన్,
యద్వా న మే భుజబలం తవ పాదపద్మ
లాభే త్వమేవ శరణం విధితః కృతాఽసి. 60

టీ. అంబ=తల్లీ ! ఇతి=ఇట్లు, ఉక్తికైతవశతేన-ఉక్తికైతవ = వాక్కుపటములయొక్క, శతేన=సమూహముచే, సత్యవచసః= నిజములగువాక్కులుగల, పురాణాన్=పూర్వికులగు, పురుషాన్ =పురుషులను, విడంబయామి=అనుకరించుచున్నాను, యద్వా= లేనిచో, తవ=నీయొక్క, పాదపద్మలాభే - పాదపద్మ=పాద పద్మములయొక్క, లాభే=పొందుటయందు, మే=నాకు, భుజ బలం = సామర్థ్యము, నాస్తి=లేదు, త్వమేవ = నీవే, విధితః= విధిచే, శరణం=రక్షకమైు, కృతా = చేయఁబడినదానవు, అసి= అయితివి.

తా. ఓతల్లీ! పైచెప్పఁబడినయట్లు భక్తివిరహితములై భక్తి సూచకములై యుండుకపటవాక్యసమూహముల నుపయోగించి సత్యవాక్కులై భగవన్నిర్హేతుకజాయమానకటాక్షలబ్ధవిశదతమ జ్ఞానశాలులై యొప్పుచుండు నాథయామునయతివరాదు లగు పూర్వాచార్యుల ననుకరించుచున్నాను. నిజమైనభక్తి లేకున్నట్లు తద్దనుకరణమాత్రముననే ఆధారముగ గ్రహించి రక్షింపుము. అ

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

గాఉన్నను నీపాదసేవఁ జేయుంటకు వలయుకృత్యముల నాచరించుటకు వలయుసామర్థ్యము నాయందు లేదు. ఇట్టినాదైన్యమును గని పరమకృపచే నను దయఁ జూడుము. ఇట్లు దయఁజూచుటకు అనాదిసిద్ధమగు ఈశేశితవ్యసంబంధము విధాయకమై యేర్పడి యున్నది. అట్టి సంబంధముచే నీవు విధిగ నను రక్షింపవలసి యున్నది.

అ. స్వాభీష్టము నాశాసించుచు స్తోత్రమును నిగమించుచున్నారు.—

శ్లో. శ్రీరంగే శరద శ్శతం సహ సుహృ
ద్వర్గేణ నిష్కంటకం
నిర్దుఃఖం సుసుఖం చ దాస్యరసికాం
భుక్త్వా సమృద్ధిం పరామ్,
యుష్మత్పాదసరోరుహాంతరరజః
స్యామ త్వ మంబా పితా
సర్వం చ త్వ మసి త్వ మేవ భవ న
స్స్వీకు ర్వకస్మాత్కృపామ్. 61

టీ. హేఅంబ=ఓతల్లీ! శ్రీరంగే=శ్రీరంగదివ్యక్షేత్రమున, సుహృద్వర్గేణసహ = మిత్రబృందముతోఁకూడ, నిష్కంటకం= బాధకములు లేకుండఁగను, నిర్దుఃఖం = దుఃఖములులేకుండఁగను, సుసుఖంచ=మంచిసుఖము కలుగునట్లుగను, శరదః=వత్సరములయొక్క, శతం = నూటిని, దాస్యరసికాం - దాస్య =

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

కైంకర్యము, రసికాం=రసముగాఁగలిగిన,పరాం=ఉత్కృష్టమగు, సమృద్ధిం=సమృద్ధిని, భుక్త్వా=అనుభవించి, యుష్మత్ ...రజః- యుష్మత్ = మీయొక్క, పాదసరోరుహ = పాదపద్మముల యొక్క, అంతర = మధ్యమందలి, రజః=పరాగము, స్యామ= అగుదుముగాక, త్వం=నీవు, అంబా=తల్లియు, పితా=తండ్రియు, అసి = అయితివి, సర్వంచ=సమస్తమును, నః=మాకు, త్వమేవ= నీవే, భవ=కమ్ము, అకస్మాత్కృపాం=నిర్హేతుకదయను, స్వీకురు =స్వీకరింపుము.

తా. ఓతల్లీ! పుత్రపౌత్రబంధుశిష్యప్రశిష్యాదు లగుసుహృత్తులతోఁగూడి బాధకములుగాని దుఃఖములుగాని లేకుండగను సుఖముగను కైంకర్యరసమును అనుభవించుచు నీపాదదాసులమై పురుషజీవితమగు శతవత్సరములకాలము ముగియునంతదనుక శ్రీరంగదివ్యక్షేత్రమున నిరంతరవాసముఁ జేతుముగాక. నీవే మాకుతల్లియుఁ దండ్రియు నగుటచే నీనిరుపాధికబాంధవ్యమును బట్టి మాయీకోరికను నిర్వర్తింపుము. ఇట్టికోరికను పొందుటకు సాధనము మాయొద్ద లేకపోయినను సర్వవిధములగుధర్మములు గను నీవేకావలయును. ఇట్లుకావలయు ననికోరుటకు నీనిరుపాధికదయతప్ప మాకు వేఱుకారణము లేదు. కావున నోతల్లీ! నీనిరుపాధికమగుదయను మాయందు ప్రసరింపంజేసి సర్వవిధ సాధనములను సమకూర్చిన నీవే దయతో మాకోరికను నిర్వర్తింపుము.

వి. వి. ''నాహం వందే తవ చరణయోర్ద్వంద్వ'' మిత్యాదులచే సూరులనుసంధించునట్లు వీరును ఐహలౌకిక పారలౌకి

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

కాదిసుఖములనేమియుఁ గోరక స్వరూపానుగుణమగురీతిని భగవత్ పాదాంభోరుహములయందలి నిశ్చలభక్తి నీశ్లోకముచే నాశాసించుచున్నారు. పరమపదమునందువలె పరత్వప్రతిపాదకగుణసంపర్కమేమియుఁ లేక కేవలసౌలభ్యసూచకములగు గుణపుంజముల యనుభవ మిచ్చటనే కలుగునుగాన పరమపదమునకంటె నిచ్చటనే గుణానుభవమున విశేషమగపడుచుండుటచే "శ్రీరంగే" యని కోరఁబడినది. "శరదశ్శతమ్" వేదపురుషునిచే "శతాయుః పురుషః" అని నిర్ణయింపఁబడుటచే "శరదశ్శతం" అని నియమ మేర్పరుపలసినదియేకాని అట్టినియమమే లేకపోయినచో కల్పములపర్యంతము జరిగినను ఈరసానుభవమునకు తృప్తిలేదు. "జీవేమ శరదశ్శతమ్, నందామ శరదశ్శతమ్" ఇత్యాదివేదచోదితములగు నాశాసనవాక్యములను స్ఫురింపఁ జేయుటకై యిచ్చట "శరదశ్శతమ్" అని చెప్పఁబడినది. "ఏకస్స్వాదు న భుంజీత" అని యగపడుచుండుటచే స్వారస్యాతిశయము నపేక్షించి "సహ సుహృద్వర్గేణ" యనుచున్నారు. "సుహృ" చ్ఛబ్దముచే నిచ్చట మంచిహృదయముతోనుండు పుత్త్రపౌత్త్రబంధుశిష్య ప్రశిష్యాదులు గ్రహింపఁబడుదురు. తమవిషయమై దుర్హృదయులగువారితో కూడియుండుట తటస్థించెనేని వారిబాధలవలన తమరసానుభవమునకు "నిష్కంటకతయు నిర్దుఃఖత్వము" ను సంభవింపదనుభయమున "సహ సుహృద్వర్గేణ" యని కోరుట. ఇట్టి శ్రీరంగనిత్యనివాసముచే మీరు కోరునదేమి? విషయసుఖానుభవమా? పరలోకసుఖమా? మఱియితరమా? యనన నవి యేవియుఁ గావు. "దాస్య

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

రసికాం పరాం సమృద్ధిం భుక్త్వా యుష్మత్పాదసరోరుహాంతర రజః స్యామ" యనుచున్నారు. మీ కైంకర్యరససమృద్ధియు మీపాదపద్మానురక్తియు మాకు పరమగుప్రార్థ్యము. తక్కిన వన్నియు పూర్వకర్మానురూపములై కాతగినవి. "పరాం" పరము నందలిదాస్యరససమృద్ధికంటె శ్రీరంగమందలిదాస్యరససమృద్ధి పరమైనది. ఇట్లు మీరుకోరుటకును మేమిచ్చుటకును నిర్బంధమే మంటివేని "త్వమంబా పితా చాసి" తల్లితండ్రులకంటె నితరు లెవ్వరు కోరికలఁదీర్తురు. అయినను మీకోరికల నిర్వర్తించుటకు వలయుసత్కర్మానుష్ఠానమేమియు నగుపడదే? అట్టిధర్మము లేవియు మీయందు లేక ఊరక మా పాదదాస్యము నొసంగుట కెట్లనువగు నందురేమో? "నః సర్వంచ త్వమేవ భవ" మాకు కావలసినసర్వధర్మములును నీవే కమ్ము. మాకు కావలయుసర్వధర్మములస్థానమునను నీవే పురుషకారస్వరూపిణివై యుండి సర్వేశ్వరునితోఁ జెప్పి మాకోరికల నిర్వర్తింపింపుము "స్వైకు ర్వకస్మాత్కృపాం" నాయీనిర్బంధమంతయు నాకొఱకు కాదు. నీవట్లు చేయవేని నిరుపాధికపరమకృపావంతురాలవగు నీస్వరూపమునకే హానికలుగును. కావున తగుననుష్ఠానములతో రావలసినదని మను నిర్బంధించుట నీపరమకృపకు హానికరమగుటచే నట్లనరాదు.

ఆంధ్రటీకాతాత్పర్య విశేషవివరణసహితమగు

శ్రీ గు ణ ర త్న కో శ ము

సంపూర్ణము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1933.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

సంస్కృతగ్రంథములు.

పురాణములు.

	ప్రతి 1-కి రు.	అ.
అధ్యాత్మరామాయణము, మూలము ...	1	0
అధ్యాత్మరామాయణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	8	0
కార్తీకమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	0	12
కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము ...	0	8
గయామాహాత్మ్యము, తెనుఁగువచనము ...	0	6
గరుడపురాణము, సవ్యాఖ్యానాంధ్రతాత్పర్యము	1	0
జగన్నాథమాహాత్మ్యము, తెనుఁగువచనము ...	0	2
దేవీభాగవతము, సవ్యాఖ్యానము ...	12	0
ధనుర్మాసమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యసహితము	0	2
బాలరామాయణము, సటీక ...	0	2
బాలరామాయణము, మూలము, పెద్దచ్చు ...	0	1
శ్రీమహాభారతము, గచ్ఛద్వ్యాఖ్యానసహితము, 3 సంపుటములు, క్రొత్తకూర్పు ...	30	0
శ్రీమద్భాగవతము, శ్రీధరీయవ్యాఖ్యానసహితము, 2 సంపుటములు ...	10	0
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, ఆంధ్రతాత్పర్యసహితము ...	2	0
శ్రీమద్రామాయణము, మూలము, సాధారణప్రతి	3	8
డిటో రెండువాల్యూములు, దళసరికాగితములు	6	0
డిటో సుందరకాండము, చిన్నసైజు ...	1	0
డిటో ఉత్తరకాండము, మేలుప్రతి ...	1	4

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

	ప్రతి 1-కి	రూ.	అ.
శ్రీమద్రామాయణము, వ్యాఖ్యానచతుష్టయవిశిష్టము, 2 సంపుటములు, చిన్న సైజున చక్కగ ముద్రితము		15	0
ప్రతిపదాంధ్రటీకా తాత్పర్యవిశేషార్థసహిత శ్రీమద్రామాయణము, షట్కాండలు, 15 వాల్యములు		70	0
డిటో బాలకాండము	...	10	0
డిటో అయోధ్యాకాండము	...	15	0
డిటో ఆరణ్యకాండము	...	10	0
డిటో కిష్కింధాకాండము	...	10	0
డిటో సుందరకాండము	...	10	0
డిటో యుద్ధకాండము	...	20	0
శ్రీమద్రామాయణము, ఉత్తరకాండసహా, ఆంధ్రతాత్పర్యసహితము, 7 వాల్యములు	...	17	0
డిటో బాలకాండము, ఆంధ్రతాత్పర్యసహితము		2	0
డిటో అయోధ్యాకాండము ,,	...	3	0
డిటో ఆరణ్యకాండము ,,	...	2	0
డిటో కిష్కింధాకాండము ,,	...	2	8
డిటో సుందరకాండము ,,	...	2	0
డిటో యుద్ధకాండము ,,	...	4	0
డిటో ఉత్తరకాండము ,,	...	2	8

వైదిక గ్రంథములు.

అమావాస్యాతర్పణము	...	0	1
ఆపస్తంబగృహ్యసూత్రములు	...	0	3
ఆపస్తంబప్రవరకాండ, సటీక	...	0	3
ఆశ్వలాయనప్రవరకాండ, సటీక	...	0	2
ఆబ్దికమన్త్రములు (యజుర్వేదము), మూలము		0	6
ఆంధ్రద్రావిడసంధ్యావందనము	...	0	2

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

		ప్రతి 1–కి రూ.	అ.
ఋగ్వేదదేవతార్చన, బ్రహ్మయజ్ఞము, సస్వరము		0	2
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శము, మేలుప్రతి		2	0
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము, ఆశ్వలాయనము, చిన్నసైజు		0	4
ఋగ్వేదసంధ్యావందనము, సటీక	...	0	2
తిథిమంత్రములు, (ఆరాధ్యులది)	...	0	2
తైత్తిరీయఆరణ్యకోపనిషత్తులు, పితృమేధము మంత్రపన్నములుసహా, సస్వరము	...	3	0
దేవతార్చన, చిన్నసైజు	...	0	1
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, బ్రహ్మమేధసహితము		0	4
డిట్టో సాంధ్రటీకాతాత్పర్యము	...	3	0
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, సస్వరము	...	0	12
పంచసూక్తములు, సస్వరము	...	0	2
పితృతర్పణము, చిన్నసైజు	...	0	1
బ్రహ్మయజ్ఞము, సస్వరము	...	0	2
మహాన్యాసము, చిన్నసైజు	...	0	6
మంత్రప్రశ్నము, మూలము	...	0	3
,, సస్వరము	...	0	6
మంత్రపుష్పము, సటీక	...	0	1
యజుస్సప్తలక్షణము	...	0	2
యజ్ఞోపవీతధారణవిధి	...	0	2
యజుర్వేదసంధ్యావందనము, మూలము, సస్వరము		0	2
,, పురుషసూక్తము, శ్రీసూక్తము, ఆంధ్రటీకాతాత్పర్యము	...	0	4

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

	ప్రతి 1-కి రూ.	అ.
యజుర్వేదసంధ్యావందనభాష్యము ...	0	8
యాజుషపూర్వప్రయోగచంద్రిక, సస్వరము——అనేకవిషయములఁ జేర్చి యాంధ్రమహాజనసంప్రదాయానుసారముగఁ బరిష్కరించి ముద్రించియున్నాము. మేలుప్రతి	2	0
రుద్రము, నమకము, చమకము, సస్వరము, చిన్నసైజు	0	2
శ్రీవైష్ణవాహ్నికము, చిన్నసైజు ...	0	4
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము ,, ...	0	4
వ్రతచూడామణి, (సంస్కృతము), చక్కనిప్రతి	2	0
వ్రతరత్నాకరము, ప్రథమభాగము ...	0	8
సత్యనారాయణవ్రతకల్పము, క్రొత్తకూర్పు ...	0	6
సూర్యనమస్కారము, చిన్నసైజు ...	0	1

జ్యోతిష గ్రంథములు.

అష్టకవర్గు, సాంధ్రతాత్పర్యము, చక్కనిప్రతి	0	4
అఱువదిసంవత్సరముల (గడచినసంవత్సరముల) దృగ్గణితపంచాంగములు ...	8	0
ఆరూఢరత్నసిద్ధాంజనము, సాంధ్రతాత్పర్యము	0	12
కాలామృతము, ఆంధ్రతాత్పర్యము ...	1	0
కృష్ణవాస్తుశాస్త్రము అను వాస్తుసారసంగ్రహము	0	8
కేరళప్రశ్నము, సాంధ్రతాత్పర్యము ...	0	3
గౌళిశాస్త్రము, తెనుఁగు ...	0	2
ఛప్పన్నము. ప్రశ్నశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	0	6
జలార్గళశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	0	4
జాతకచంద్రిక, గోపాలరత్నాకరము, సాంధ్రతాత్పర్యము ...	0	8
బృహజ్జాతకము, ఆంధ్రటీకాతాత్పర్యవివరణసహితము	2	0
బృహద్యోగరత్నాకరము, తెనుఁగువచనము ...	0	8

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

		ప్రతి 1-కి రూ.	అ.
భృగుసూత్రములు, సాంధ్రతాత్పర్యము	...	0	6
భావార్థచంద్రిక ”	...	0	8
మయవాస్తువు ”	...	0	3
ముహూర్తదర్పణము, సటీక, చక్కనికూర్పు		0	12
రెట్టమతశాస్త్రము, తాత్పర్యసహితము	...	0	10
లఘుజాతకము, సాంధ్రతాత్పర్యము	...	0	12
వనమాల (వర్షఫణి), సాంధ్రతాత్పర్యము	...	0	3
వాస్తుసర్వస్వము ”	...	0	4
వృద్ధపారాశర్యము ”	...	0	10
శకునశాస్త్రము (శిఖినరసింహశతకము) తాత్పర్యసహితము	...	0	4
శ్రీపతి, సాంధ్రతాత్పర్యము	...	1	8
సర్వార్థచింతామణి, మేలుప్రతి	...	0	12
సనత్కుమారశిల్పశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము.		0	4
సనత్కుమారగృహవాస్తువు, సాంధ్రతాత్పర్యము		0	3
స్వప్నశాస్త్రము ”	...	0	3
సాముద్రికశాస్త్రము, సటీక	...	0	4
సాముద్రికశాస్త్రము, తెనుగుపద్యకావ్యము	...	0	6
సారావళి, సాంధ్రతాత్పర్యము	...	3	6
షోడశప్రశ్నరత్నావళి, [illegible] అనుష్ఠించిన ప్రశ్న గ్రంథమునకు [illegible]	...	0	3
హోరారత్నములు, ఆంధ్రతాత్పర్యసహితము.	...	0	8

[illegible] శాస్త్రగ్రంథములు.

ఆశౌచ[illegible] [illegible]	...	0	[illegible]
దేవ[illegible]		0	[illegible]

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF
CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

	ప్రతి 1-కి రూ.	అ.
ధర్మసింధువు, తెనుఁగువచనము ...	4	0
పరాశరస్మృతి, సాంధ్రతాత్పర్యము ...	0	12
పులస్త్యస్మృతి, సాంధ్రటీక ...	0	2
బుధస్మృతి, సాంధ్రతాత్పర్యము ...	0	2
బృహస్పతిస్మృతి ,, ...	0	3
వృద్ధపరాశరస్మృతి, సాంధ్రటీక ...	0	2
మనుస్మృతి, సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము	4	0

వేదాంతగ్రంథములు.

అపరోక్షానుభూతి, సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	0	4
అద్వైతపంచరత్నములు ,, ...	0	2
అద్వైతానుభూతి ,, ...	0	2
అద్వైతోపదేశపంచరత్నములు (సాధనపంచకము)	0	2
అద్వైతసంగ్రహము, తెనుఁగువచనము ...	0	2
అష్టోత్తరశతోపనిషత్తులు, చక్కనికూర్పు ...	6	0
ఆత్మబోధము, సటీక ...	0	4
ఆనందలహరి, ఆంధ్రతాత్పర్యసహితము ...	0	4
ఆత్మపూజ ,, ...	0	1
ఆత్మవిద్యావిలాసము ,, ...	0	6
ఆత్మానాత్మవివేకము ,, ...	0	4
ఉత్తరగీతా, సాంధ్రటీకాతాత్పర్యము, చిన్నసైజు	0	12
జ్ఞానవాసిష్ఠము, ఆంధ్రతాత్పర్యసహితము ...	8	0
జీవన్ముక్తిప్రకాశిక, ఆంధ్రతాత్పర్యసహితము ...	2	0
నైష్కర్మ్యసిద్ధి, సురేశ్వరాచార్యకృతము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ...	3	8
పంచదశీప్రకరణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	5	0

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ప్రతి 1-కి	రూ.	అ.
పంచీకరణము, ఆంధ్ర తాత్పర్యసహితము ...	0	2
డిటో తెనుఁగువచనము ...	0	2
బ్రహ్మసూత్రార్థచంద్రిక, తెనుఁగువచనము, శ్రీశంకరాచార్యుల వారిభాష్యము అందరికిని దెలియుట దుర్లభమనితలఁచి చక్కనిశైలిలో అనేకవృత్తుల ననుసరించి తెనుఁగు వ్యాఖ్యానమును ప్రకటించినారము. 2 సంపుటములు	12	0
బ్రహ్మసూత్రములు, మూలము, చిన్నసైజు ...	0	3
భగవద్గీతలు, మూలముమాత్రము, చిన్నసైజు ...	0	4
డిటో కాలికోబైండు ...	0	6
డిటో ఆంధ్రతాత్పర్యసహితము, కాలికోబైండు	1	4
డిటో ,, చిన్నసైజు, కాకితముఅట్ట	0	8
డిటో ఆనిబిసెంటుగారి ఇంగ్లీషుతర్జుమాతో	0	8
భగవద్గీతలు, శ్రీరామచంద్రసరస్వతీకృత ఆంధ్రటీకాతాత్ప ర్యసహితము, మతత్రయభాష్యములనుండి అనేక అంశము లిందుజేర్చి శ్లోకానుక్రమణికతో ముద్రించినారము.	2	12
భగవద్గీతలు, శంకరగీతాభాష్యము, (సంస్కృతము) స్లైజు	1	8
శ్రీభగవద్గీతాసారసంకీర్తనలు ...	0	2
శ్రీభగవద్గీతారత్నములు, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	0	2
మహావాక్యదర్పణము, శంకరాచార్యవిరచితము, ఆంధ్రటీకా తాత్పర్యసహితము ...	1	8
రామగీతా, సటీక, చిన్నసైజు ...	0	6
వివేకచూడామణి, ఆంధ్రతాత్పర్యసహితము, క్రొత్తమార్పు	0	12
వేదాంతస్తోత్రపంచకము, శ్రీశంకరాచార్యకృతము, ఆంధ్ర తాత్పర్యసహితము—ఇందు ఏకశ్లోకి, యతిపంచకము, మనీషాపంచకము, [illegible]	0	4

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

		ప్రతి 1-కి రూ.	అ.
వ్యవహారపంచకము, సాంధ్ర తాత్పర్యము	...	0	2
వాసుదేవమననము, తెనుఁగువచనము	...	0	12
శంకరవిజయము, సవ్యాఖ్యానము, నూతనముద్రితము		2	0
శాంతివిలాసము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	[illegible]
శివగీతా, ఆంధ్ర తాత్పర్యసహితము, చిన్నసైజు		0	1[illegible]
శుకాష్టకము, ఆంధ్ర తాత్పర్యసహితము, చిన్నసైజు		0	2

ఉపనిషత్తులు, ఆంధ్రతాత్పర్యసహితము—

అమృతబిందూపనిషత్తు, సాంధ్ర తాత్పర్యము		0	2
అద్వయతారకోపనిషత్తు	,, ...	0	2
అథర్వశిఖోపనిషత్తు	,, ...	0	2
అథర్వశిరోపనిషత్తు	,, ...	0	3
ఆత్మబోధోపనిషత్తు	,, ...	0	2
ఆరుణేయ్యుపనిషత్తు	,, ...	0	3
ఈశావాస్యోపనిషత్తు	,, ...	0	4
ఐతరేయోపనిషత్తు	,, ...	0	8
కఠోపనిషత్తు	,, ...	1	0
కేనోపనిషత్తు	,, ...	0	4
కైవల్యోపనిషత్తు	,, ...	0	2
కృష్ణోపనిషత్తు	,, ...	0	3
గణపతి, దక్షిణామూర్తి, జాబాలి	,, ...	0	3
గర్భోపనిషత్తు	,, ...	0	2
జాబాల్యుపనిషత్తు	,, ...	0	2

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ఉ ప ని ష త్తు లు.

	ప్రతి 1-కి రూ.	అ.
తైత్తిరీయోపనిషత్తు, ఆంధ్రటీకాతాత్పర్యవివరణము	3	0
ద్వాదశోపనిషత్తులు, తెనుఁగువచనము ...	3	0
నిరాలంబోపనిషత్తు, సాంధ్రతాత్పర్యము ...	0	2
ప్రశ్నోపనిషత్తు, సాంధ్రతాత్పర్యము ...	0	12
ప్రాణాగ్నిహోత్రోపనిషత్తు ,, ...	0	3
పరమహంసోపనిషత్తు ,, ...	0	4
బ్రహ్మోపనిషత్తు ,, ...	0	2
మండలబ్రాహ్మణోపనిషత్తు ,, ...	0	3
మాండూక్యోపనిషత్తు ,, ...	1	8
ముక్తికోపనిషత్తు ,, ...	0	8
ముండకోపనిషత్తు ,, ...	0	12
యోగతత్త్వోపనిషత్తు ,, ...	0	3
వజ్రసూచికోపనిషత్తు ,, ...	0	2
వాసుదేవోపనిషత్తు ,, ...	0	2
శారీరకోపనిషత్తు ,, ...	0	2
స్కందోపనిషత్తు ,, ...	0	2
సర్వసారోపనిషత్తు ,, ...	0	2

సంస్కృత కావ్యములు.

కాదంబరి ...	1	8
కుమారసంభవము, సవ్యాఖ్యానము, మేలుప్రతి	0	14
,, సంస్కృతాంధ్రటీకాతాత్పర్యసహితము	1	8
కవిరాక్షసీయము, ద్వ్యర్థికావ్యము, సంస్కృతాంధ్ర టీకాతాత్పర్యసహితము ...	0	12
గీతగోవిందము, (అష్టపది) ఆంధ్రటీకాతాత్పర్యము	1	4

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

దశకుమారచరిత్రము, క్రొత్తకూర్పు ...
నైషధము, సవ్యాఖ్యానము, 6 సర్గలు ...
నీతిశాస్త్రము, ఆంధ్ర తాత్పర్యసహితము ...
పుష్పబాణవిలాసము, సాంధ్ర టీకాతాత్పర్యవి[illegible]
ప్రశ్నోత్తరరత్నమాల, ఆంధ్ర టీకాతాత్పర్యసహి[illegible]
బిల్హణచరిత్ర, సాంధ్ర టీకాతాత్పర్యము ...
భర్తృహరిసుభాషితము, సాంధ్ర పద్య తాత్పర్య[illegible]
భర్తృహరిసుభాషితము, సవ్యాఖ్యాసాంధ్ర టీకా[illegible]
ర్యము ఏనుగు లక్ష్మణకవి, ఎలకూచి బాలస[illegible]
పుష్పగిరి తిమ్మన - ఈ ముగ్గురి ఆంధ్ర పద్యముల[illegible]
[illegible]ను చేర్చబడినవి. ...
భాషాపరిచ్ఛేదము, టీకాతాత్పర్యసహితము ...
భారవి, సవ్యాఖ్యానము, 9 సర్గలు, చక్కని బైండు
భోజచరిత్ర, ఆంధ్ర టీకాతాత్పర్యసహితము ...
మాఘము, సవ్యాఖ్యానము, 6 సర్గలు చక్కని బైండు
మేఘసందేశము, సవ్యాఖ్యానము ...
[illegible] సంస్కృతాంధ్ర వ్యాఖ్యానసహితము, చిన్న
రఘువంశము 6 సర్గలు, పదచ్ఛేద అన్వయ ఆంధ్ర
సమాస తాత్పర్య వ్యాఖ్యానసహితము ...
రఘువంశము, 10 సర్గలు, సవ్యాఖ్యానము ...
విక్రమార్కచరిత్ర, ఆంధ్ర టీకాతాత్పర్యసహితము
శివకంఠమాలిక, ఆంధ్ర టీకాతాత్పర్యవివరణసహిత
(స్తోత్రము)
హంససందేశము, సవ్యాఖ్యానము ...
హితోపదేశము, చక్కని బైండు ...
[illegible]శాస్త్రి, [illegible] అంద[illegible]
2[illegible], [illegible]

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

A...
...cluc...
...issu...
...rem...
...owin...
...n ce...

Dist...			
...harwa...	...	Traveller's Bungalow 2.	25... S...
...arwar.	Karwar.	Dist. Bungalow.	2... Se...
...ijapur.	Bijapur.	Inspection bungalow.	29...
Satara.	Sangli.	Traveller's Bungalow.	2... S...
...elgaum.	Belgaum.	A. R A.'s Office.	...

2. Supplementary ration for car... ...ce buses, Municipalities and Am... ...rade Numbers will be issued o... ...elgaum.

3. The prescribed applica... ...ch distribution centre o... ...oning Authority, Belga...

4. Conditions for iss... ...ublished in this ...l 18 6 49.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

CC-0. In Public Domain. Digitization by eGangotri. Funding MIDF

ಸ್ಸೆ, ಪರೀಕ್ಷೆ, ನೌಕರಿ, ಮುಂತಾದ್ದರಲ್ಲಿ ಯಶಸ್ಸು ಪಡೆಯುವರು.
ಧನ ಸಂಪಾದಿಸುವರು. ನೀವು ಪ್ರೀತಿಸುವ ಯಾವನೇ ವ್ಯಕ್ತಿಗೆ ಆದಕ್ಕೆ
ಸಿರಿ ಅಂದರೆ ನಿಮ್ಮ ನಿಯಂತ್ರಣದಲ್ಲಿ ಬರುವನು. ನಿಮ್ಮ ಮನಸ್ಸಿನಲ್ಲಿಯು
ಸಾಧಿಸುವದು. ನಿಮ್ಮ ವೈರಿಗಳಿಂದ ಮತ್ತು ದುಷ್ಟ ಗ್ರಹಗಳಿಂದ ಆದು ರಕ್ಷಿಸು
ಆದನ್ನು ಪರೀಕ್ಷಿಸಿರಿ. ಪ್ರಥಮ ರಾತ್ರಿಯೇ ಇದರ ಪರಿಣಾಮವು ತಿಳಿಯುವದು.

ಬೆಲೆ ರೂ. ೨—೮—೦ ಪರದೇಶ ೫ ಶಿಲಿಂಗ್ಸ ಬಿ. ಪಿ. ಓ.

ಎರಡು ಕರವಸ್ತ್ರಗಳು ರೂ. ೪/- ಮಾತ್ರ.

REE MAHABIR SWAMI, Mesmerism House (S

KARTARPUR (E. P.)



೧೦೦೦ ರೂ. ಆಹ್ವಾನ

ಮಾಯಾ ಉಂಗುರ

[ಆಶ್ಚರ್ಯಕರ ಶೋಧನೆ]

ಈ ಮಾಯಾ ಉಂಗುರವನ್ನು ಯೋಗಸಿದ್ಧಿಯ
ಮಾಂತ್ರಿಕಶಕ್ತಿಯ ಸಹಾಯದಿಂದಸಿದ್ಧಪಡಿಸಿದೆ. ಆದ
ಕರಕೆಲಸಗೊಡುತ್ತದೆ. ಈ ಉಂಗುರವನ್ನು ಧರಿಸಿದವ

ಉದ್ದೇಶವಾದರೂ ಸಾಧಿಸಬಲ್ಲರು. ದುಷ್ಟ ಗ್ರಹಗಳ ಬಾಧೆಯು ತಟ್ಟುವದಿಲ್ಲ.
ಹೆಂಗಸು ಅಥವಾ ಗಂಡಸು ಯಾರೇ ಧರಿಸಲಿ ಅವರು ಅತಿ ಕಠಿಣ ಹೃದಯಿ
ಅಥವಾ ಗಂಡಸನ್ನು ಸಂಪೂರ್ಣ ನಿಯಂತ್ರಣದಲ್ಲಿಟ್ಟುಕೊಳ್ಳಬಹುದು.
ಗುವರು. ಈ ಉಂಗರವನ್ನು ಧರಿಸಿದವರು ಸರ್ವಿಸು, ಪ್ರೇಮವಿಷಯಗಳು,
, ಆರೋಗ್ಯ, ಕೋರ್ಟವ್ಯಾಜ್ಯ, ಮದುವೆ, ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಇನ್ನಾವುವೇ
ಎಷ್ಟೇ ಕಠಿಣ ಹಾಗು ಪರಿಶಾನುವರ್ತಿಯಾಗದಂಥದರಲ್ಲಿ ಯಶಸ್ಸು ಪಡೆಯ
ಲಾಟರಿ ಮತ್ತು ಮುಂಧೋರಣೆಯ ವ್ಯಾಪಾರ, ವ್ಯವಹಾರಗಳಲ್ಲಿ ಯಶಸಿಗ
ಎಲ್ಲ ಸಂಕಟಗಳಿಂದ ಮತ್ತೂ ರೋಗಗಳಿಂದ ಮುಕ್ತ ಮಾಡುವುದು. ಸ್ವಲ್ಪ
ಕಾದರೆ ಉಂಗರವು ನಿಮ್ಮ ರಕ್ಷಕನ ಕೆಲಸವನ್ನು ಮಾಡುವುದು.

ಉಪಯೋಗಿಸಿರಿ, ಪ್ರಥಮ ರಾತ್ರಿಯೇ ಆದರ ಆಶ್ಚರ್ಯಕರ ಪರಿಣಾಮ
ಡಿಯಿರಿ. ಬೆಲೆ ರೂ. ೧—೧೫—೦ ಸ್ಪೆಶಲ್, (ಅತಿ ಪ್ರಭಾವಿ) ರೂ. ೨ ೧೫—೦,
ಮತ್ತು ಸ್ಪೆಷಲ್ ೧೧ ಶಿಲ್ಲಿಂಗ್ ಆರ್ಡರ್‌ನೊಡನೆ ಬ್ರಿಟಿಷ್ ಪೋಸ್ಟಲ್
ಗಡವಾಗಿ ಕಳಿಸತಕ್ಕದ್ದು. ಯಶಸ್ಸು ಕಂಡುಬರದಿದ್ದರೆ ಬೆಲೆ ಪರತ.

CSU-Sringeri Campus Rare Book and Manuscript Collection, Sringeri

THE BENGAL MESMERISM, (K. V.